ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ f : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

13-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 103 పేజీలు: 10+4 వెల: 6.50



సూర్యగ్రహంపై భారీ విస్ఫోటాలు..
రోడ్డు ప్రమాదంలో బుల్లితెర నటి దుర్మరణం
2లో




2లో

ఆదివారం హైదరాబాద్‌లో హెచ్‌సియు విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడుతున్న సిఎం రేవంత్

# ఓటుకు అంతా రెడీ



## బరిలో 50 మంది మహిళలు సహా 525 మంది అభ్యర్థులు

## రాష్ట్రంలో 35,809 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

## ఉదయం ఏడు గంటలకే పోలింగ్ మొదలు

## మొత్తం ఓటర్లు 3.32 కోట్లు

## పోలింగ్ కేంద్రాలకు సామాగ్రి పంపిణీ పూర్తి

## సమస్యాత్మక ప్రాంతాల్లో సా. 4గం. వరకే పోలింగ్



ఆదివారం హైదరాబాద్‌లో ఓటింగ్ సామాగ్రి పంపిణీని పరిశీలిస్తున్న సిఇఒ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పర్వానికి సర్వం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల పరికరాలను ఆయా బూత్‌కు అధికారులు తరలించడం పూర్తయింది. పటిష్ట బందోబస్తు మధ్య ఎన్నికల సామాగ్రి పంపిణీ చేశారు. సోమవారం ఉదయం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభం కానుంది. కాగా, సమస్యాత్మక, ఏజెన్సీ ప్రాంతాల్లోని లోక్‌సభ నియోజకవర్గాల్లోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం నుంచి 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ గడువు విధించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్,చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని,భూపాలపల్లి, ములుగు, భద్రాచలం, పినపాక,ఇల్లందు. అశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిస్తుంది. మిగిలిన లోక్‌సభ నియోజకవర్గాలలోని 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 6 గంటల వరకు >>2

# గాలివాన బీభత్సం

## పిడుగు పాటుకు ముగ్గురు మృతి

## గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం

## తడిసిన ధాన్యం కొనుగోలు: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్,మెదక్,సంగారెడ్డితో పాటు పలు జిల్లాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. ఆదిలాబాద్,మెదక్ జిల్లాల్లో పిడుగు పాటుకు ముగ్గురు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు.పలు జిల్లాల పరిధిలో గాలి వాన,పిడుగులు పడి సంభవించిన నష్టంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ సూచనలు ఉన్నందున జిల్లాల్లో కలెక్టర్లు,రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చినా సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది తగిన సహాయక చర్యలు చేపట్టాలని చెప్పారు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలో పిడుగు పడి తాత-మనవడు మృతి చెందడంపై (రామోజి పల్లిశివారులో వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో పిడుగు పడింది. ఆ ఘటనలో శ్రీరాములు శివరాజు తాత మనవడు మరణించారు) సిఎం రేవంత్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో గాలి దుమారం,ఈదురు గాలులతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. జైనథ్ మండలం గిమ్మగ్రామ శివారులో పిడుగుపాటుకు ఐదుగురు వ్యక్తులు గాయాలపాలవ్వటం కలకలం సృష్టించింది. వీరిలో గిమ్మ గ్రామానికే చెందిన మామిడిపల్లి కిరణ్ అనే వ్యక్తి మృతి చెందటం స్థానికంగా విషాదంనింపింది. ఎంపిటీసీ సభ్యుడుకోల భోజన్న, మాజి ఎంపీటీసీ సభ్యుడు రమేశ్,ఉప సర్పంచ్ భర్త రమేష్‌లకు గాయలవ్వగా,సంటెన్న అనే మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులందరినీ హుటాహుటిన రిమ్స్ ఆసుపత్రికి >>2

# భారీగా ఎపికి తరలిన ఓటర్లు

## టోల్‌గేట్ల వద్ద అధిక సంఖ్యలో బారులు తీరిన వాహనాలు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :** ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆ రాష్ట్ర ఓటర్లు స్వస్థలాలకు తరలివెళుతున్నారు. సోమవారం ఏపీలో అసెంబ్లీతో పాటు పార్లమెంటు ఎన్నికలు సైతం జరుగనున్నాయి. వరుసగా మూడు రోజులు సెలవులు కావడంతో హైదరాబాద్‌లో స్థిరపడిన అక్కడి ఓటర్లంతా బయల్దేరడంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఒంగోలు, గుంటూరు తదితర >>2




# కాయ్ రాజా.. కాయ్


## కోడిపందేలను మించిన ఎన్నికల బెట్టింగ్‌లు

## పల్లెలకు సైతం పాకిన కొత్త 'జూదం'


## మంత్రులు, ప్రధానమంత్రిపైనా భారీగా పందేలు

**హైదరాబాద్, మే 12,ప్రభాతవార్త :** లోక్‌సభ నాల్గవదశ ఎన్నికలు తెలుగు రాష్ట్రాలలో సోమవారం జరుగుతున్న నేపథ్యంలో బెట్టింగ్ జూదం పెద్ద ఎత్తున కొనసాగుతోన్నది. ఆంధ్రప్రదేశ్‌లో బెట్టింగ్ జూదం కోడి పందెలా నుంచి మొదలు కొని ఎన్నికలు ఇతర ప్రతి సందర్భంలో కొనసాగడం రివాజు. తెలంగాణలో కొత్తగా లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పల్లెలలోకి బెట్టింగ్ జూదం విస్తరిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ మిషన్ 14తో లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ ఎత్తుగడలు వ్యూహప్రతివ్యూహాలు అమలు చేస్తూ ప్రజలందరి దృష్టిని తనపై కేంద్రీకృతం చేసుకొనేందుకు విన్యాసాలు చేస్తున్నది. మరోవైపు ఉట్టికేగనమ్మ స్వర్గానికి ఏగుతుందా అన్నట్లు ఉన్న బిఆర్‌ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర్‌రావు నాకు 14 సీట్లువస్తాయి నేనే ఢిల్లీకి రాజును నామానాగేశ్వరావు మంత్రి అంటూ ఊదరగొడుతున్నారు. బిజెపి హైదరాబాద్‌లో ఎంఐఎంకు పోటీగా మహిళా అభ్యర్థిని బరిలో దింపి తెలంగాణ వ్యాప్తంగా మోడీ,అమిత్‌షా, జెపి నడ్డాలు వచ్చి ప్రచారం చేయడంతో త్రిముఖపోటీ వాతావర్ణం తెలంగాణలోని 16 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఏర్పడింది. హైదరాబాద్‌లో ఏఐఎంఐఎం సిట్టింగ్ ఎంపి అసదుద్దీన్ ఓవైసి, బిజెపి అభ్యర్థి మాధవిలత మధ్య ముఖాముఖి >>2

# సూర్యగ్రహంపై భారీ విస్ఫోటాలు!



**న్యూఢిల్లీ, మే 12:** సూర్యుడి ఉపరితలంపై శుక్ర, శనివారాల్లో శక్తివంతమైన రెండు విస్ఫోటనాలు సంభవించాయి. దీనితో పెద్ద ఎత్తున సౌరజ్వాలలు ఎగిసిపడ్డాయి. ఈ విద్యుదయస్కాంత క్షేత్రాల అలలు సౌరతుఫానుగా భూమిని తాకాయి. కాగా సూర్యుడిపై సంభవించినవిస్ఫోటనాలను అమెరికాఅంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాకు చెందిన సోలార్ డైనమిక్స్ అబ్జరూవ్వేటరీ కెమేరాతో బంధించింది. ఇందుకు సంబందించిన ఫోటోలను ఎక్స్ వేదికగా నాసా షేర్‌చేసింది. ఈరెండురోజుల్లోను సూర్యుడినుంచి రెండు శక్తివంతమైన సౌరజ్వాలలు వెలువడ్డాయి. మే 10న అమెరికా కాలమానం ప్రకారం రాత్రి 9.23 గంటలకు, మే 11న ఉదయం 7.44 గంటలకు విస్ఫోటనాలు సంభవించాయి. ఎక్స్ 5.8, ఎక్స్ 1.5 తీవ్రతగల జ్వాలలుగా గుర్తించాం. నాసాకు చెందిన సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ ఈ దృశ్యాలను బంధించిందని నాసా వివరణ ఇచ్చింది. గడచిన రెండు దశాబ్దాలకుపైగా కాలంలో అత్యంత శక్తివంతమైన సౌరతుపాను శుక్రవారం భూమిని తాకింది. ఇందుకు సంబంధించి ఖగోళ కాంతి ఆకాశంలో కనిపించింది. టాస్మానియానుంచి బ్రిటన్‌వరకూ ప్రజలు ఈ కాంతిని వీక్షించారు. ఉపగ్రహాలు పవర్‌గ్రిడ్‌లలో అంతరాయాలు ఏర్పడేముప్పు ఉందని అమెరికా వాతావరణ అంచనాసంస్థ హెచ్చరించింది. కరోనల్ మాస్ ఎజెక్షన్స్‌గా పిలిచే సూర్యుడి ఉద్గారాలైన అయస్కాంత క్షేత్రాలు, ప్లాస్మాలు లండన్ కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలోభూమిని తాకినట్లు వివరించింది. ఉత్తరయూరప్, ఆస్ట్రేలియాల్లో ఏర్పడిన అరోరాలకు సంబంధించిన ఫోటోలును పలువురు సోషల్‌మీడియాలోషేర్‌చేసారు. ఎలాంటిపరికరాలు లేకుండా వీటిని చూడగలిగామని పలువురు నెటిజన్లు పోస్టుచేసారు. అయితే 2003లో సంభవించిన ఇలాంటి సౌర తుపాన్ల కారణంగా స్వీడన్‌లో పలు ప్రాంతాల్లో విద్యుదుత్పత్తి సరఫరాలకు అంతరాయం కలిగింది. దక్షిణాఫ్రికాలో విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపోయాయి.

## వారం - వర్జ్యం

తేదీ : 13-05-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి రా.2.50, పునర్వసు ఉ.11.23
వర్జ్యం సా.7.57-9.39
దు.మ.12.38-1.30, 2) మ.3.13-4.05
శుభసమయం ఉ.8.54-10-34,
సా.6.29-6.51
రాహుకాలం - ఉ.7.30-9.00 సోమ

## వార్తాఫలం

**మేషం :** మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. వాహనాల విషయంలో జాగ్రత్తలు అవసరం.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**కర్కాటకం :** నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**సింహం :** కుటుంబ సమస్యలు తీరి ఊరట పొందుతారు. బాకీలు సకాలంలో వసూలు కాగలవు.

**కన్య :** ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఆరోగ్యం, వాహనాల పట్ల శ్రద్ధ అవసరం.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు తొలగుతాయి. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** ఎదురు చూడని అవకాశాలు లభిస్తాయి. మీ శ్రమ మీ ప్రయత్నాలు అనుకూల ఫలితాలనిస్తాయి.

**మకరం :** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు సాగిస్తారు. చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు.

**కుంభం :** సంఘసేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆస్తి లాభాలు పొందుతారు.

**మీనం :** ఋణాలు తీరి ఊరట చెందుతారు. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాయ్ రాజా.. కాయ్

>> పోటీ జరుగుతోన్నది. దీనితో పోలింగ్ కొనసాగడం కంటే ముందే రాజకీయాలపై పందెంరా యుళ్ళు పెద్ద ఎత్తున వేలు లక్షలలతో పందెం కాస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పోలింగ్ డ్యూటీ పడని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు శని,ఆది,సోమవారాలు సెలవులు వరుసగారావడంతో ఓటు వేయడా నికి శుక్రవారం రాత్రి వరకు పల్లెలకు చేరినారు. సొంతగూటికి చేరిన వలస పక్షులతో గ్రామాల తాటి తోపులు గ్రామపంచాయతీ కూడళ్ళు, వరికొనుగోలు కేంద్రాల వద్ద సందడి నెలకొంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ వూహించినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వపటిమ శక్తి సామర్థ్యాలపై అపారమైన విశ్వాసంపెరిగింది. మరోవైపు మోడీ గాలి కూడా ఉంది. అధికారంలో ఉన్నప్పుడు తన గడిలోకి ఎవ్వరని రాకుండా గడియపెట్టుకొన్న కెసిఆర్ తనపై వచ్చిన ఆరోపణలు పోగొట్టుకునేందుకు ఎన్నికల సమయంలో రోడ్‌షోలు చేసి మిర్చిబండ్ల వద్ద మిర్చితిని చాయ్ తాగడంతో రాజకీయాలు తారుమారు కావచ్చనే పరిస్థితి ఏర్పడింది. దీనితో గ్రామాల్లో అవ్యవస్థీకృతమైన బెట్టింగ్‌కు బీజాలు పడ్డాయి. మరోవైపు ఐ పి ఎల్ వంటి క్రీడలకు బెట్టింగ్ చేసే ఆర్గనైజింగ్ సంస్థలు కూడా బెట్టింగ్ జరపడానికి రిపోర్టులు తెప్పించుకొని మరీ తెలంగాణలో జూదం నిర్వహిస్తున్నాయి.

**ఎనిమిది కీలక స్థానాలపై జోరుగా బెట్టింగ్**

ప్రముఖులు పోటీ చేస్తున్న ఎనిమిది కీలక స్థానాలపై జోరుగా బెట్టింగ్ నడుస్తున్నది. కరీంనగర్, సికిందరాబాద్, నాగర్‌కర్నూల్, మెదక్, మల్కాజ్‌గిరి, పెద్దపల్లి, భువనగిరి, మహబూబ్‌నగర్ ఎంపి సీట్లపై పెద్ద ఎత్తున బెటింగ్ జరుగుతోన్నది. కరీంనగర్‌లో బిజెపినుంచి బండిసంజయ్, కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్‌రావు, బిఆర్‌ఎస్ నుంచి బోయినిపెల్లి వినోద్‌కుమార్‌లు బరిలో ఉన్నారు. అదేవిధంగా సికిందరాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బిజెపి నుంచి, ప్రజలమనిషిగా మంచి పేరున్న పద్మారావు గౌడ్, కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్ పోటీలో ఉన్నారు. మల్కాజ్‌గిరిలో గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంపిగా ప్రాతినిధ్యం వహించారు ఈ దఫా బిజెపి అభ్యర్థిగా ఈటెలరాజేందర్ పోటీచేస్తుండటంతో ఈ నియోజకవర్గం గ్లామర్ ఏమాత్రం మసకబారకపోవడతో బెట్టింగ్ కాసేందుకు కీలంగా మారింది. ఇక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంతజిల్లా మహబూబ్‌నగర్ కావడంతో అక్కడ బిజెపి నుంచి డికె అరుణ పోటీలో ఉండటంతో దానిపై కూడా బెట్టింగ్ కాస్తున్నారు. నాగర్‌కర్నూల్‌లో ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్‌ఎస్ అభ్యర్థి కావడంతో ఆ లోక్‌సభ నియోజకవర్గం కూడా పందెంకాసే వస్తువుగా పందెంరాయుళ్ళకు మారింది. పెద్దపల్లిలో కాక మనుమడు ఎంత మెజార్టీతో గెలుస్తాడు ఏప పార్టీలకు దరావత్తు గల్లంతు అవుతుందనే అంశంపై పందెం జరుగుతోందని తెలుస్తోంది. భువనగిరి ప్రజలుమూడు పార్టీలపై ఎలాస్పందిస్తారని ఆసక్తి పెంచుకోవడంతో అక్కడి అభ్యర్థులపై కూడా పందెం కాస్తున్నారు. ఇంతేకాదు కాంగ్రెస్ మిషన్ 14పై కూడా పందెం జరుగుతోంది. కాంగ్రెస్ 9స్థానాలు గెలుస్తోందని కొంత మంది లేదు ఏడు గెలుస్తోందిని ఇలా ఎవరికి వారులు లెక్కలు వేసుకొని గెలుపు నియోజకవర్గాల సంఖ్యపై కూడా పందెం కాస్తున్నారు. ఇదే విధంగా బిజెపి, బిఆర్‌ఎస్ నుంచి పార్లమెంట్‌లో అడుగుబెట్టబోయే ఎంపిల సంఖ్యపై కూడా పెద్ద ఎత్తున ఊహాగానాలతో పందెం కాస్తున్నారు.

# గాలివాన బీభత్సం

>> తరలించారు. పిడుగుపాటుతో గాయపడిన ఐదుగురికి వైద్య సాయం అందించాలని అధికారులను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బాధితులను పరామర్శించారు. తెలంగాణకు మరో 5రోజులు వర్షం ఉండటంతో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తెలంగాణలోని కుమురంభీమ్ జిల్లా సిర్పూర్‌లో 5.5సెంమి అత్య ధిక వర్షం నమోదైంది. సంగారెడ్డి జిల్లాల నాగలగిడ్డముక్తా పూర్‌లో 5.1సెం.మి, కామారెడ్డి జిల్లా పాతరాజంపేటలో 4.5సెం.మి, కుమురంభీం జైనూర్‌లో 3.9సెం.మి, నిర్మల్‌పెంబి, ఆదిలాబాద్ రూరల్ మావల 3.4, కామారెడ్డి జిల్లా గాంధారి 3.2 సంగారెడ్డి మొగదపలి, సూర్యపేట్ హుజూర్‌నగర్ 3సెం.మి జైనథ్‌బోరజ్, కామరెడ్డిజిల్లా పాల్వంచ ఎలుపుగొండలో 2.6సెం.మివర్షం కురి సింది. నల్లగొండ జిల్లా తిరుమలగిరి, మెదక్ లింగయ్‌పల్లి, ఆదిలా బాద్ ఆర్లి, జహిరాబాద్ మండల్ సత్వార్, దోమకొండ, బికునూర్ లో 2సెంమి వర్షం కురియడంతో కొనుగోలు కేంద్రాలవద్ద ఉన్న ధాన్యంపూర్తిగా తడిచిపోయింది. కాగా, ఎక్కడైనా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచిపోతే రైతులు ఆందోళన చెందవద్దని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.

## భారీగా ఎపికి తరలిన ఓటర్లు

>> జిల్లాలకు వెళ్లిన ప్రయాణికులతో ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, సాగర్ రింగు రోడ్డు బస్టాప్‌లలో ప్రయాణికుల రద్దీ నెలకొంది. శని, ఆది వారాల్లో తెల్లవారుజామున వాహనాల రద్దీ మరింతగా పెరిగింది. సొంత వాహనాల్లో వెళ్లే వారితో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి, కొర్లపహాడ్ టోల్ ప్లాజాల వద్ద భారీ సంఖ్యలో వాహనాలు బారులు తీరుతున్నాయి. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై గూడూరు టోల్ ప్లాజాల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి. తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారుసైతం తమ స్వగ్రామాలకు బయలుదేరారు. హైదరాబాద్‌లో చుట్టుపక్కల జిల్లాలైన వరంగల్, నల్లగొండ, మెదక్, నిజామాబాద్, ఖమ్మం తరదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో విద్యా, ఉపాధి, ఉద్యోగ అవసరాల నిమిత్తం స్థిరపడ్డారు. వీరంతా తమ స్వస్థలాలకు ఓటు వేసేందుకు బయలుదేరడంతో నగరం ఖాళీగా దర్శనమిస్తున్నది.

# హెచ్‌సియు విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడిన సిఎం రేవంత్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 12 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల ప్రచారంతో విరామం లేకుండా గడిపిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారం ముగిసిన వెంటనే ఆటవిడుపుగా విద్యార్థులతో ఆటలు ఆడి సరదాగా గడిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి వచ్చిన రేవంత్‌రెడ్డి వర్సిటీ విద్యార్థులతో కలిసి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడారు. గతకొన్ని రోజులుగా పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిజీబిజీగా గడిపిన విషయం తెలిసిందే. తెలంగాణతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో సైతం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. శనివారం పార్లమెంటు ఎన్నికల ప్రచారం ముగియగా, సోమవారం ఎన్నికల హడావిడీ, మరుసటి రోజు నుంచి తిరిగి ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. కాగా మధ్యలో ఆదివారం దొరికిన విరామాన్ని హెచసియు విద్యార్థులతో ఆటలు ఆడేందుకు సిఎం సమయంవెచ్చించారు. ఆదివారం ఉదయమే గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరకున్న సిఎం రేవంత్ హెచ్‌సియు ఎన్‌ఎస్‌యుఐ యూనిట్, హెచ్‌సియు విద్యార్థులుకలిసి ఆడుతున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాలుపంచుకున్నారు. క్రీడాకారులతో సమానంగా గ్రౌండ్ మొత్తం పరుగెడుతూ, పోటీ పడి ఫుట్‌బాల్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. మద్యలో ముఖ్యమంత్రి వేసుకున్న షూస్ పాడవడంతో షూస్ లేకుండా ఖాళీ కాళ్లతో ఫుట్‌బాల్ ఆడారు. దొరికిన ఒక్కరోజు విరామాన్ని విద్యార్థుల్లో క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించేందుకు హెచ్‌సియు విద్యార్థులతో కలిసి మ్యాచ్ ఆడినట్లు సోషల్ మీడియా వేదికగా సిఎం తెలిపారు. శనివారం వరకు ప్రచారంలో బిజీగా ఉన్నామని, మంగళవారంనుంచి తిరిగి ప్రభుత్వ కార్యకలాపాల్లో యథావిధిగా పాలుపంచుకుంటామని, ఆదివారం విద్యార్థులతో గడిపి వారికి క్రీడల మీద ఆసక్తి పెంచే విధంగా కృషి చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అనీల్‌కుమార్‌యాదవ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఎ.ఫహీం, టిశాట్ సిఈఓ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బుల్లితెర నటి పవిత్ర దుర్మరణం



ప్రమాదానికి గురైన కారు, పవిత్ర (ఫైల్)

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 12 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం షేర్‌పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బుల్లితెర నటి పవిత్ర మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే త్రినయని సీరియల్ ద్వారా ప్రేక్షకులకు దగ్గరైన కర్ణాటకకు చెందిన బుల్లితెర నటి పవిత్ర తన భర్త శివకుమార్‌తోపాటు ఆపేక్ష, చంద్రకాంత్ నలుగురు కలిసి కర్ణాటక నుంచి హైదరాబాద్ బయలుదేరారు. కారు డ్రైవర్ చాకలి శ్రీకాంత్ అతి వేగంగా కారు నడపడంతో భూత్పూర్ మండలం షేర్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి అటుగా వస్తున్న ఆర్టీసి బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో పవిత్రతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే హుటాహుటిన మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించగా పవిత్రను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. మిగతా ముగ్గురు ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. డ్రైవర్ అతివేగం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

# ఓటుకు అంతా రెడీ

>> పోలింగ్ గడువు విధించారు. 6 తర్వాత కూడా లైన్‌లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం ఇస్తారు. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అన్ని చోట్లకు ఈవీఎంలను వెంట తీసుకుని పోలింగ్ సిబ్బంది చేరిపోయారు. కాగా, నాలుగో విడతలో భాగంగా జరిగే పోలింగ్‌లో 17 లోక్‌సభ స్థానాల్లో 50 మంది మహిళలతో సహా 525 మంది మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి అత్యధికంగా 45 మంది బరిలో ఉన్నారు. ఆ తర్వాత మెదక్ నుంచి 44 మంది.చేవెళ్ల నుంచి 43 మంది బరిలో ఉన్నారు. పెద్దపల్లి నుంచి 42, కరీంనగర్ నుంచి 28, నిజామాబాద్ నుంచి 29, మహబూబ్‌నగర్ నుంచి 31, నాగర్‌కర్నూల్ నుంచి 19, నల్లగొండ నుంచి 22, భువనగిరి నుంచి 39, వరంగల్ నుంచి 40, మహబూబాబాద్ నుంచి 23 మంది ఖమ్మం నుంచి 35 మంది, హైదరాబాద్ లోక్‌సభ సీటు నుంచి 30, మల్కాజ్‌గిరి నుంచి 22 మంది, జహీరాబాద్ నుంచి 19, ఆదిలాబాద్ నుంచి అతితక్కువగా 12 మంది బరిలో ఉన్నారు. అన్ని స్థానాల్లో స్వంత్రులతో పాటు బిజెపి, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎంఐఎం ఒక్క హైదరాబాద్‌లోనే పోటీలో ఉంది. జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 3,32,32,318 ఓటర్లు ఉండగా, వారిలో పురుషులు 1,65,28,366, మహిళలు 1,67,01,192 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 2,760 మంది ఉన్నారు. మొత్తంగా ఓటర్లలో పరుషుల కన్నా మహిళలు 1,72,826 మంది ఎక్కువగా ఉన్నారు. ఓటింగ్ పెంచే చర్యల్లో భాగంగా మారుమూల తండాలు, గూడాల్లో అనుబంధ పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇప్పటికే పోలీసు బలగాలు ఎక్కడికక్కడ భారీగా మోహరించాయి. అన్ని జిల్లాల్లో రిటర్నింగ్ అధికారులు డిఆర్సీ కేంద్రాలను పరిశీలించారు. శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచార పర్వం ముగియడంతో ప్రధాన పార్టీలు పంపకాలను ప్రారంభించాయి. రాత్రికే ముహూర్తం ఫిక్స్ చేసుకుని నగదు, మద్యం పంపిణీ విస్తృతం చేయడం ప్రారంభించాయి. ఆదివారం కూడా మద్యం పంపిణీ, నగదు పంపిణీ జోరుగా సాగాయి. బీర్లు, బిర్యానీలో పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. పలు చోట్ల ఆయా పార్టీల అనుచరులు చేతుల్లో డబ్బులతో దొరికిపోయారు.

మే 13వ తేదీన ప్రైవేటు ఉద్యోగులంతా ఓటు వినియోగం చేసుకునేందుకు అన్ని కంపెనీల వారు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లోకి ఉందని, నలుగురికి మించి గుమి కూడి ఉండకూడదని ప్రజలను కోరారు. బందోబస్తు కోసం రాష్ట్రానికి 160 కేంద్ర బలగాలు వచ్చాయని, 60వేల మంది రాష్ట్ర పోలీసులు విధుల్లో ఉంటారని, పొరుగు రాష్ట్రాల నుంచి మరో 20వేల మంది పోలీసులు, వారితో పాటు యునిఫామ్‌డ్ ఉద్యోగులు మరో 4వేల మంది అందుబాటులో ఉంటారన్నారు. కేంద్ర బలగాలు కాకుండా 72వేల పోలీసులు బందోబస్తులో ఉంటారని ఆయన వివరించారు. పోలింగ్ కోసం 87వేలకు పైగా బ్యాలెట్ యూనిట్లు వినియోగిస్తున్నామని, దాదాపు 20వేల బ్యాలెట్ యూనిట్లు స్పేర్‌గా ఉంచుతామన్నారు. పోలింగ్ విధుల్లో దాదాపు లక్షా 96వేల మంది ఉద్యోగులో పాల్గొంటారని తెలిపారు. సెక్టార్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు 3,522 మంది విధుల్లో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో 35,809 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. ఆక్సీలరీ పోలింగ్ స్టేషన్లు 453 సిద్ధంగా ఉన్నాయని, అత్యల్పంగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కూడా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. 25 ఓటర్లు మాత్రమే ఉన్న ప్రాంతాల్లో 11 పోలింగ్ స్టేషన్లు, 50 మంది ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో 22 పోలింగ్ స్టేషన్లు, 100 ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో 54 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో మైక్రో అబ్జర్వర్లు 12,909 మంది ఉన్నారని, మొత్తంగా పోల్ విధులు నిర్వహిస్తున్నవారు 2.94వేల మంది వివరించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సైతం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామాగ్రిని వెంట తీసుకుని తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు 12న సాయంత్రం వరకు చేరుకుని 13న ఉదయం 5.30 గంటల మాక్ పోలింగ్ నిర్వహించి సర్వం సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మహామహులంతా తెలంగాణకు వచ్చి ఆయా పార్టీల తరఫున ప్రచారం చేశారు. 14 రోజుల్లో మోడీ ఏకంగా 12 సభల్లో పాల్గొనడం విశేషం. దేశంలో దాదాపు సగం స్థానాలకు ఇప్పటికే పోలింగ్ పూర్తవడంతో కాంగ్రెస్, బిజెపి తెలంగాణపై ప్రధానంగా దృష్టి సారించాయి. మెజారిటీ సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అగ్రనేతలు ప్రచారం చేశారు. బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ బస్సు యాత్రలు చేసి బిఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కెసిఆర్ శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో మిడియా సమావేశం నిర్వహించి బిఆర్‌ఎస్‌కు 14 సీట్లు గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రుణమాఫీ హామీని అమలు చేస్తానని సిఎం రేవంత్‌రెడ్డి చెబుతుండటంతో సాధ్యం కాదంటూ బిఆర్‌ఎస్ సవాళ్లు విసిరింది. రుణమాఫీపై అంశం ఒట్లు, సవాళ్ల దాకా వెళ్లింది. ఈ ఎన్నికల్లో ప్రచారాల



ఆదివారం ఒడిశాలోని బెర్హమ్‌పూర్‌లో ఓటింగ్ సామాగ్రితో సిబ్బంది

సందర్భంగా వాడిన భాషలపై అటు కేసిఆర్‌కు, ఇటు సిఎం రేవంత్‌రెడ్డికి ఈసీ నోటీసులు ఇచ్చింది. సిఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేశారు. జనజాతర సభలకు హాజరవుతూ బిజెపిని లక్ష్యం చేసుకొని విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఈ పదేండ్లలో ఇచ్చిందేమీ లేదని చెప్పారు. గాడిద గుడ్డు బొమ్మను ప్రతి సభలో ప్రదర్శిస్తూ... బిజెపి ఏమీ ఇవ్వలేదన్న మెస్సేజ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల క్యాంపెయిన్ అంతా రిజర్వేషన్ల రద్దు చుట్టే తిరిగింది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, ఆర్‌ఎస్‌ఎస్ అజెండాను అమలు చేస్తుందనే అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు. ఇది ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయి ఎజెండగా మారింది. అయోధ్యరామ మందిరం నినాదంతో క్యాంపెయిన్‌కు బయల్దేరిన మోడీ, షా, నడ్డా, రాజ్‌నాథ్ సింగ్....రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చిన రిజర్వేషన్ల రద్దు అజెండాతో తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. రాజ్యాంగాన్ని రద్దు చేయబోమని, తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు రిజర్వేషన్లు రద్దు కావని సాక్షాత్తూ ప్రధాని మోడీయే హామీ ఇవ్వడం విశేషం. ఇదే తరుణంలో అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు కూడా కలకలం రేపింది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు గాంధీభవన్‌కు వచ్చి నోటీసులు ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా నిర్వాహకులను అరెస్ట్ చేయడంతో పాటు ఏకగా సిఎం రేవంత్‌రెడ్డిపైనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. రాహుల్‌గాంధీ ఏకంగా భారత రాజ్యాంగం పుస్తకాన్నే సభలో ప్రదర్శిస్తూ అణగారిన వర్గాల గొంతు రాజ్యాంగం అని చెబుతూ దాని కాపాడుతామని భరోసా ఇచ్చారు. ఏప్రిల్ 6వ తేదీన తుక్కుగూడలో జరిగిన జనజాతర సభతో తన ఎన్నికల ప్రచారం మొదలు పెట్టి సిఎం రేవంత్‌రెడ్డి మొత్తం 27 రోజుల్లో 57 సభలు, కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలలో ప్రచారాన్ని హోరెత్తించారు. కొన్నిసార్లు ఒక్క రోజులోనే 4 మీటింగ్‌లు వివిధ నియోజకవర్గాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ దానిని పక్కన పెట్టి కర్ణాటక, కేరళల్లో సైతం పర్యటించి అక్కడి పబ్లిక్ మీటింగ్, రోడ్‌షోలలో ఆయన పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్‌గాంధీ నామినేషన్ కార్యక్రమానికి సైతం హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో కాంగ్రెస్‌కు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:12/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 414586
2nd Prize Rs.7000/- 06564
3rd Prize Rs.3500/-
15023 29144 41623 45486 51905
61352 62002 67280 74661 82614
4th Prize Rs.200/-
0160 0235 1536 1788 3348 4551 5427
7008 7230 7551
5th Prize Rs.100/-
0600 0898 1035 1880 4881 5244 5498
5615 6011 6855
6th Prize Rs.50/-
0037 0972 2606 4162 5801 8198 9675
0126 1062 2822 4256 5870 8485 9738
0154 1385 3117 4288 6341 8510 9766
0232 1697 3212 4296 6647 8627 9780
0255 1804 3249 4499 6712 8844 9788
0278 2023 3261 4550 7240 8894 9813
0396 2033 3268 4595 7305 8917 9851
0496 2065 3494 4752 7385 8928 9859
0502 2247 3738 4823 7405 8935 9893
0624 2365 3798 4970 7443 9015 9955
0680 2367 3863 5029 7486 9301
0700 2384 3870 5057 7531 9323
0804 2397 3972 5060 7733 9333
0825 2555 4046 5538 7808 9361
0880 2600 4056 5587 8148 9491

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 157463
2nd Prize Rs.7000/- 50838
3rd Prize Rs.3500/-
17843 25371 27162 28177 29212
47668 59654 64549 65090 69867
4th Prize Rs.200/-
0578 1587 2798 3124 3389 3867 5356
5931 9387 9925
5th Prize Rs.100/-
0156 2737 3409 4966 6481 6969 7375
7662 7694 7887
6th Prize Rs.50/-
0368 1327 3189 4399 6004 7124 8843
0610 1408 3206 4726 6362 7126 9010
0645 1414 3291 4826 6417 7594 9082
0693 1535 3298 4835 6488 7778 9386
0848 1626 3321 4865 6605 7842 9423
0935 1653 3430 4931 6653 8002 9526
0976 1993 3444 5038 6674 8005 9648
0979 2166 3574 5047 6686 8111 9684
1098 2219 3578 5078 6714 8152 9864
1107 2478 3683 5148 6722 8236 9871
1115 2486 3703 5353 6745 8283
1214 2497 3734 5739 6746 8470
1284 2631 3785 5757 6763 8666
1292 2806 4112 5776 6785 8699
1316 2899 4339 5941 6997 8709

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:12/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 977995
2nd Prize Rs.7000/- 14279
3rd Prize Rs.3500/-
01122 07100 12255 48881 59140
59513 67715 80027 95786 96785
4th Prize Rs.200/-
1799 2240 2931 3502 5410 5439 6783
6980 7720 8882
5th Prize Rs.100/-
0523 1080 1252 3412 4096 5310 7613
8458 9403 9423
6th Prize Rs.50/-
0011 1286 3087 4946 6532 7874 9522
0205 1642 3128 5095 6580 8142 9532
0241 1735 3149 5197 6789 8194 9607
0387 1891 3513 5266 6826 8244 9697
0520 1913 3745 5320 6871 8489 9701
0580 1921 3795 5623 6930 8610 9731
0693 2082 4018 5702 7082 8754 9757
0697 2092 4147 6122 7157 8794 9906
0742 2103 4304 6127 7174 8866 9918
0774 2131 4397 6137 7299 8903 9929
0831 2186 4407 6167 7408 8948
0901 2389 4470 6208 7461 9189
0921 2576 4637 6212 7687 9346
1043 2769 4875 6222 7850 9457
1106 2861 4910 6352 7853 9482

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 234839
2nd Prize Rs.7000/- 33007
3rd Prize Rs.3500/-
03646 11155 23737 34951 56764
61623 68743 85337 93533 94911
4th Prize Rs.200/-
0519 1148 1797 3649 5177 5278 5708
8372 8594 9930
5th Prize Rs.100/-
0354 2782 4756 5156 5604 5890 7604
9234 9277 9993
6th Prize Rs.50/-
0004 1791 2897 4900 6184 7613 9198
0140 1896 3301 5054 6419 7696 9210
0271 1923 3421 5129 6565 7813 9401
0305 1990 3428 5265 6610 7871 9485
0386 2044 3475 5280 6687 8308 9520
0607 2070 3503 5515 6760 8476 9562
0774 2204 3784 5564 6820 8657 9679
0813 2274 3989 5701 6856 8673 9691
1098 2375 3999 5748 6878 8707 9829
1170 2402 4016 5825 6883 8782 9921
1260 2490 4164 5924 6930 8826
1403 2597 4399 5927 7186 8830
1569 2617 4498 5933 7291 8931
1700 2664 4591 5982 7360 8945
1711 2733 4725 6145 7607 9007

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:12/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 567524
2nd Prize Rs.7000/- 03191
3rd Prize Rs.3500/-
30477 30503 35532 40227 40699
47637 70382 73295 77271 87414
4th Prize Rs.200/-
1575 2085 2363 2574 3634 3669 4380
9362 9404 9997
5th Prize Rs.100/-
1674 3247 3743 4337 7161 8207 8370
9150 9308 9595
6th Prize Rs.50/-
0013 1905 3055 4522 6113 7960 9232
0075 1974 3104 4529 6156 8022 9251
0329 2016 3156 4665 6184 8105 9326
0373 2021 3324 4942 6410 8243 9391
0383 2041 3386 4960 6827 8385 9444
0468 2169 3437 5027 6898 8545 9581
0689 2201 3474 5058 7066 8579 9794
0707 2350 3570 5247 7098 8730 9892
0820 2371 3774 5287 7112 8783 9943
0979 2591 3782 5343 7215 8802 9968
1206 2631 4053 5686 7291 8881
1356 2838 4054 5695 7584 8882
1748 2848 4243 5883 7668 8932
1839 2990 4278 5956 7711 9046
1847 3043 4403 6047 7740 9122

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 371362
2nd Prize Rs.7000/- 99836
3rd Prize Rs.3500/-
03762 04936 19600 23033 27355
38433 40112 40711 48308 95913
4th Prize Rs.200/-
0320 3498 5885 5933 6831 6975 7285
8067 9551 9820
5th Prize Rs.100/-
0034 0309 1020 1962 2640 3893 4264
4922 8020 9943
6th Prize Rs.50/-
0352 1929 3782 5116 6278 7823 9301
0378 1942 3783 5192 6347 8225 9382
0491 2260 3910 5207 6518 8423 9492
0587 2514 3917 5280 6581 8476 9592
0685 2655 4006 5297 6639 8633 9763
0757 2679 4008 5434 6712 8694 9775
1001 2717 4048 5456 6746 8704 9917
1073 2965 4286 5617 6753 8719 9939
1103 3222 4425 5859 6817 8750 9952
1135 3317 4570 5861 6864 8752 9960
1182 3541 4683 5904 7139 8754
1296 3660 4695 6095 7499 8770
1305 3685 4776 6188 7548 8968
1339 3706 4814 6253 7682 9056
1693 3749 4872 6260 7714 9286

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:12/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 746788
2nd Prize Rs.7000/- 29303
3rd Prize Rs.3500/-
03222 06672 15539 21851 52453
59423 60948 64300 68684 83021
4th Prize Rs.200/-
1172 1309 2116 3161 4028 5346 5581
5678 8711 9009
5th Prize Rs.100/-
0936 1922 2712 3480 4268 5386 5899
6593 6800 9061
6th Prize Rs.50/-
0177 2118 3846 5276 6009 7272 8819
0386 2200 3849 5329 6078 7408 9002
0403 2205 3967 5364 6242 7473 9226
0459 2342 4181 5395 6370 7505 9257
0826 2492 4254 5447 6388 7578 9596
0890 2599 4444 5458 6553 7657 9624
0906 2619 4454 5559 6554 7792 9722
0907 2989 4681 5592 6617 7833 9814
0980 3181 4796 5595 6642 8003 9897
0982 3219 4885 5645 6651 8080 9952
1144 3295 4890 5683 6692 8163
1160 3675 4959 5760 6724 8453
1336 3745 5011 5925 6896 8472
1679 3757 5027 5930 7166 8541
1857 3780 5058 5967 7253 8564

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 347491
2nd Prize Rs.7000/- 06777
3rd Prize Rs.3500/-
05931 07315 31807 42217 47145
55618 84458 93062 95126 95130
4th Prize Rs.200/-
1585 2240 3054 4438 4787 5843 6893
7854 9703 9911
5th Prize Rs.100/-
0340 1758 2951 5022 5776 6085 7152
8415 8657 9152
6th Prize Rs.50/-
0053 1717 3264 4556 5898 7670 8480
0370 1779 3387 4648 5986 7685 8771
0447 1855 3431 4652 5995 7727 8815
0468 1868 3685 4663 6036 7756 9090
0478 2041 3746 4764 6106 7777 9217
0513 2149 3767 4832 6195 7838 9418
0557 2213 3860 4853 6272 7850 9539
0874 2559 4048 4990 6382 7920 9570
0978 2593 4051 5020 6388 8162 9587
1228 2827 4203 5053 6391 8230 9861
1286 2847 4231 5071 6519 8236
1590 3091 4255 5255 6716 8315
1591 3188 4467 5431 6937 8392
1600 3226 4478 5569 7590 8421
1647 3227 4503 5730 7601 8441

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:12/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 927158
2nd Prize Rs.7000/- 73950
3rd Prize Rs.3500/-
17293 29859 31050 35387 36614
59891 64617 70073 74894 76497
4th Prize Rs.200/-
0242 1038 3253 4364 5112 6055 6179
7370 8555 9001
5th Prize Rs.100/-
0034 0703 0925 1578 2022 2484 4925
6584 8947 9572
6th Prize Rs.50/-
0395 1951 4022 5045 6103 7196 8706
0447 1994 4060 5063 6188 7415 8851
0779 2067 4073 5151 6241 7568 8983
0816 2379 4348 5190 6366 7592 8998
0883 2458 4424 5219 6491 7706 9104
0955 2506 4449 5393 6554 7807 9438
1053 2785 4460 5424 6572 7811 9469
1171 2914 4528 5457 6606 7960 9493
1228 3007 4862 5647 6709 7973 9557
1335 3081 4880 5679 6792 8077 9849
1407 3440 4924 5978 6826 8220
1548 3496 4948 5991 6968 8445
1726 3705 4955 6032 7088 8584
1809 3903 4974 6042 7121 8609
1948 3989 4992 6073 7155 8638

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 137934
2nd Prize Rs.7000/- 23663
3rd Prize Rs.3500/-
13897 19003 24117 33033 46212
77490 87336 87665 88286 95997
4th Prize Rs.200/-
0605 2005 5297 5762 5827 5884 6318
6433 7927 8596
5th Prize Rs.100/-
0884 0921 1556 2132 2874 3515 3596
6398 9181 9631
6th Prize Rs.50/-
0046 1605 3638 5090 6379 8106 9387
0105 1653 3793 5188 6464 8188 9464
0437 1726 3909 5238 6779 8390 9791
0469 1880 3982 5254 6926 8504 9912
0553 1956 4017 5286 6954 8624 9925
0601 2288 4137 5331 7098 8668 9934
0979 2376 4207 5453 7237 8718 9962
1059 2509 4288 5466 7249 8888 9967
1085 2825 4386 5718 7471 8899 9988
1180 3065 4542 5744 7504 8908 9993
1317 3204 4621 5809 7590 8995
1429 3215 4715 5900 7815 9130
1454 3376 4716 5924 7970 9236
1470 3479 4753 5953 7995 9332
1548 3618 5007 6031 8092 9349

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:12/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 672242
2nd Prize Rs.7000/- 92365
3rd Prize Rs.3500/-
15274 23478 31455 49258 52767
64307 69693 85512 89125 95869
4th Prize Rs.200/-
0449 0700 1802 2721 5174 6017 6040
6957 7290 9840
5th Prize Rs.100/-
0256 0521 0918 4474 4664 5234 6058
6320 6680 9164
6th Prize Rs.50/-
0051 1886 3855 5128 6356 7423 8554
0482 2543 3896 5288 6377 7467 8780
0680 2837 3914 5359 6509 7665 8930
0944 3088 3916 5444 6533 7812 9068
1076 3181 4150 5551 6664 7819 9494
1083 3210 4170 5627 6685 7848 9541
1204 3260 4207 5628 6774 7947 9579
1336 3313 4215 5711 6910 7957 9585
1443 3326 4396 5738 6964 8001 9808
1586 3378 4480 5864 7072 8059 9834
1602 3417 4592 5930 7147 8146
1782 3534 4635 5971 7163 8173
1801 3597 4869 6179 7178 8250
1807 3754 4907 6186 7215 8479
1839 3819 5037 6241 7351 8548

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 469583
2nd Prize Rs.7000/- 18378
3rd Prize Rs.3500/-
15366 25457 34364 42135 62991
76363 83748 84316 94686 94750
4th Prize Rs.200/-
0496 0793 2269 2674 2758 3486 4436
5803 9482 9501
5th Prize Rs.100/-
0897 1083 1537 3005 5295 7430 7766
8137 8379 9750
6th Prize Rs.50/-
0104 1944 3563 5079 6408 8006 9074
0206 1982 3576 5158 6589 8245 9337
0291 2154 3627 5258 6615 8262 9461
0383 2341 3880 5463 6782 8380 9521
0409 2375 4233 5510 6794 8412 9539
0506 2439 4291 5532 6813 8441 9586
0808 2535 4330 5793 7083 8469 9740
1038 2644 4357 5802 7230 8510 9744
1302 2707 4464 5858 7294 8594 9965
1310 2791 4481 5902 7382 8758 9967
1655 2875 4513 6066 7472 8775
1676 2950 4834 6140 7484 8806
1722 3085 4863 6227 7532 8892
1879 3163 4900 6284 7638 8972
1913 3257 4948 6295 7982 9057

# క్రికెట్ బెట్టింగ్‌లో రూ. 2 కోట్లు పోగొట్టడంతో కుమారుడిని హత్య చేసిన తండ్రి

## మెదక్ జిల్లాలో ఘటన



ముఖేష్ (ఫైల్)

**చిన్నశంకరంపేట, మే 12, ప్రభాత వార్త:** జల్సాలకు, బెట్టింగ్‌లకు అలవాటుపడిన కుమారుడిని తండ్రే హత్యచేసిన ఘటన మెదక్ జిల్లా చిన్నశంకరం పేట మండలం భాగీర్తి పల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. బాగీర్తిపల్లికి చెందిన ముఖేష్ కుమార్(28), చేగుంట మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటుపడిన ముఖేష్ కుమార్ రూ.2 కోట్లకుపైగా అప్పులు చేశాడు. అప్పులను తీర్చడానికి మేడ్చల్‌లో ఉన్న ఇంటిని, ప్లాట్‌ను అమ్మివేశాడు. అయినా అప్పులు తీరకపోవడంతో మరో ఇంటిని కూడ అమ్మడానికి సిద్ధమయ్యాడు. దీంతో గ్రామపెద్దల సమక్షంలో పలు సార్లు తండ్రి బెట్టింగ్‌లు మానుకోవాలని కుమారుడికి చెప్పినా వినకుండా ఇల్లును ఎలాగైన అమ్మాల నుకున్నాడు. ఇదే విషయమై శనివారం మళ్లీ తండ్రి సత్యనారాయణ, ముఖేష్ కు మధ్య వాగ్వాదం జరిగింది. రాత్రి ఇంట్లో కొడుకు ముఖేష్ నిద్రిస్తుండగా తండ్రి ఇనుప రాడుతో అతడి తలపై బలంగా కొట్టడంతో మృతి చెందాడు. మృతునికి భార్య రజిత, నాలుగేళ్ల కూతురు ఉన్నా రు. భార్య పురటికి పుట్టింటికి వెళ్లింది. రామాయంపేట సిఐ వెంకటేష్, ఎస్ఐ నారాయణగౌడ్ ఘటనాస్థలానికి చెరుకోని వివరాలు సేకరించారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మీ ఓటు వేరేవాళ్లు వేశారా? అయితే ఇలా చేయండి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 12:** ఎన్నికల సమయంలో కొందరి ఓటర్ల పేర్లు జాబితాలో మిస్ అవ్వడం, మరికొందరు ఇతరుల పేరుతో దొంగఓట్లు వేయడం జరుగుతూనే ఉంటుంది. ఓటరు జాబితాలో పేరు లేకపోతే చాలా మంది నిరాశ చెందుతారు. అయితే, తమ ఓటును మరొకరు వేస్తే... చాలామందికి ఏం చేయాలో అర్థం కాదు. అలాంటి వారు అసలు నిరాశ చెందాల్సిన అవసరం లేదు. మీ ఓటును మరొకరు వేసినా.. మీరు మీ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఇందుకు పరిష్కారమే సెక్షన్ 49(పి). భారత ఎన్నికల సంఘం (ఇసి) 1961లో సెక్షన్ 49(పి)ను అమల్లోకి తెచ్చింది. పోలింగ్ రోజు మీ ఓటును వేరేవారు వేశారని తెలిస్తే.. సెక్షన్ 49(పి) ద్వారా మీరు ఓటు పొందవచ్చు. దీనికోసం ముందుగా ప్రిసైడింగ్ ఆఫీసర్‌ను కలవాలి. ఓటు కోల్పోయిన వ్యక్తి తానే అని ఆయన ముందు నిరూపించుకోవాలి. ఇందుకు ఓటరు గుర్తింపుకార్డు లేదా ఇతర గుర్తింపు కార్డులను సమర్పించాలి. ఎన్నారైలు అయితే పాస్‌పోర్టు కూడా చూపించొచ్చు. ఆపై ప్రిసైడింగ్ అధికారి ఇచ్చే ఫామ్ 17(బి)లో పేరు, సంతకం చేసి ఇవ్వాలి. అనంతరం టెండర్ బ్యాలట్ పేపర్‌ను ప్రిసైడింగ్ అధికారి.. ఓటు కోల్పోయిన వ్యక్తికి ఇస్తారు. బ్యాలట్ పేపర్‌పై నచ్చిన అభ్యర్థికి ఓటేసి.. మళ్లీ ప్రిసైడింగ్ అధికారికి ఇవ్వాలి. ఆయన ఆ బ్యాలట్ పేపర్‌ను ప్రత్యేక కవర్‌లో భద్రపరిచి... కౌంటింగ్ కేంద్రానికి పంపిస్తారు. ఇలా మీరు మీ ఓటు హక్కును వినియోగించుకున్నట్లే.. అయితే సెక్షన్ 49(పి) ద్వారా పొందే ఓటు హక్కును ఇవిఎం ద్వారా వేసేందుకు ఎలక్షన్ అధికారులు అనుమతివ్వరు. 49(పి) సెక్షన్ ద్వారా పొందే ఓటు హక్కును టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు అని అంటారు. నిజానికి ఎన్నికల్లో 49(పి)ని వినియోగించుకున్నవారు చాలా తక్కువే. చాలా ప్రాంతాల్లో 49(పి) గురించి ఎక్కువగా తెలియకపోవడమే ఇందుకు కారణం. అందుకే ఎలక్షన్ అధికారులే చొరవ తీసుకుని అందరికి అవగాహన కల్పించాల్సి ఉంటుంది.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అదనపు బలగాలతో పహారా

## డిజిపి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్‌రూమ్

## పార్లమెంటు ఎన్నికలకు పోలీసు శాఖ సన్నద్ధం



**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరగనున్న పార్లమెంటు ఎన్నికలకు పోలీసు శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా లు, పోలీసు కమిషనరేట్ పరిధుల్లో గల అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఇప్పటికే సిసి కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని ఆయా జిల్లాలు, కమిషనరేట్లలోని కంట్రోల్ రూంలకు అనుసంధానించడంతో పాటు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ లో గల కమాండ్ కంట్రోల్ నుంచి నేరుగా వీక్షించేందుకు ఏర్పాటు చేశారు. డిజిపి కార్యాలయం లో ఎన్నికలను నేరుగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూం సోమవారం ఉదయం ప్రారంభం కానుంది. మరోవైపు పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌ఘడ్‌లో గతకొన్ని రోజు లుగా జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో సరిహద్దులోని తెలంగాణలో గల నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో అదనపు బలగాలను మొహరించారు. ఈ ఎన్నిక ల కోసం 90 వేల మందికి పైగా పోలీసు బలగాలను భద్రత కోసం రంగంలో దించగా పాతబస్తీ సహా సున్నిత, అతి సున్నితమైన ప్రాంతాలలో కేంద్ర బలగాలను మొ హరించారు.

పార్లమెంటు ఎన్నికలకు పోలీసు శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈసారి జరిగే ఎన్నికలను అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష టిఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నెల రోజులుగా హోరాహోరీ ప్రచారం సాగుతుండడం తెలిసిందే. ఎన్నికల వేళ పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌ఘడ్‌లో వరుసగా ఎన్‌కౌంట ర్లు జరగడం, వంద మందికిపైగా నక్సలైట్లు మరణించడంతో దాని ప్రభావం సరిహద్దులోని తెలంగాణ గ్రామాలపై పడకుండా పోలీసు శాఖ బోర్డర్ చెక్‌పోస్టులు ఏర్పా టు చేసి రోడ్డు మార్గంతో పాటు గోదావరి నది తీరం వెంట రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలపై నిఘా పెంచడంతో పాటు గ్రే హౌండ్స్ బలగాలను రంగంలో దించి ఒది. గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలో రావడంతో పాటు బిఆర్ఎస్‌ను ప్రతిపక్షానికి పరిమితం చేసిన తరువాత ఐదున్నర నెలల వ్యవధిలోనే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో ఈ రెండు పార్టీల మధ్య హోరాహోరీ పోరు వుంటుందని, ఈ పార్టీలతో పాటు బిజెపి కూడా పోటీలో వుండడంతో ఎక్కడా గొడవలకు తావులేకుండా పోలీసు శాఖ భద్రతను పటిష్టం చేసింది. పార్లమెంటు ఎన్నికల సమయంలో పలుచోట్ల అల్లర్లు, గొడవలు, పార్టీల నాయకుల మధ్య బాహా బాహీలు వుండే వీలుందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో అందుకు తగిన విధంగా పోలీసు శాఖ ఏర్పాట్లు చేసినప్పటికీ చాలా చోట్ల వాతావరణం దీనికి భిన్నంగా వుంది. ఈ నేపథ్యంలోనే పోలింగ్ కేంద్రాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని ముఖ్యమైన చోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను నిరంతరం పర్యవేక్షిం చసాగారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాలలో అమర్చిన సిసి కెమెరాల వల్ల ఎక్కడ ఏం జరిగినా క్షణాల వ్యవధిలో పోలీసు కంట్రోల్ రూంలోని అధికారులు నేరుగా తెలుసుకునేందుకు వీలు కలిగింది. దీనివల్ల ఆయా ప్రాంతాలలో కొన్ని అవాంఛనీయ ఘటనలను పోలీసులు ముందుగానే నివారించగలిగారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల ఆధ్వర్యంలో 30 లక్షలకు పైగా సిసి కెమెరాలు పనిచేస్తున్నాయి.

ఇక పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని ముఖ్యమైన కూడళ్లు, కీలక ప్రాంతాలు, ప్రాముఖ్యం వున్న ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వీటిని నేరుగా ఆయా పో లీసు స్టేషన్లలో ఏర్పాటు చేసిన వ్యవస్థలకు అనుసంధానం చేశారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వున్న లక్షలాది సిసి కెమెరాలను బంజారాహిల్స్ లో గల కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేయడంతో పోలీసు శాఖ మంచి ఫలితాలను అందుకుంటోంది. దీనివల్ల పోలింగ్ కేంద్రాల వద్ద జరిగే అన్ని ఘటనలు పోలీసు అధికారులు ఎప్పటి కప్పుడు తెలుసుకు నేందుకు వీలుండడంతో పాటు ఎక్కడైనా ఏమైనా జరిగినా, జరిగే అవకాశాలున్నాయని అనిపించినా వెంటనే తగిన చర్యలకు ఆదేశించే వీ లుంటుంది. అవసరం అనుకుంటే నిమిషాల వ్యవధిలో అదనపు బలగాలను తరలించేందుకు ఆస్కారం వుంటుంది. ఇదే సమయంలో అవాంఛనీయ ఘటనలు ఏమైనా జరిగితే సంబంధిత వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేశారు.

### ఎన్నికల కోసం 90వేల మంది బలగాలతో భద్రత

ఇదిలావుండగా గురువారం నాటి పార్లమెంటు ఎన్నికల కోసం 90 మంది బలగాలతో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్నిచోట్ల బ లగాలను తరలించగా, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూసేందుకు ప్రతీ నియోజక వర్గానికి ఒక ప్రత్యేక పోలీసు అధికారిని నియమించారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దులో గల మావోయిస్టు ప్రభావిత గ్రామాలలో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయగా ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాలలో గ్రే హౌం డ్స్ బలగాలు కూంబింగ్ కొనసాగిస్తోంది. ఛత్తీస్‌ఘడ్‌లో నక్సలైట్లకు పోలీసులకు మధ్య కొన్ని రోజులుగా వరుసగా ఎదురు కాల్పుల ఘటనలు జరుగుతుండడంతో రాష్ట్ర పోలీసులు అందుకు తగినట్లుగా బందోబస్తు వ్యూహాన్ని మార్చారు. కాగా ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలకు తావులేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్, ప్రత్యేక ఫ్ల యింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు నేరగాళ్లను, నేర చరిత్ర వున్న వారిని బైండోవర్ చేసే ప్రక్రియ పూర్తయ్యింది. బందోబస్తులో భాగంగా రాష్ట్ర బలగాలతో పాటు కేంద్ర బలగాలు, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన బలగాలను ఇప్పటికే అన్ని ప్రాంతాలకు చేరుకున్నాయి.

# భాషా పండితుల పదోన్నతులకు త్వరలో షెడ్యూల్!

## కోడ్ ముగియగానే షెడ్యూల్ జారీ?

## 8,630 మంది పండితులకు ఎస్ఎ(లాంగ్వేజెస్)గా పదోన్నతి

## గతంలో ఇచ్చిన ఉత్తర్వుల్లోని వారందరికీ ప్రమోషన్లు

## నాలుగు దశాబ్దాల ఎదురుచూపులకు తెర

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న భాషా పండితులకు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. భాషా పండితుల పదోన్నతులకు సంబంధించి అడ్డంకులన్నీ తొలగిపోవడంతో.. ప్రమోషన్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల కోడ్ ముగియగానే ప్రమోషన్లకు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని 8630 భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్(లాంగ్వేజెస్)గా పదోన్నతి లభించనుంది. పదోన్నతుల కోసం నాలుగు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న పండతుల కలకు త్వరలోనే తెరపడనుంది. భాషా పండితుల పదోన్నతులకు ఉన్న అడ్డంకులన్నీ తీరిపోయాయి. దీంతో త్వరలోనే భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు రానున్నాయి. రాష్ట్రంలో ఉన్న సుమారు 8630 మంది భాషా పండితులకు పదోన్నతులు పొందనున్నారు. 40 సంవత్సరాలు అంటే సుమారు నాలుగు దశబ్ధాలుగా వివిధ కారణాలతో పదోన్నతికి నోచుకోని ఉపాధ్యాయుడు ఎవరైనా ఉన్నారంటే.. అది భాషా పండితుడు మాత్రమే. 1983లో మొదలైన సమస్య 2024లో పరిష్కారమైంది. 2005లో భారత సర్వోన్నత న్యాయస్థానం భాషా పండితులు మాత్రమే స్కూల్ అసిస్టెంట్(లాంగ్వేజెస్)గా పదోన్నతులకు అర్హులు అని తీర్పునిచ్చింది.

ఆ తరువాత 2009 ఉన్నత పాఠశాలల్లో ఉన్న తెలుగు, హిందీ మరియు ఉర్దూ భాషోపాధ్యాయులను మినహా యించి మిగిలిన అందరూ సబ్జెక్ట్ టీచర్లకు పదోన్నతులు కల్పించారు. ఆ సమయంలో జీవో నంబర్ 11, 12లు తీసుకొచ్చి భాషా పండితుల ఆశలకు గండికొట్టారు. 10 సంవత్స రాలుగా పండితుల పదోన్నతులకు అనుకూలంగా ఎన్నో ఉత్తర్వులను పాలకులు ఇచ్చారు. వాటి అమలులో ఆటంకాలు కలిగిస్తూ కొందరు కోర్టును ఆశ్రయించడంతో పదోన్నతులను అమలు చేయలేకపోయారు. 2017లో జీవో ఎంఎస్ నంబర్ 17 మరియు 18 తీసుకొచ్చింది. తరువాత 2019లో జీవో నంబర్ 15 తీసుకొచ్చింది. 2021లో జీవో నంబర్ 2 మరియు 3 తీసుకొచ్చారు. 2021లో జీవో నంబర్ 110 తీసుకొచ్చినప్పటికీ భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వలేకపోయారు. భాషా పండితులకు చేరిన ఉపాధ్యాయులు పదోన్నతులు పొందకుండానే పదవీ విరమణ పొందారు. సమానపనికి సమాన వేతనమన్న రాజ్యాంగ నియమానికి వ్యతిరేకంగా శ్రమదోపిడికి గురైన భాషా పండితులు పదోన్నతుల కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఫలితంగా ఈ ఏడాది మార్చి 15న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం డివిజన్ స్కూల్ అసిస్టెంట్(లాంగ్వేజెస్)గా భాషా పండితులకే పదోన్నతులివ్వాలని.. రాష్ట్ర ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో నంబర్ 2 మరియు 3తోపాటు జీవో నంబర్ 110 లను సమర్థిస్తూ తీర్పును వెలువరించింది.

ఈ తీర్పుతో భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజెస్)గా పదోన్నతుల కల్పించడానికి అడ్డంకులు తొలగినట్టు అయ్యాయి. తీర్పు అనంతరం.. ఎన్‌సీటీఈ నియమాలను అనుసరించి పదోన్నతుల కొరకు టెట్ అర్హత కలిగి ఉండాలనే నియమం తెరపైకి వచ్చఇంది. ఈ విషయంపై కూడా భాషా పండితులు కోర్టును ఆశ్రయించారు.

ఈ నెల 1న భాషా పండితులకు టెట్ అవసరం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. దాంతోపాటు ఎన్‌సీటీఈ .. పాఠశాల విద్య కమిషనర్‌కి ఇచ్చిన వివరనలో బోధనాస్థాయి మారనప్పుడు 2019 ఆగస్టు 23 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులు టెట్ రాయాల్సిన అవసరం లేదని వివరణ ఇచ్చింది. త్వరలోనే ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆదేశాలు కూడా జారీ కానున్నట్టు తెలుస్తోంది. పండితులకు మాత్రమే స్కూల్ అసిస్టెంట్(లాంగ్వేజెస్)గా పదోన్నతులు ఇవ్వాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇవ్వడంతోపాటు.. పదోన్నతులకు టెట్ అవసరం లేదనే కోర్టు తీర్పు రావడం.. వాటితోపాటు ఎన్‌సీటీఈ నిబందనలు కూడా భాషా పండితులకు పదోన్నతులు కల్పించడానికి ఎటువంటి అడ్డంకి లేవని స్పష్టం చేస్తున్నాయని.. ఈ నేపథ్యంల రాష్ట్రంలో ఉన్న భాషా పండితులకు తక్షణమే పదోన్నతులు కల్పించేలా ప్రత్యేక షెడ్యూల్‌ను జారీ చేయాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ(ఎస్ఎల్‌టీఏ) తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికె గౌరీశంకర్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజెస్)గా పదోన్నతులు కల్పించాలని కోరుతున్నారు.

# కర్ణాటక మాజీ సిఎం ఎస్ఎంకృష్ణ ఆరోగ్యం విషమం



**బెంగళూరు, మే 12:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సీనియర్ రాజకీయ నాయకుడు ఎస్ఎం కృష్ణ ఆరోగ్యం విషమించింది. 92 ఏళ్ల ఎస్ఎం కృష్ణ గత నెల 29న స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. దీనితో ఆయనను కుటుంబసభ్యులు మర్నాడు అంటే 30వ తేదీ బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలోచేర్పించారు. తీవ్ర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ తో ఆయన బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. అప్పటినుంచి ఆయనకు చికిత్స కొనసాగుతుండగా శనివారం ఆయన పరిస్థితి విష మించింది దీనితో వైద్యులు ఐసియుకి తరలించారు. ఆయన ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణచేస్తున్న వైద్యులు ప్రస్తుతం నిలకడగా ఉందన్నారు. మాజీ సీఎం కోలుకుంటున్నారని చెప్పారు. మణిపాల్ ఆసుపత్రి పల్మనాలజీ విభాగంచీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ సత్యన్నారాయణ మైసూర్‌తోపాటుక్రిటికల్‌కేర్ విభాగం చీఫ్ డాక్టర్ సునీల్ కారంత్ నేతృత్వంలోని వైద్యుల బృందం ఆయనకు చికిత్స కొనసాగిస్తోంది. మాజీ సిఎం కృష్ణ త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆకాంక్షించారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, గవర్నర్‌గా ఎస్ఎంకృష్ణ బాధ్యతలు నిర్వర్తించారు. 1999 అక్టోబరు 11నుంచి 2004 మే 28వరకూ కర్ణాటక సీఎంగా ఉన్నారు. బెంగళూరును దేశ ఐటిహబ్‌గా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించారు. ఆయన సీఎంగా ఉన్నపుడే పలు అంతర్జాతీయ సంస్థలు బెంగళూరులో తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. ఐటి రాజధానిగా బెంగళూరు గుర్తింపుపొందడానికి ఆయనే కారణం.

# అతనికి 84, ఆమెకు 66

## లేటు వయసులో పెళ్లికి పరితపించిన వృద్ధుడు

## కుటుంబసభ్యులే దగ్గరుండి పెళ్లి జరిపించిన వైనం

**అమ్రావతి, మే 12:** ఎనిమిది పదులు దాటిన వయసులో పెళ్లిచేసుకుంటానని పట్టుబట్టిన ఒక వృద్ధుడికి కుటుంబసభ్యులే దగ్గరుండి 66 ఏళ్ల మహిళనిచ్చి పెళ్లిచేసారు. ఆవృద్ధుడికి గతంలోనే పెళ్లికాగా కుమారులు, కుమార్తెలున్నారు. వారికి పెళ్లిళ్లు కావడం,వారికి పిల్లలు కూడా పుట్టడంతో వారి సంసారం సాఫీగా సాగిపోతోంది. అదే సమయంలోగత కొన్నేళ్ల క్రితం ఆ వృద్ధుడి భార్య అనారోగ్యంతో కన్నుమూసింద.ఇ దీనితో ఆవృద్ధుడు ఒంటరివాడయానయడు. కుమార్తెలు, కుమారులు వారి కుటుంబాల, పిల్లలు వారి పనులతో బిజి అయిపోయారు. ఈ క్రమంలోనే ఆ వృద్ధుడు ఒంటరివాడయ్యాడు. మలి వయసులో తోడులేక తీవ్ర అవస్థలుపడ్డాడు. అజంన్‌గావ్ సర్జితాలూకాలోని చిచోలి రహీమాపూర్ గ్రామానికిచెందిన విఠల్ ఖండారే అనే వృద్ధుడికి భార్య మరణించడంతో తోడుకోసం పరితపించిపోయాడు. ఖండారేకు నలుగురు కుమారులు, కుమార్తెలున్నారు. వారికి పెళ్లిళ్లు కాగా మనవళ్లు,మనవరాళ్లు కూడా ఉన్నారు. ఒంటరితనంతో బాధపడుతున్న విఠల్‌ఖండారే పెళ్లిచేసుకుంటానని కుటుంబసభ్యులకు చెప్పడంతో మొదట వారు అంగీకరించకున్నా తనకు తోడు కావాలని చెప్పి వృద్ధుడు ఒప్పించాడు. చివరకు కుటుంబసభ్యులే అకోలా జిల్లాలోని అకోట్‌కు చెందిన 66 ఏళ్ల అనాథ వృద్ధురాలిని వెతికి పట్టుకున్నారు. ఆ వృద్ధుడితోపెళ్లిచేసేందుకు ఆవృద్ధురాలిని ఒప్పించారు. ఈనెల 8వ తేదీ చించోలి రహీమాపూర్‌గ్రామంలో ఖండారే వివాహ వేడుకను ఘనంగా చేసారు. ఆతడి కుమార్తెలు, మనవరాళ్లు మనవళ్లు అంగరంగ వైభవంగా జరిపించారు.

# ఇండొనేసియాలో బస్సుప్రమాదం

## 11 మంది ప్రయాణికులు మృతి

## మృతుల్లో విద్యార్థులు, టీచర్, మోటార్‌సైక్లిస్ట్



**జకార్తా, మే 12:** విద్యార్థులు, టీచర్లను తీసుకుని వెళుతున్న బస్సు ప్రమాదానికి గురికావడంతో 11 మంది విద్యార్థులు అక్కడికక్కడే చనిపోయారు. ఇండొనేసియాలోని శుబాంగ్‌ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదంలో మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సులో విద్యార్థులు, ఉపాధ్యాయలు అందరూ గ్రాడ్యుయేషన్ వేడుకలనుంచి తిరిగి వస్తుండగా ఈప్రమాదం జరిగింది. సాయంత్రం 6.45 గంటలకు ఈ వాహనం కొండప్రాంత రిసార్టు ఉన్న బాండుంగ్‌నుంచి పశ్చిమజావాలోని డెపోక్‌కు తిరిగివెళుతోందని అధికారులు చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. పశ్చిమజావా పోలీసులు మాట్లాడుతూ బస్సు అదుపు తప్పి డౌన్‌హిల్ రోడ్డులో మరికొన్ని వాహనాలను ఢీకొట్టిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. అయితే బస్సు ప్రయాణాలకు ఎంతమాత్రం అనువుగా లేదని, బ్రేకులు పనిచేయడంలేదని గుర్తించారు. బస్సులో 61 మందిప్రయాణీకులున్నారు. తొమ్మిది మంది స్పాట్‌లోనే చనిపోగా మరో ఇద్దరు ఆసుపత్రిలో చనిపోయారు. మృతుల్లో ఎక్కువమంది విద్యార్థులే ఒక టీచరు, ఒక మోటారు సైక్లిస్టు కూడా ఉన్నారు. డజన్లకొద్దీ క్షతగాత్రులు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చేరారు. తీవ్రంగా గాయపడినవారిలో 18 మందికి శస్త్రచికిత్సలు జరిగాయని వెస్ట్‌జావా కమిషనర్ తెలిపారు. రోడ్లపై వెలుతురు లేకపోవడం, కొండప్రాంతాల్లోని రోడ్లు మరమ్మతులు లేకపోవడం ప్రమాదకర రోడ్ల స్థితిలో బస్సులు తరచూ ప్రమాదాలకు లోనవుతున్నాయి. మూడేళ్ల క్రితం ఒక బస్సు ప్రమాదం 29 మందిని పొట్టనపెట్టు కుంది. ఈ ప్రమాదం కేవలం బ్రేకులు ఫెయిల్ అవడం వల్లనే జరిగింది. అలాగే 2019లో మరో బస్సు ప్రమాదంలో 35 మంది చనిపోయారు. ఈప్రమాదంలో బస్సు 262 అడుగుల లోతైన లోయలోకి పడిపోయింది.

# దయనీయంగా మారిన రామన్‌పాడు జలాశయం

## సర్వసాధారణమైన తూములు షట్టర్ల మొరాయింపు

## ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు సాగు, తాగునీరు అందించలేని దుస్థితి

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** అవిభక్త మహబూబ్‌నగర్‌కు జలప్రదాయిని రామన్‌పాడు జలాశయం నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా సాగునీరు తాగునీరు అందించలేని దుస్థితి నెలకొన్నది. క్రస్ట్‌గేట్ల వద్ద నీటి లీకేజి కొనసాగుతుండటం రివాజుగా మారింది. గుబురుగా పెరిగిన చెట్లపొదలు ఆనకట్ట భద్రతపై అనిశ్చితి కలిగిస్తున్నది. రామన్‌పాడు ప్రధానకాలువలు, డిస్ట్రిబ్యూటరీల నిర్వహణ కూడా అంతంత మాత్రంగానే ఉంది. నీటి ఒత్తిడికి తట్టుకోలేక తూములు షట్టర్ల తరుచూగా మొరాయిస్తున్నట్లు ఆయకట్టు రైతులు ఆందోళనతో తెలిపారు. వనపర్తిజిల్లాలోని ఊకచెట్టువాగుపై 1972లో ఈ ప్రాజెక్టును నిర్మించారు. వాగులో ప్రవహించే వరద ఆధారంగా 1738 ఎకరాలు కుడికాలువ ద్వారా ఆత్మకూరు మండలంకు సాగునీరు అందుతుంది. అదేవిశంగా ఎడమకాలువ ద్వారా 3432 ఎకరాలు సాగునీరు అందుతుంది. మాదాపురం, కొత్తకోట,పెబ్బేరు మండలాల పరిధిలో 3432 ఎకరాలకు సాగునీరు అందే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. రామనపాడు ప్రాజెక్టును తరువాత కొంతకాలంకు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎమడ కాలువ, భీమా ఎత్తిపోతల పథకం సమాంతర కాల్వలకు దీనిన అనుసంధానం చేశారు. రామన్‌పాడులో నింపిన జూరాల నీటిని తాగునీటి అవసరాల కోసం జలాశయంలో నీటిని వినియోగిస్తారు. రామన్‌పాడు తాగునీటి స్థిరీకరణ చేయడానికి ఉద్దేశించినది ఒక వేళ రక్షిత మంచినీటి వ్యవస్థలకు నీటివనరులు నిండుకొంటే రామనపాడు జలాశయం ప్రత్యామ్నయంగా దిక్కు వుండేది. ఇంటి ప్రాధాన్యత ఉన్న రామన్‌పాడు జలాశయం రెండు క్రస్ట్‌గేట్లు పదేళ్ళుగా మరమ్మతుకు నోచుకోవడంలేదు. వేసవికాలంలో రబ్బర్‌సిల్స్ మార్చడం,లూబ్రికేషన్ చేసే పనులు సాధారణ ఎన్నికల కోలాహలంలో పడి ఎవరు శ్రద్ధతీసుకోవడంలేదని ఆయకట్టు లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు. జలాశయం కట్టపై ముళ్ళపొదలు పెరగడం విద్యుత్ దీపాలు కూడా పనిచేయడంలేదు. మదనాపురం నుంచి ఆత్మకూర్ వెళ్ళే మార్గం ఈ ముళ్ళపొదల కారణంగా ఇబ్బందిగా మారింది. 1972 రామన్‌పాడు ఆనకట్టనిర్మించగా ఆనాటి నుంచి లీకేజి అవడం సర్వసాధరంగామారింది. నీటిపారుదలశాఖ అధికారులు వేసవిలో విధిగా చేపట్టాల్సి కనీస నిర్వహణ చేపట్టడంలేదు దీనితో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆయకట్టు కాల్వలకు మరమ్మతు జరగడంలేదు కుడి ఎడమకాలువల తూముల షెట్టర్లుకూడా మరమ్మతు చేయక పోవడంతో నీటి వృధా ఎక్కువగా జరుగుతున్నది. జూరాల ప్రాజెక్టుతో అనుసంధానం చేశాక ఆ కాలువలు మోసుకెళ్ళే నీటిపరిమాణం సామర్థ్యం కూడా పెరిగినా 1972 నాటి సామర్థ్యంతో కూడిన కాలువలు కావడంతో తూముల షట్టర్లు ఒత్తిడికితట్టుకోలేక తరుచూ మొరాయిస్తున్నాయి ముళ్ళపొదలు కూడా ప్రవాహంకు అడ్డుగా ఏర్పాడుతున్నాయి. కుడివైపు కాలువ మూసి వేయడం వల్ల వాగు నుంచి ఇసుక కొట్టుకు వచ్చిపూడికపెరుగుతున్నది.

# పందికిడ్నీతో అవయవ మార్పిడి చేయించుకున్న రిచర్డ్ స్లేమాన్ మృతి



**మసాచుసెట్స్, మే 12:** ప్రపంచంలోనే మొట్ట మొదటిసారి అవయవ మార్పిడిలో భాగంగా పందికిడ్నీతో అవయవమార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని చరిత్ర సృష్టించిన 62 యేళ్ల రిచర్డ్ స్లేమాన్ మృతి చెందాడు. ఆయన స్వగృహంలో కన్నుమూసినట్లు కుటుంబసభ్యులు ప్రకటించారు. రెండునెలలక్రితం మసాచుసెట్స్ జనరల్ ఆసుపత్రి వైద్యులు స్లేమాన్‌కు జన్యుమార్పిడి చేసిన పంది కిడ్నీని విజయవంతంగా అమర్చారు. అదిసక్రమంగా పనిచేస్తుండటంతో రెండువారాల అనంతరం డిశ్చార్జిచేసారు. ఆ తర్వాత రెండు నెలల పాటు ఆతడికి ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదు. ఈనేపథ్యంలో రిచర్డ్ ఆకస్మికమరణానికి శస్త్రచికిత్సకు సంబంధం లేదని వైద్యులు తెలిపారు. రిచర్డుస్లేమాన్ మరణించడంపట్ల జనరల్ ట్రాన్స్‌ప్లాంట్ బృందం తీవ్ర విచారం వ్యక్తంచేస్తోంది. ఇటీవల ఆతడికిచేసిన అవయవ మార్పిడిమూలంగా ఆయన మృతిసంభవించలేదని పరీక్షల్లో తేలింది. అయితే ఆతడి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మసాచుసెట్స్‌లో నివసించే రిచర్డ్స్ మూత్రపిండాల వ్యాధితో బాధపడ్డారు. 2018లో ఒకచనిపోయిన వ్యక్తి కిడ్నీని అమర్చారు. అది విఫలం కావడంతో ఆతడికిజన్యుపరంగా మార్పిడిచేసిన పంది కిడ్నీని అమర్చాలనే ఆలోచన వైద్యులకు వచ్చింది. ఈ ప్రయోగానికి రిచర్డ్ ఆతడి కుటుంబసభ్యులు అంగీకరించడంతో మార్చినెలలో నాలుగు గంటలపాటు సర్జరీచేసి దాన్ని ఆతడికి అమర్చారు. అది చక్కగా పనిచేస్తోందని ఆయనకు డయాలసిస్ అవసరం లేదని వైద్యులు చెప్పారు. శస్త్రచికిత్స విజయవంతం కావడంతో డయాలసిస్‌నుంచి బయటపడి ఇంటికివెళ్లడం తన జీవితంలో మరిచిపోలేని క్షణమని ఆనాడు రిచర్డ్ సంతోషం వ్యక్తంచేసాడు. ఇంతలోనే ఆతడు మృతి చెందడం బాధాకరమని వైద్యులు పేర్కొన్నారు.

వార్త

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.

- ఆస్కార్‌వైల్డ్

# ఎన్నికల్లో పెద్దన్న జోక్యం?


దేశంలో జరుగుతున్న ఏడు విడతల సార్వత్రిక ఎన్నికలపై ఇప్పుడు ప్రపంచదేశాలన్నీ ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నాయి. ప్రస్తుతప్రధాని నరేంద్రమోడీ మరోసారి పాలన పగ్గాలు చేపడతారా అన్న అంశానికి సంబంధించే కొన్ని దేశాలు ఎంతో ఉత్కంఠతతో ఎన్నికలను గమనిస్తున్నాయి. ప్రపంచంలోని 14 దేశాలకు సంబంధించిన ప్రతినిధి బృందం భారత్‌లోని వివిధప్రాంతాలను కూడా పర్యటించి ఎన్నికల సరళిని పరిశీలించింది. ప్రజాస్వామ్య వ్యవస్థకు పుట్టినిల్లుగా ఉన్న భారత్‌లాంటి అతిపెద్ద దేశంలో 96 కోట్లమందికి పైగా ప్రజలు తమకు నచ్చినవారిని ఎన్నుకునేందుకు పోలింగ్‌లో పాల్గొంటున్నారు. దేశం మొత్తం ఎన్నికల కోలాహలంలో మునిగి ఉంటే ఇప్పుడు మరొక వార్త ఓటర్లను కలవరపాటుకు గురిచేసింది. భారత్ ఎన్ని కల్లో అమెరికా జోక్యం చేసుకుంటున్నదన్న రష్యా గూఢచార సంస్థ చేసిన ఆరోపణలు భారత్‌లో వెల్లువలా వ్యాపించాయి. వాస్తవానికి మన పొరుగుదేశం పాకిస్థాన్‌లో జరిగిన ఎన్నికల్లో కూడా అమెరికా జోక్యం ఉందని, తన పదవీచ్యుతి వెనుక పాశ్చాత్య దేశాల ప్రభావం ఉందని అమెరికా ప్రభుత్వ పరోక్ష మద్దతు వల్లనే పదవీచ్యుతి జరిగిందని అప్పటి ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ చేసిన ఆరోపణలు ఇప్పటికీ గుర్తుండే ఉంటాయి. మన అంతర్గత వ్యవహారాలు, ఎన్నికల్లో అమెరికా దురుద్దేశ్యంతో జోక్యం చేసుకుంటున్నదని రష్యా సంచలన ఆరోపణలుచేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూను అమెరికాలో చంపేందుకు భారతీయ పౌరులు కుట్రలు పన్నారని అమెరికా ఆరోపణలు చేసిందేకానీ నమ్మదగిన సాక్ష్యాలను వెల్లడించలేకపోయిందని కూడా రష్యా చేసిన ఆరోపణలు ఇప్పుడు భారత్ ఎన్నికలను ప్రభావితం చేస్తాయన్న భావన వ్యక్తంఅవుతోంది. ఇప్పటికే సగానికి పైగా నియోజకవర్గాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మిగిలి ఉన్న నియోజకవర్గాల్లో కూడా విడతల వారీగా జూన్ రెండో తేదీతో ఎన్నికలు పూర్తవుతాయి. ఈ ఎన్నికల్లో అమెరికా జోక్యం ఉందంటే ఎలా ఉంటుంది? ఎవరిని ఎన్నుకోవాలి? ఏ పార్టీకి ఎక్కువ నిధులు సమకూరుస్తుంది? ఎవరికైనా పరోక్ష మద్దతు ఇస్తున్నదా? లేక విపక్ష కూటమి ఎన్నిక కాకుండా తాను భారత్ ఎన్నికలను ప్రభావితం చేస్తుందా అన్నదే ఇప్పుడు సర్వత్రా జరుగుతున్న చర్చ. రష్యా, సౌదీ అరేబియా తరహా పాలనా విధానాలను దేశంలో అమలు చేయాలని మోడీ సర్కారు యోచన చేస్తోందని అమెరికా నివేదిక వెల్లడించిందని, రష్యా విదేశాంగ ప్రతినిధి బహిరంగంగానే వ్యాఖ్యలు చేసింది. భారత్‌తో సత్సంబంధాలు కోరుకుంటూనే అప్పుడప్పుడూ తన పెద్దన్న వైఖరిని అగ్రరాజ్యం వీడలేకపోతోంది. రష్యాచేస్తున్న ఆరోపణలను పరిగణనలోనికి తీసుకుంటే పొరుగుననే ఉన్న పాకిస్థాన్, అటుగా ఉన్న చైనా దేశాల జోక్యం ఉంటుందన్న అనుమానాలు కూడా పెరుగుతున్నాయి. దౌత్యపరంగానూ, ఆర్థికవాణిజ్య సంబంధాలపరంగా సజావుగానే సాగుతున్నా ఈ దేశాలు భారత్ ఎన్నికలను ప్రభావితం చేయాలన్న కుట్రలుచేస్తూనేఉంటాయన్నది జగమెరిగిన సత్యం. ఇప్పుడు కొత్తగా తనకు బద్ధ విరోధి అయిన అమెరికా భారత్‌ఎన్నికల్లో జోక్యంచేసుకుంటున్నదని రష్యా చేసిన ఆరోపణలు పరిగణనలోనికి తీసుకోవాల్సిన అవసరంకూడా ఎంతోఉంది. నిజానికి బైడెన్ పాలన ప్రారంభం నుంచి భారత్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తోంది. డెమొక్రాట్లపరంగా భారత్ అంటే ప్రేమాభిమానాలతోనే ఉన్నారు. అయితే దౌత్యపరంగానూ, రాజకీయంగా మాత్రంచూస్తే అమెరికా ఒక్కోసారి భారత్‌ను ఇరుకునపెట్టాలనే చూస్తోంది. వాటిలో ముఖ్యంగా ఇటీవల గురుపత్వంత్‌సింగ్ పన్నూను అంతం చేసేందుకు భారత నిఘాసంస్థ రా అధికారి మరోభారతీయుడితో కలిసి కుట్రలు చేసారని ఆరోపించింది. అయితే అందుకు నిర్దిష్టమైన ఆధారాలను మాత్రం వెల్లడించలేకపోయింది. భారత దేశ చరిత్ర, రాజకీయ పుట్టుపూర్వోత్తరాలపై అమెరికాకు ఎంత మాత్రం అవగాహన లేదనే చెప్పాలి. అందుకే తరచూ భారత్‌లో మతస్వేచ్ఛపై ఆరోపణలు గుప్పిస్తుంటుంది. అప్పట్లో బరాక్ ఒబామానుంచి, ట్రంప్ ఇప్పుడు బైడెన్ యంత్రాంగంకూడా మతస్వేచ్ఛపై అప్పుడప్పుడూ విమర్శలు చేస్తుండటం మనంచూస్తూనే ఉన్నాం. ఇప్పటికే విపక్ష కూటమి భారత్‌లో మతపరమైన రాజ్యంఏర్పాటుకుబిజెపి కృషిచేస్తోందని, అందుకోసమే మతస్వేచ్ఛను అణగ దొక్కుతోందని ఆరోపణలు చేస్తున్నసంగతి తెలిసిందే. అందుకు తగినట్లుగానే తరచూఅగ్రరాజ్యం చేస్తున్నఈ ఆరోపణలు ఇప్పుడు ఎన్నికల్లో కీలక అంశంగా మారుతున్నాయి. మత స్వేచ్ఛతోపాటు తరచూ మానవహక్కుల ఉల్లంఘనఅంశాలు కూడా ప్రస్తావనకు తెస్తుంది. తమ దేశంలో నల్ల జాతీయులపై కొనసాగుతున్న వివక్షను కట్టడిచేయలేని అగ్రరాజ్యం పొరుగుదేశాల మానవహక్కుల గురించి ప్రస్తావించడం విచిత్రంగా ఉంది. నిజానికి తమకు కొరకరాని కొయ్యగా ఉన్న దేశాల్లో అమెరికా చిచ్చుపెడుతుందన్నది కొట్టిపారేయలేం. తమకు అనుకూలంగా అణిగిమణిగిఉండే పాలక ప్రభుత్వాలను తీసుకువచ్చేందుకు నిధులు, విధులు బలగాలను సైతం అమెరికా అందచేస్తుంది. అయితేభారత్ పరంగా అమెరికా అంతటి సాహసానికి ఒడిగట్టలేదు. సరి కదా భారత్‌సైతం అందుకుససేమిరా అంగీకరించదు. దేశ సార్వభౌమత్వం, అంతర్గత వ్యవహారాల్లో విదేశీశక్తులజోక్యాన్ని మోడీప్రభుత్వం ముందునుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తూనే వచ్చింది. అలాంటిది ఎన్నికల్లో జోక్యం చేసుకుంటే ఇప్పుడు ఎన్డీయేకూటమి అధికారంలోకి వచ్చేవిధంగాఅమెరికా జోక్యంఉందా? పన్నూ సంఘటనను సాకుగా తీసుకుని భారత్‌పై ఆధిపత్యధోరణి ప్రదర్శించేందుకుఈతరహా ప్రయత్నాలకు ఒడిగడుతుందా అన్నది అంతుబట్టనిప్రశ్న.

నీ శత్రువు కన్నా, నీ నిర్లక్ష్యమే నీకు ఎక్కువగా కీడు చేస్తుంది.




బెర్నార్డ్ షా

మనం స్వీకరించే ఆనందం కన్నా మరొకరికి ఆనందం పంచడం వల్ల మనకు మరింత ఆనందం లభిస్తుంది.



షేక్స్పియర్

# ప్రజావాక్కు



### పెరుగుతున్న వైద్యం ఖర్చులు

దేశంలో నానాటికీ పెరుగుతున్న వైద్యం ఖర్చులపట్ల సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యం పేరిట జరిగే వ్యాపారానికి కళ్లెం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈనేపథ్యంలో ఆస్పత్రి ఫీజులు అందుబాటులో ఉండే విధంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిందిగా సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం శుభపరిణామం. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకంలో పేర్కొన్న ప్రామాణిక ఫీజులను అమలు చేసేందుకు తగు నియమ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం 14యేళ్ల క్రితం రూపొందించింది. వివిధ వైద్య చికిత్సలు, పద్ధతులు, ప్రక్రియలకు నిర్దిష్ట ఫీజులను నిర్ధారించాలని, ఫీజులను నిర్ణయించే ముందు ప్రజల జీవన ప్రమాణాలను, ఇతర స్థితిగతులను దృష్టిలో ఉంచుకోవాలని కేంద్రం అప్పట్లో ఈ నిబంధనలను రూపొందించడం జరిగింది. అయితే దేశంలోని కార్పొరేట్ ఆస్పత్రులేవీ ఈ నిబంధనలను పాటించడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వైద్యులపై దాడి

గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైద్యంలో నాణ్యత ఉన్న కె.జి.హెచ్ విశాఖపట్నంలో జరిగిన వైద్యులపై దాడి అనంతరం ప్రభుత్వంపోలీసుల నిరంతర రక్షణకు శాశ్వత క్యాంప్‌ను ఏర్పాటు చేస్తూ వైద్యులపై భౌతిక దాడికి చట్టపరంగా జరిగే పర్యవసానాలను హెచ్చరిస్తూ వివిధ శాఖలలో నోటీసునీ ఏర్పరిచారు. ఆర్.ఎం.ఓ నిఘాను పెంచారు. దీనిని ఎప్పటికీ కొనసాగించాలి.

-బొల్లోజు మేఘనాథామ్, విశాఖపట్నం

### రాష్ట్రాలపై ఆంక్షలు సరికాదు

రాష్ట్రాలపైనఆంక్షలు పెట్టడంవల్లనే పశ్చిమబెంగాల్, కర్ణాటక, కేరళ, ఢిల్లీ లాంటిరాష్ట్రాలతో ఒక తగవులాట లాంటి పరిస్థితి గోచరించింది. ఇది రాష్ట్రాలు, కేంద్రం మధ్య ఒక గందరగోళ పరిస్థితి ఫామ్ అయ్యేలా చేస్తుంది. కేంద్రం తెచ్చిన విద్యుత్ సంస్కరణలతో చేరితో రుణసదుపాయం 0.5 శాతం పెంచుతామనడం రాష్ట్రాల గొంతుకపైన కత్తి వేలాడదీయడమే. అంత మాత్రమే కాదు రాష్ట్రాల మధ్య నది సమస్యలు తీర్చవలసిన ప్రభుత్వం అసలు నదులు అన్నితమఆధీనంలోకితీసుకుంటామనిచెప్పడం విడ్డూరం.

-భారత అవినాష్, జనగామ

### తగు చర్యలు తీసుకోవాలి

పురాణాల్లో సతీ అనసూయ, సావిత్రి సక్కుబాయి, సమాజంలో సరోజినీదేవి, ఇందిరాగాంధీ వంటి వారెందరో జాతికి దిశానిర్దేశం చేసిన మహిళామణులు. అటువంటి మహోన్నతులు పుట్టిన నేలపై రాజకీయాల్లో, ఉద్యోగాల్లో, బస్సుల్లో ప్రభుత్వాలు వీరికి ప్రత్యేక స్థానాలు ఏర్పరిచాయి. ఇటీవల టెలివిజన్లో ప్రచారం అవుతున్న సీరియల్స్‌లో సంఘవిద్రోహశక్తులుగా, కుటుంబాలను విచ్ఛిన్నం, అరాచకాలకు మూల బిందువులుగా చూపడంఎంతవరకు సబబు? భావితరాలకు ఏవిధమైన సందేశం ఇస్తున్నామో తీసే నిర్మాతలు, ప్రసారం చేసే ఛానళ్ల, ప్రాయోజిత సంస్థలు, పునరాలోచించుకోవాలి. ఇప్పటికే అనేక మందిమహిళలు, అత్తమామలు, ఆడపడుచులపై పోలీసు స్టేషన్, న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంఘటనలు కోకొల్లలు.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### అనుమతిలేని లేఅవుట్లు

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల పరిధిలో అనుమతిలేని లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. రియల్‌ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతున్న ప్రాంతాల్లో లే అవుట్లు లెక్కకు మిక్కిలి ఏర్పాటు చేస్తున్నారు. డిటిసిపి అనుమతికి చేసుకున్న దరఖాస్తును చూపుతూ ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారు అనే విమర్శలు వస్తూ ఉన్నాయి. అనుమతి లేకుండా ప్లాట్లు విక్రయిస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించకపోయినా చిన్న చిన్న కుంటలు, గ్రామాలను కలిపే బాటలను ఆక్రమిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తూ ఉన్నాయి. అనేక జిల్లాల్లో వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో దాదాపు వేల ఎకరాల్లో లే అవుట్లు ఏర్పాటుచేశారు. వీటిలో అనుమతి లేనివే అధికంగా ఉన్నాయని చెబుతూ ఉన్నారు. ప్రభుత్వం ఈ అనుమతులు లేని వెంచర్ల మీద చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఇవిఎంల తనిఖీ అవసరం

ఓటు వేయడం పౌరుల కనీసకర్తవ్యం అంటూ ప్రకటనల జోరుతో ఎన్నికల కమిషన్ ఊదరగొట్టడం చెప్పుకోవడానికి బాగానే ఉంది. యాంత్రిక లోపాల వలన ఇవిఎంలలో కొన్ని పనిచేయక పోవడం, ఒక గుర్తుకుఓటు వేస్తే రశీదుయం త్రంలో మరొక గుర్తు ప్రత్యక్షం కావడం, దీంతో పోలింగ్ ఆలస్యం కావడం ఓట్లు గల్లంతు జరగడం కోకొల్లలు. ఓటర్లకు ఇబ్బంది కలిగించకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దే.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# గెలుపు ఎవరికైనా అంత తేలికేం కాదు!

**తెలంగాణతోపాటు ఎన్డీయేలో చేరిన టిడిపి, జనసేన కూటమి ఏపిలో పాగా వేయాలనే గట్టిపట్టును ప్రదర్శిస్తున్న ఈ తరుణంలో భారతదేశంలో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. జూన్ 4 భారత దేశపు రాజకీయ భవితవ్యం తేలబోతున్నది. బలహీనంగా మొదట్లో కనపడ్డ ఇండియా కూటమి సమస్థాయిలో పోరాడుతున్నదా అన్న అనుమానాన్ని ఇప్పటివరకూ జరిగిన ఎన్నికలలో రాజకీయ పండితులకు కలిగిస్తున్న మాట నిజం. హ్యాట్రిక్ మోడీ తప్పక సాధిస్తాడని, అవి 300 లేక 400లా లేక గెలుపు సాధించే సీట్లతో ప్రధానమంత్రిగా మరోసారి భారత దేశాన్ని ఏలబోతున్నారని ఇప్పటి పరిస్థితులలో చెప్పే అవకాశమే ఎక్కువగా ఉంది. క్రికెట్‌లోనూ, రాజకీయాలలోనూ ఊహలకందని ఫలితాలు రావటం సహజమే కదా!**



రావులపాటి సీతారాంరావు

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రెండు, మూడు అంశాలు ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆ విషయాల చర్చ ఎంతవరకు సమంజసం అన్నది ప్రక్కన పెడితే, రాజకీయ పార్టీలు, తెగేదాకా ప్రజలను ఎన్నికల సందర్భంగా తమవైపు తిప్పుకోటానికి సమస్యలను లాగుతాయన్నది స్పష్ట పర్చడానికి ఈ విషయాల ప్రస్తావన చేయాల్సి వస్తున్నది. రాహుల్‌గాంధీ, రాయ్‌బారెలీ నియోజకవర్గంలోపోటీకి దిగటాన్ని కొన్ని మీడియా సంస్థలూ, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే తప్పుపట్టడానికి శతవిధాలా ప్రయత్నించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో కొన్ని దశాబ్దాల వరకూ కాంగ్రెస్ పార్టీ ఎదురులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించి, బలమైన నెహ్రూ, ఇందిరాగాంధీ సంతతి వారు క్రమేపీ కనుమరుగవటంతో ఈ మధ్యకాలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పార్టీపరంగా పేలవమైన ప్రదర్శన ఇచ్చింది. అయితే కొన్ని ప్రతిపక్షాలు ఇండియా కూటమిగా ఏర్పడి 2024 ఎన్నికలలో బిజెపినీ, ఎన్డీయేను ఎదుర్కోటానికి దీటుగా పోరాడటానికి సిద్ధమవటంతో, విమర్శల బాణాలకు ఎన్డీయే పదునుపెట్టి కాంగ్రెసు నాయకులను మానసికంగా ఇరుకునపెట్టే ప్రయత్నంలో పడింది. రాహుల్ గాంధీ ఓడిపోయిన అమేథీని ఈసారి పోటీచేయడానికి ఎందుకు ఎన్నుకోలేదు? అని అడగటం స్మృతిఇరానీ, గెలిచిన అభ్యర్థి, కేంద్ర మంత్రి తనను చూసీ ఎన్నికల గోదాలో అక్కడ నిలబడకుండా రాయ్‌బరేలీ పారిపోయాడని ఎద్దేవా మీడియా సాక్షిగా చేయడం కరెక్టుకాదేమో! గుజరాత్‌లో పోటీ చేయకుండా అయోధ్యలో మోడీ కంటెస్టు చేయటాన్ని ఏదో కారణంగా చెప్పి ప్రతిపక్షాలు విమర్శించిన జాడలేదే? కేరళ రాష్ట్రంలో తనకు అనుకూలమైన స్థానాన్ని ఎన్నుకొని రాహుల్ పోటీ చేస్తున్నారని, అమేథీలో ఓడిపోయిన తర్వాత రాయ్‌బరేలీలో సోనియా గాంధీ వరుస విజయాల కారణంగా దాన్ని ఎంపిక చేసుకొని పోటీకి, అదీ వయనాడ్‌లో ఎన్నిక తతంగం ముగిసిన తర్వాత దిగుతున్నారని బలహీనమైన విమర్శలు సంధించడం, అధికార పార్టీ స్థాయికి తగదేమో! ప్రజాస్వామ్యంలో లోక్‌సభ అభ్యర్థిగా ఈ సువిశాలమైన దేశంలో ఎవరైనా, ఎన్నికల నియమావళి ప్రకారం అర్హత వుంటే ఎక్కడి నుంచైనా పోటీకి దిగవచ్చు. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక దిగుతే బాగుండేదని ఉచిత సలహాలు ఎవరిచ్చినా, ఎబ్బెట్టుగానే ఉంటుంది. ఇంకా నయం రాహుల్ కాకుండా ఈ రెండు స్థానాల్లో ప్రియాంకాగాంధీ, ఆమె భర్త (నిజానికి అతడు పోటీకి దిగుతానన్న కోరికను బహిర్గతం చేశాడు కూడా) రాబర్ట్ వాద్రా పోటీకి దిగుతే బాగుండేదని కొందరు అభిప్రాయపడటం కూడా అసమంజసమే! రాబర్ట్ వాద్రాకు టికెట్ ఇవ్వకపోవటాన్ని కాంగ్రెస్ పార్టీ దూరదృష్టితో రాజకీయంగా తీసుకున్న నిర్ణయంగా భావించాలి. అదేవిధంగా ప్రియాంకా గాంధీ స్టార్ కాంపేయనర్‌గా కాంగ్రెసు పార్టీకి ఉండటం కోసం పోటీలో లేదని కాంగ్రెసు వారు చెప్పటాన్ని ఎవరూ తప్పుపట్టాల్సిన అవసరం లేదు. హిందీ బెల్ట్ నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తేనే ఏదో తెలియని అర్హత వస్తుందని భావించడం కూడా హేతుబద్ధంగా లేదు. రాహుల్ గాంధీ రాజకీయాలను అమితంగా ఇష్టపడుతూ పోటీలో ఉంటున్నారని, కాంగ్రెస్ వారు కూడా ఆయన రాజకీయాల్లోకి వచ్చిన రోజుల్లో చెప్పలేకపోయారు. మొదటి నుంచీ ఇష్టంలేని పెళ్లికొడుకుగా విమర్శించబడ్డ రాహుల్ క్రమేపీ రాజకీయాలను సొంతం చేసుకుంటూ మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలనే కాంక్షను పెంచుకుంటూ ఈ మధ్యకాలంలో ముఖ్యంగా 2024 ఎన్నికల సందర్భంగా ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఎవరు ఏ కారణం వెతికినా, కాంగ్రెసు పార్టీ వారసత్వ నాయకత్వాన్ని వదులుకొని, బలమైన నాయకుడైన మోడీని ఎదుర్కొనటానికి



సిద్ధంగా లేదు. రాజీవ్ దుర్మరణం పాలైనప్పుడు కొందరు అనుభవజ్ఞులైన నాయకులు పివి, ప్రణబ్‌ముఖర్జీ లాంటివారు పార్టీకి అందుబాటులో ఉన్నారు. పివిని రాజీవ్‌కు రాజకీయ వారసుడిగా కాంగ్రెసు నిలబెట్టి అయిదేళ్లపాటు మైనార్టీ గవర్నమెంటును నడిపి పివి దక్షతవల్ల భారతదేశాన్ని ఆర్థిక ఒడిదుడుకులలోంచి బయటకులాగిన మాట ప్రతిపక్షాలు ముఖ్యంగా బజెపి ఒప్పుకోవటం వల్లనే పివిని 'భారతరత్న'తో ఈ మధ్యనే సత్కరించడం జరిగింది. కొన్ని సంవత్సరాలు దేవెగౌడ, గుజ్రాల్ లాంటి వారు నామమాత్రంగా ప్రధానమంత్రులుగా ఉన్నారు. బిజెపి నుంచి వాజ్‌పేయి ప్రధానమంత్రిగా 2004వరకు కొన్ని సంవత్సరాలు చెప్పుకోదగ్గ పాలనను అందించటమేకాకుండా అన్ని రాజకీయ పార్టీలను సమదృష్టితో పారదర్శకంగా పాలన సాగించి మంచి పేరుతో పదవిని ఎన్నికలలో బిజెపి ఓడిన తర్వాత కోల్పోయారు. 2004 నుంచి సోనియాగాంధీ నేతృత్వంలో 2004వరకు మన్మోహన్‌సింగ్ ప్రధాన మంత్రిగా కేంద్రంలో కాంగ్రెసు పాలన సాగించింది. అటు తర్వాత మోడీ ప్రధాన మంత్రిగా గణనీయంగాపేరును సంపాదించుకోవటమే కాకుండా ప్రతిపక్షాల పట్ల సాంప్రదాయ పద్ధతులను వదిలేసి తనదైన శైలితో వ్యతిరేకించే పార్టీలను సామదానభేద దండోపాయాలతో విభజించి మంచిపట్టును అధికార యంత్రాంగంపై, పార్టీపై సాధించటమే కాకుండా సిబిఐ, ఇడి లాంటి సంస్థలను సమయానుకూలంగా అవినీతి నిర్మూలన పేరుతో వినియోగించుకున్నారనే ప్రతిపక్షాల విమర్శలను కూడా ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో హిందీ రాష్ట్రాలలో దక్షిణాది పట్టు సడలుతున్నదా, అన్న శంకతో అయోధ్యలోని బాలరాముని దేవాలయ ప్రతిష్టాపనతోపాటు ప్రతిపక్షాలలోని బలమైన నాయకులను కటకటాల వెనుక అనేక కేసుల ద్వారా ఉంచటంలో పైచేయి సాధించారు. అంతేగాదు 400 సీట్లకుపైగా ఎన్డీయే లోక్‌సభ ఎన్నికలలో సాధిస్తుందనే నినాదంతో బిజెపినీ స్నేహపక్షాలను ఉత్సాహపరుస్తూ సానుకూలవైఖరిని ప్రజలలో, ఓటర్లలో కలిగించుకోగలిగారు. వచ్చే ప్రభుత్వం బిజెపి సారథ్యంలోనే ఉంటుందనే విషయంలో ఎవరికీ అనుమానం లేదుకానీ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ఆశ్చర్యకరంగా కాంగ్రెసు ప్రభుత్వాలు అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏర్పడటం క్రమేపీ రాహుల్‌గాంధీ పార్టీపై పట్టు సాధిస్తున్నారనే వార్తలతోపాటు మమతాబెనర్జీ, కమ్యూనిస్టు నాయకులు స్టాలిన్, లాలూప్రసాద్ లాంటి వారి చేయూతతో బిజెపిని గట్టిగా సార్వత్రిక ఎన్నికలలో ఎదురించడానికి సిద్ధమయ్యారనే ప్రచారం వల్ల కాస్త కలవరపాటు ప్రస్తుత అధికార పార్టీకి కలిగిన మాట వాస్తవం. అందుకనే రాహుల్‌గాంధీని చిన్నచూపు చూసేప్రయత్నంలో పడిందేమో అన్న అనుమానం విశ్లేషకులలో బలపడుతున్నది. ఏదిఏమైతేనేం ప్రతిపక్ష కూటమి, బిజెపి గెలవటం అంత తేలిక కాదు అన్న అభిప్రాయాన్ని కలిగించటం ప్రజాస్వామ్యంలో ఆహ్వానించదగ్గ పరిణామమే. మొత్తానికి 2024 సార్వత్రిక ఎన్నికలు జూన్ 1న సమాప్తమవుతాయి. జూన్ 4 నాడు గెలిచేవారి, ఓడేవారి భవితవ్యం బయటపడుతుంది. అంచెలంచెలుగా జరుగుతున్న ఈఎన్నికల ఓటింగ్‌శాతం 2019తో పోల్చుకుంటేతగ్గింది. బహుశా తీవ్రమైన ఎండలప్రభావం వల్లనో లేక, ఉత్సాహలేమి (ఓటర్లలో)వల్లన ఓటర్లు అనుకున్నట్లు ఓటింగ్ హక్కును హెచ్చుగా వినియోగించుకున్నట్లు లేదు. అయితే బిజెపికి రేవంత్‌రెడ్డి బలంగా జనబాహుళ్యంలోకి తీసుకొనిపోయిన రిజర్వేషన్ల అంశం తీవ్రమైన సమస్యగా మారినమాట నిజం. మూడవసారి బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, ఒబిసి రిజర్వేషన్లు రద్దుచేస్తారన్న కాంగ్రెసు వాదన బలాన్ని క్రమంగా దేశమంతటా పుంజుకొనే విధంగా ఎన్నికలలో అదే ప్రాథమిక విమర్శగా విపక్షాలు ముఖ్యంగా కాంగ్రెసు వినియోగించుకోవటం జరుగుతున్నది. రేవంత్‌రెడ్డి తెలంగాణలో ఎక్కువసీట్లు లోక్‌సభ ఎన్నికలలో గెలిచేందుకు గట్టి పోరాటాన్నే చేస్తున్నారు. కెసిఆర్ కూడా తనవంతు ప్రయత్నాలలో వెనుకడుగు వేయడం లేదు. తెలంగాణలో బిజెపి ఈసారి ఎక్కువసీట్లు సాధించాలనే మోడీని అమిత్ షాతో పాటు రాజకీయ యుద్ధవీరులను ఎంతో మందిని రంగంలోకి దింపింది. తెలంగాణతోపాటు ఎన్డీయేలో చేరిన టిడిపి, జనసేన కూటమి ఏపిలో పాగా వేయాలనే గట్టిపట్టును ప్రదర్శిస్తున్న ఈ తరుణంలో భారతదేశంలో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. జూన్ 4 భారతదేశపు రాజకీయ భవితవ్యం తేలబోతున్నది. బలహీనంగా మొదట్లో కనపడ్డ ఇండియా కూటమి సమస్థాయిలో పోరాడుతున్నదా అన్న అనుమానాన్ని ఇప్పటివరకూ జరిగిన ఎన్నికలలో రాజకీయ పండితులకు కలిగిస్తున్న మాట నిజం. హ్యాట్రిక్ మోడీ తప్పక సాధిస్తాడని, అవి 300 లేక 400లా లేక గెలుపు సాధించే సీట్లతో ప్రధానమంత్రిగా మరోసారి భారత దేశాన్ని ఏలబోతున్నారని ఇప్పటి పరిస్థితులలో చెప్పే అవకాశమే ఎక్కువగా ఉంది. క్రికెట్‌లోనూ, రాజకీయాలలోనూ ఊహలకందని ఫలితాలు రావటం సహజమే కదా! ●

# వృద్ధాశ్రమాలు పెరగడానికి కారకులెవరు?

మోటె చిరంజీవి

వృద్ధాశ్రమాలు పెరగడానికి కారణం కొంత మంది తల్లిదండ్రులు తమ ముసలి తల్లిదండ్రులకు సేవ చేయడం ఇష్టం లేక కొంతమంది, మరికొందరు సమయం సరిపోక, వృద్ధ తల్లిదండ్రులను ఆశ్రమాలలో చేరుస్తున్నారు. అక్కడ చెల్లింపుల ఆధారంగా సేవకులు పేషెంట్లను చూసుకుంటారు. వృద్ధాశ్రమాల సంఖ్య పెరగడానికి మొదటి ప్రధాన కారణం మారుతున్న ప్రజల జీవనశైలి. పూర్వం కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలుగా ఉండేవి. అక్కడ పెద్దలను గౌరవించేవారు. వారి పిల్లలు, మనుమలు చూసుకునేవారు. పిల్లలు మంచి ఉద్యోగవకాశాల కోసం తల్లిదండ్రులకు దూరమవుతారు. దీంతో వృద్ధులు ఒంటరిగా నిర్లక్ష్యానికి గురవుతున్నారు. దీనికి తోడు చాలా మంది యువతీయువకులు ఉద్యోగాల కోసం తల్లిదండ్రులను ఒంటరిగా వదిలేసి విదేశాలకు వలస వెళ్లవలసి వస్తున్న పరిస్థితి. దీని ఫలితంగా వృద్ధులకు సంరక్షణ లభించే నర్సింగ్ హోమ్‌లు పెరిగాయి. పిల్లలు, ఉద్యోగం కోసం లేదా చదువు కోసం వలసలు వెళ్లడం వల్ల సాంప్రదాయ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై వృద్ధులను ఒంటరిగా చేస్తోంది. స్వార్థ కారణాల కోసం పిల్లలు తమపెద్దలను విడిచిపెట్టడం కూడా నిత్యం కనిపిస్తుంది. వృద్ధులలో పెరుగుతున్న దీర్ఘకాలిక వ్యాధుల కేసులు కూడా వృద్ధాశ్రమాల పెరుగుదలను పెంచుతాయని భావిస్తున్నారు. పెద్దలు ఇంటిపని చేసుకోలేరు. వారి అవసరాల కోసం సంపాదించుకోలేరు. కాబట్టి వారు తరచుగా బాధ్యతగా పరిగణించబడతారు. తత్ఫలితంగా వారు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. చివరికి కొన్ని దారుణమైన సందర్భాల్లో ఆస్తుల కోసం డబ్బుల కోసం కొంతమంది వ్యక్తులు తల్లిదండ్రులను చంపడానికి కూడా వెనుకాడటంలేదు. కొన్ని కుటుంబాలలో ఇతరుల మాటలు విని కూడా తల్లిదండ్రులను వారి నుండి దూరం చేసుకుంటున్నారు. డబ్బు ప్రధాన కారకంగా మారినందున ఇది వెనుకబడిన వర్గాలలో ఎక్కువగా కనిపిస్తుంది. 2021లో భారతదేశంలో దాదాపు 138 మిలియన్ల మంది వృద్ధులున్నారు. 2031లో దాదాపు 56 మిలియన్ల మంది వృద్ధులు పెరుగుతారని అంచనా. లాంగిట్యూడినల్ ఏజింగ్ సర్వేఆఫ్ ఇండియా 2020 ఆధారంగా భారతదేశంలో నిరాశ్రయులైన వృద్ధులు కొన్ని మిలియన్ల సంఖ్యలో ఉన్నారు. ప్రస్తుతం భారతదేశంలో 728 వృద్ధాశ్రమాలున్నాయి. భారత దేశంలోని వృద్ధాశ్రమాలు ప్రభుత్వ, ప్రైవేట్ గృహాలు కావచ్చు. వారు భారతదేశంలో వివిధ వృద్ధాప్య సేవలను అందిస్తారు. వీటిలో ఇంటిలో సంరక్షణ, వయోజన సంరక్షణ, ధర్మశాలసంరక్షణ, పాలియేటివ్ కేర్, సహాయ జీవనం, నర్సింగ్‌హోమ్‌లు ఉన్నాయి. ఈ సేవలుకూడా వారి అవసరాల ఆధారంగా ఉన్నాయి. కొన్ని వృద్ధాశ్రమాలలో సేవాపరంగా వారికి సాయం చేసేటువంటి స్వచ్ఛంద సంస్థలాగా పనిచేస్తే, మరికొన్ని వృద్ధాశ్రమాలు నెలకుకొన్ని డబ్బులు తీసుకునివారికి సేవలుచేస్తున్నారు. చేతకాని వయసులో పెంచినటువంటి పిల్లలు అందుబాటులో లేకపోవడంవల్ల ఈదుస్థితి దాపురించిందని వాపోతున్నారు వృద్ధులు. మన జీవితంలో వృద్ధులను ఆస్తులుగా పరిగణించాలి. వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించాలి. సీనియర్ సిటిజన్ల సేవకోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నసంస్థలకు మద్దతు ఇవ్వాలి. వ్యక్తుల వయస్సు పెరిగేకొద్దీ, రోజువారీ కార్యకలా పాలలో వారికి మరింత శ్రద్ధ, సహాయం అవసరం కావచ్చు. ఏదిఏమైనా మనకునడక నేర్పినటువంటి తల్లిదండ్రులు వారు నడవలేనటువంటి స్థితిలో ఉన్నప్పుడు వారికి బాసటగా నిలవాలి. వారు లేనిదే మనకు జీవితం లేదనే ఉద్దేశంతో మాత్రమే బతకాలి. ప్రాణమిచ్చిన ప్రాణదాతలు కాబట్టి ప్రాణం ఉన్నంత వరకు నేటి సమాజంలోని ప్రతి ఒక్కరు వారి తల్లిదండ్రులకు సేవ చేసే భ్యాగం పొందాలి. ●

# ఇండియా కూటమి మరింత బలపడాలి!

డా.యం.సురేష్‌బాబు

మణిపూర్ మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారం చేసిన బిజెపి ప్రభుత్వం, దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టిన క్రీడాకారులపై బిజెపి ఎంపీ లైంగిక వేధింపులు గురిచేస్తే పట్టించుకోలేని కేంద్రప్రభుత్వం, హత్రాస్, ఉన్నవ్, లఖింపూర్ ఖేరీలో కేంద్రమంత్రి అజేయ్ మిశ్రా రైతుల మీదకు వాహనాలు నడిపి క్రూరంగా హత్యచేసి మూడేళ్లు గడుస్తున్నా పట్టించుకోలేని ప్రభుత్వం. ఈసారి నాలుగువందల సీట్లు కావాలని ఉవ్విళ్లూరుతున్నారు. నాలుగు వందల సీట్లేమో కానీ నాలుగువందల రేపులు చేసిన ప్రజ్వల్ రేవణ్ణ గ్యారంటీ ఇస్తున్నారు. ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజల బ్రతుకులు చిన్నాభిన్నమైపోయాయి. క్లిష్టపరిస్థితుల్లో దేశ ప్రజల భద్రతకు భరోసా లేకుండా పోయింది. నిరుద్యోగం, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం, రాజకీయ నాయకులపై ఇడి, సీబీఐ కేసులు పెట్టడం, ఉపాధి అవకాశాలు నీరు గార్చడం, కవులు కళాకారులు మేధావులపై దేశద్రోహ కేసులు బనాయించడం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, విద్య, వైద్యం వ్యవసాయం నైతికత మానవ విలువలు మహిళా సాధికారిత దళితలు, మైనార్టీలు అన్ని రంగాలు పతనావస్థకు చేరాయి. ఇలాంటి సందర్భంలో దేశంలో ఏక ధృవసామాజిక పోకడ, దేశంలో నెలకొన్న ఆర్థిక అసమాతలు, విద్వేషాలను రూపుమాపేందుకు దేశ ప్రజలు నడుం బిగించాలి. కులమతాలకతీతంగా దేశ ప్రజానీకం భారత్ జోడోయాత్ర, న్యాయ యాత్రలో కదం తొక్కారు. అన్ని సామాజిక, రాజకీయ శక్తులు, సార్వత్రిక ఎన్నికల్లో, బిజెపి అధికారంలో రాకుండా నిరోధించడానికి తీవ్రంగా కృషి చేయాలి. భారతదేశాన్ని ఒక మతతత్వ రాజ్యంగా మార్చే ఎజెండాను తిప్పి కొట్టేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులు చర్యలు తీసుకోవాలి. ఫాసిజం, నియంతృత్వం మధ్య గుణాత్మక వ్యత్యాసం మసకబారుతోంది. ఫాసిజం కూడా నియంతృత్వమే, కానీ ప్రతి నియంతృత్వం ఫాసిజం కాదు. సమాజంలో ఒకటి లేదా కొన్ని విభాగాలను (మైనారిటీ వర్గాలు) 'ఇతరులు'గా ప్రదర్శిస్తుంది. ఇది మైనారిటీలను 'మెజారిటీ ప్రజలకు' శత్రువులుగా చిత్రీకరిస్తుంది. ఇది దేశ అభివృద్ధికి అవరోధాలుగా, దేశ భద్రతకు ముప్పుగా చూపుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనారిటీలకు వ్యతిరేకంగా మెజారిటీ వర్గాలను ప్రేరేపించలేదు. రాజ్యహింస సర్వసాధారణమైపోయింది. బిజెపి ,ఇతర పార్టీ పాలనలో ఉన్న అన్ని ప్రభుత్వాలు ప్రజల, రాజకీయ ప్రతిపక్షాల ప్రాథమిక హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయి. అయితే, బిజెపి తప్ప మరే పార్టీకూడా ఒక మతానికి చెందిన వారిని మరోమతానికి చెందిన వారిపై రెచ్చగొట్టడం లేదు. బిజెపి తప్ప మరెవ్వరూ సమాజంలో ఒక వర్గాన్ని 'ఇతరులు' బయటి వ్యక్తులుగా ప్రదర్శించరు. ప్రజలు శ్రమ లేకుండా తమ హక్కులను పొందలేరు. ప్రజలు తమసొంత పోరాటాల ద్వారా తమ హక్కులను సాధించుకోవాలి. నేడు, అన్ని రాజకీయ నిర్మాణాలు నియంతృత్వ పాలనను పాటిస్తున్నాయి. ప్రజలు కొంతకాలంగా నియంతృత్వ పాలనతో జీవిస్తున్నారు. కానీ ఇప్పుడు మన ముందు జడలు విప్పిన ఫాసిజం, గుణాత్మకంగా భిన్నమైన పాలన, దాని బీజాలు వంద సంవత్సరాల క్రితం నాటబడ్డాయి. కార్పొరేట్ క్యాపిటల్ లూటీ ఎజెండాను ముందుకు నెట్టడం ద్వారామాత్రమే సంఘ్ పరివార్ శక్తులు తమ 'హిందూ రాష్ట్ర' ఎజెండాకు మద్దతు పొందగలవు. అందుకే, తమ హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు, కార్పొరేట్ల సాధారణ ప్రయోజనాలను పరిరక్షిస్తున్నారు. మరీ ముఖ్యంగా ఎంపిక చేసినకొన్ని కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వారు ఎంచుకున్న కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం చూపుతున్న పక్షపాతం అన్ని పరిమితులను అధికమించింది. సంఘ్ పరివార్ మతోన్మాద కార్యకాలాపాలు కార్పొరేట్ దోపిడిని పెంచి పోషిస్తూ వాస్తవ సమస్యలనుండి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయన్నది నిజం. అయితే, అంతకు మించి ఇలాంటి కార్యకలాపాలు దేశాన్ని మతతత్వ రాజ్యం వైపు నడిపిస్తున్నాయి. కొందరు సంఘ్ పరివార్ చర్యలను 'అసలు సమస్యల నుండి పరధ్యానంగా మాత్రమే కొట్టిపారేశారు. ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి. అయితే వారు హిందూ రాష్ట్రం అంతిమ లక్ష్యంగా బాటలు వేయడానికి నిర్దేశించబడ్డారని అర్థం చేసుకోవాలి. భారతీయ ప్రజలు ఇంకా మతోన్మాదులుగా మారలేదు. అందుకే చాలా రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి ఓడిపోయింది. బెంగాల్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో బిజెపి వరుసగా ఓడిపోయింది. మీడియా పాత్ర నిష్పక్షపాతంగా ఉంటే వారు మరిన్ని పరాజయాలను ఎదుర్కొనేవారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బిజెపి, దాని మిత్రపక్షాలు అధికారంలోకి రాకుండా నిరోధించడానికి వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక, ప్రతిపక్ష శక్తులు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. అవకాశవాద పార్టీలను, మతతత్వ పార్టీలను ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలో మనువాద మతోన్మాద ఫాసిస్ట్ ధోరణి పేట్రేగిపోతున్నది. హిందుతత్వ కార్డును ముందుకు తీసుకెళ్లడం మతోన్మాద శక్తులు సఫలీకృతం అయ్యారు. మత సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం ప్రతి మనిషి జీవన విధానం కావాలని ప్రజలు గ్రహించినపుడే పరిస్థితి మారుతుంది. మత విద్వేషాలను ప్రేరేపించే విధానాలు దేశ సార్వభౌమత్వానికి ప్రమాదమని ప్రజలు గ్రహించాలి. మెరుగైన సమాజానికి మూల స్తంభాలైన విద్య, వైద్యం వ్యవసాయం, పర్యావరణం, సాధికారత, విలువలు, సామాజిక సమగ్రతను ప్రజలు విస్మరించి కేవలం మతం పట్టుకుని వేలాడితే పెను ప్రమాదం అని గ్రహించాలి. ఇండియా కూటమిలోని పార్టీలకు కాంగ్రెస్ పెద్దన్న పాత్ర పోషించాలి. విభేదాలు పక్కన పెట్టాలి. ఇండియా కూటమి బలపడాలి. అవకాశవాద మతోన్మాద పార్టీల పీచమణచాలి. ఢిల్లీ, వెస్ట్ బెంగాల్, పంజాబ్‌లో అలాగే ఇతరచోట్ల బిజెపి బలపడకుండా చూడాల్సి బాధ్యత లౌకిక ప్రజాతంత్ర వాదులది. సమాన విద్యావకాశాలు లేని విద్యా విధానం, ఉపాధి లేని ప్రజలు, దార్శనికత లేని నాయకులు, చిత్తశుద్ధిలేని అధికారులు, సామాజిక సమగ్రత లేని సమాజం పోవాలంటే ఇండియా కూటమి గెలవాలి. మతసామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం ప్రతిమనిషి జీవన విధానం కావాలని ప్రజలు గ్రహించాలి. ●

## సందేశ్‌ఖాలీ బాధితులకు
# టిఎంసి గూండాల బెదరింపులు



**కోల్‌కత్తా, మే 12:** బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ బాధితులను తృణమూల్‌కాంగ్రెస్ గూండాలు బెదిరిస్తున్నారని, పార్టీ నాయకులపై వారిచ్చిన లైంగిక వేదింపుల ఫిర్యాదులను వెనక్కితీసుకోవాలని డిమాండ్‌చేస్తున్నారని ప్రధానిమోడీ ఆరోపించారు. బారక్‌పోర్‌లో బిజెపి అభ్యర్థి అర్జున్‌సింగ్‌కు మద్దతుగా ప్రధాని ప్రచారంనిర్వహించారు. దేశం మొత్తం సందేశ్‌ఖాలీలో ఏం జరిగిందో, జరుగుతున్నదో చూస్తోందని అన్నారు. టిఎంసి స్థానిక పోలీసుల సాయంతో నిందితుడిని రక్షించేందుకు యత్నించిందని టిఎంసి ఇపుడు కొత్తగేమ్ మొదలుపెట్టిందని, వారి గూండాలు మూకదాడులకు పాల్పడుతూ మహిళలను బెదిరిస్తున్నారని మోడీ ఆరోపించారు. వారి బాస్ కుట్రదారుడు షేక్ షాజహాన్‌ను అరెస్టుచేయడంతో వారికి దిక్కుతోచడంలేదన్నారు. ఆతని ఇంటినుంచి ఆయుధాలు, ఆయుధసామగ్రిని కూడా స్వాధీనంచేసుకున్నారని, టిఎంసి నిందితుడిని రక్షించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోందని, వారి ఓటు బ్యాంకును కాపాడుకోడంకోసం నిందితుడికి రక్షణ ఇస్తోందని ఆరోపించారు. బెంగాల్‌లోని

### బారక్‌పోర్‌లో ప్రధానిమోడీ ఎన్నికల ర్యాలీ

ఏడుస్థానాల్లో బారక్‌పోర్‌కూడా ఉంది. ఈనెల 20వ తేదీ వీటికి పోలింగ్‌జరుగుతుంది. సందేశ్‌ఖాలీ మహిళల్లో ఒకరు బిజెపి తనను ఒత్తిడిచేసి ఖాలీ పేపరుపై సంతకాలుతీసుకున్నారని, టిఎంసి నాయకులపై తప్పుడు రేప్‌కేసు నమోదుచేసేందుకే సంతకాలు తీసుకున్నారని ఆరోపించిన నేపథ్యంలోమోడీ ప్రసంగం ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఇడి అధికారులపై షాజహాన్ గుండాలు దాడిచేయడంతో కేంద్రం తీవ్రంగాపరిగణించింది. గవర్నర్‌జోక్యం అనివార్యం అయింది. తక్షణమే అరెస్టుచేయాలని నిర్ణయించారు. దీనితో షాజహాన్ ఒక రేషన్ కుంభకోణంకేసులో అరెస్టు అయ్యారు. అవినీతిలో ఎవ్వరు ఉన్నాసరే కఠిన చర్యలుంటాయని మోడీ హెచ్చరించారు. టిఎంసి బెంగాల్‌రాష్ట్రాన్ని అవినీతికి అడ్డాగా మార్చివేసిందన్నారు. ఇపుడు బెంగాల్‌ప్రజలు దొంగలను అరెస్టుచేయండి వారిని జైలులో పెట్టండి అన్న నినాదంతో వచ్చారన్నారు. ఇటీవలి కాగ్‌నివేదికలోనే బెంగాల్ ప్రభుత్వం 2.30 లక్షలకోట్లకు యుసిలు అందచేయలేదని తేలిందని, ఈ సొమ్ము ఎక్కడికి వెళ్లింది? ఎవరిజేబుల్లోకి పోయిందనిమోడీప్రశ్నించారు. తానున్నంత వరకూ పౌరసత్వ సవరణ చట్టాన్ని ఎవ్వరూ రద్దుచేయలేరని, సిఎఎ, ఎన్ఆర్‌సిలను అమలు చేసి తీరుతామని మోడీ స్పష్టంచేసారు. ప్రస్తుతం హిందువులు ద్వితీయశ్రేణి పౌరులుగా బెంగాల్‌లో ఉన్నారని, ఒక టిఎంసి ఎమ్మెల్యేఅయితే హిందువులను భగీరథి నదిలో విసిరేస్తామని చెపుతున్నారని అన్నారు. రాముని పేరుపెట్టుకునేందుకు టిఎంసి అంగీకరించదని, బెంగాల్‌లో శ్రీరామ నవమి ర్యాలీలను అనుమతించరని మోడీ ధ్వజమెత్తారు. సమాజ్‌వాదిపార్టీ అభ్యర్థి ప్రకటించిన వోట్‌జీహాద్‌కు ఇండియాకూటమి, కాంగ్రెస్ పార్టీలు మద్దతిస్తున్నాయని ఆరోపించారు. శతాధిక వర్ష పార్టీకి ఇపుడు తమ యువరాజు వయసుకంటే తక్కువస్థానాలు వస్తాయని మోడీ జోస్యం చెప్పారు. ఆపార్టీ పనితీరు అడుగంటిపోయిందని, కొన్నాళ్లకు అదృశ్యం అయిపోతుందని ఆయన కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు.

# 'పోల్' పదనిసలు



## కూటమి వస్తే పది గ్యారంటీలు: కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మే 12:** కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పది గ్యారంటీలు అమలు చేస్తామని ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఆదివారంఢిల్లీలో ఆయన మాట్లాడుతూ ఉచిత కరెంట్ దేశవ్యాప్తంగా అమలుచేస్తామన్నారు. పొరుగు దాయాదిదేశం చైనా ఆక్రమించిన భారత సరిహద్దుప్రాంతానికి విముక్తి కలిగిస్తామని తెలిపారు. అయితే ఈ పది గ్యారంటీలపై ఇండియా కూటమిలోని తర భాగస్వామ్య పక్షాలతో తాను చర్చించలేదని ఈసందర్భంగా ఆయన స్పష్టంచేసారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఈ గ్యారంటీలను పక్కాగా అమలుచేస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఇక తాను జైలునుంచి విడుదలకావడం ఆలస్యమైందని దీనితో పలు దశల పోలింగ్ జరిగిపోయిందని ఈసందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఢిల్లీ లిక్కర్‌స్కామ్ మనీలాండరిగ్‌కేసులో ఈ ఏడాది మార్చి 21వ తేదీన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఇడి అరెస్టుచేసింది. దీనితో నాటినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తనకు బెయిల్‌మంజూరు కావడంతో ఆయన విడుదలయ్యారు. జూన్ రెండవ తేదీ తిరిగి లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా విద్యుత్‌కోతలు లేకుండా నిరంతర విద్యుత్ అందిస్తామన్నారు. 200 యూనిట్లు వరకూ ఉచిత విద్యుత్, ప్రైవేటు పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా మరింత మెరుగైన విద్యనందిస్తామని,ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లోమౌలిక సదుపాయాలతోపాటు సౌకర్యాలు మరింతపెంచుతామని చైనా అధీనంలో ఉన్నభారత భూభాగానికి విముక్తికల్పిస్తామని, అందుకోసం ఆర్మీకి పూర్తిస్వేచ్ఛనిస్తామన్నారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన అగ్నివీర్‌పథకం రద్దుచేసామన్నారు. రైతు పంటలకు కనీస మద్దతుధరను చట్టబద్ధం చేస్తామన్నారు. ఢిల్లీకి పూర్తి రాష్ట్రహోదా తెస్తామని, ప్రతి ఏడాది రెండుకోట్ల ఉద్యోగాలు కల్పించేందుకుప్రణాళికలు రూపొందిస్తామని, దేశంలోని అవినీతిని పారద్రోలతామని, దేశాన్ని అవినీతిరహితదేశంగా మారుస్తామని అన్నారు. పదవ హామీగా జీఎస్టీని మరింత సరళీకరిస్తామని కేజ్రీవాల్‌ప్రకటించారు.



## చార్‌ధామ్‌లో తెరుచుకున్న బద్రీనాథ్ మందిరం

**డెహ్రాడూన్, మే 12:** ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రకు ఉత్తరకాశీ జిల్లాలోని యమునోత్రి ధామ్‌నుంచి ప్రయాణం ప్రారంభించారు. ఇది గంగోత్రి కేదార్‌నాథ్‌మీదుగా బద్రీనాథ్‌ధామ్‌కు చేరుతుంది. బద్రీనాథ్ పుష్పసేవా సమితి ధామ్‌ను 15 క్వింటాళ్ల బంతిపూలతో అలంకరించింది. బద్రీనాథ్‌ధామ్‌లో పాలిథిన్ వినియోగం నిషేధించారు. ఇక్కడి వ్యాపారులు పాలిథిన్ కవర్లను వినియోగించకూడదని కఠిన ఆదేశాలు జారీచేసారు. తెల్లవారుఝామున నాలుగు గంటలకు ఆలయంలో పూజలు ప్రారంభం అయినట్లు బికెటిసి మీడియా ఇన్‌ఛార్జిడాక్టర్ హరీశ్‌గౌడ్ తెలిపారు. ముందుగా లక్ష్మీఅమ్మవారిని గర్భగుడి నుంచి ఆలయం చుట్టూప్రదక్షిణలుచేయించాక ధాహలో ఆశీనురాలినిచేయించారు. బద్రివిశాల్ స్వామివారికి అభిషేకంచేసిన అనంతరం చతుర్భుజుడైన స్వామికి నెయ్యితో అలంకారం పూజలునిర్వహించారు. ఆరుగంటలకు భక్తుల సందర్శనార్థం ఆలయ తలుపులు తెరిచారు. దేశం నలుమూలలనుంచి చార్‌ధామ్ యాత్రకు భక్తులు తరలివస్తున్నారు. కొండకోనల్లో ఇరుకు రోడ్లలో క్యూలైన్లలో గంటలతరబడి నిలుచుని నాలుగు పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు ఎంతో ఆసక్తితో భక్తులువచ్చారు. నేటినుంచి బద్రివిశాల్‌స్వామి ఆరునెలలపాటు భక్తులకు దర్శనం ఇస్తాడు. తలుపులు తెరిచే సమయానికి సుమారు పదివేలమంది భక్తులు ధామ్‌ముందు బారులు తీరారు. అఖండ జ్యోతి దర్శనం కోసం 20 వేలమంది యాత్రీకులునేటి సాయంత్రానికి బద్రీనాథ్ చేరుకునే అవకాశం ఉంది.

## ఎంపినిధుల్లో 70% మైనార్టీలకే ఖర్చుచేసిన సోనియా

### రాయ్‌బరేలి ఎన్నికల ర్యాలీల్లో హోంమంత్రి అమిత్‌షా విమర్శ



**రాయ్‌బరేలి(యుపి), మే 12:** రాష్ట్రంలోని రాయ్‌బరేలినుంచి ఎంపిగా ప్రాతినిధ్యం వహించిన సోనియా గాంధీ తన ఎంపి నిధుల్లో 70శాతం నిధులను మైనార్టీలకే ఖర్చుచేసారని కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. గాంధీ కుటుంబం అబద్దాలు చెప్పడంలో సిద్ధహస్తులని మండిపడ్డారు. ఈనెల 20వ తేదీ ఎన్నికలకు వస్తున్నరాయ్‌బరేలిలో బిజెపి ప్రచార హోరును పెంచింది. కేంద్ర హోంమంత్రి ఆదివారం నియోజకవర్గంలోని ప్రతాప్‌ఘర్‌లో పర్యటించారు. రాహుల్ గాంధీపై పాకిస్థాన్ ప్రశంసలు కురిపించడం, ఆపై కాంగ్రెస్‌నేతలు కూడా పాక్‌ను గౌరవించాలనిచెప్పడం వంటివి చూస్తే పాక్‌అంటే రాహుల్‌కు పార్టీకి భయం పట్టుకుందని ఎద్దేవాచేసారు. బిజెపికి ఎలాంటి భయాలు లేవని, పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్ అంతర్భాగమని, భారత్‌లో కలిపేస్తామని అన్నారు. కాంగ్రెస్‌నేత మణిశంకర్ అయ్యర్ పాకిస్థాన్‌కు అణుబాంబులున్నాయన్న వ్యాఖ్యలపై షా స్పందిస్తూ రాహుల్‌గాంధీకి పాక్ అణుబాంబు భయం పట్టుకుందన్నారు. బిజెపి అభ్యర్థి దినేశ్‌ప్రతాప్‌సింగ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మోడీ ప్రయాణంలో రాయ్‌బరేలి అంతర్భాగం అవుతుందని అన్నారు. ఇపుడు యువరాజు ఓట్ల కోసం మీవద్దకు వస్తున్నారని, ఇప్పటికే అనేక సంవత్సరాలపాటు మీరు వారికి ఓటువేసారని, ఎంపిఫండ్‌నుంచి మీకేమైనా ఇచ్చారా ఏమీ రాలేదు. ఎక్కడికి వెళ్లాయి, వారి ఓటుబ్యాంకుకు వెళ్లాయని ఆయన దుయ్యబట్టారు. కేవలం మైనార్టీలకే 70శాతం నిధులు ఖర్చుచేసారని ఆరోపించారు. గాంధీ కుటుంబం అబద్ధాలు చెప్పడంలో సిద్ధహస్తులని ప్రతి మహిళకు లక్షరూపాయలని హామీలిస్తున్నారని, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వారు ప్రతి మహిళకు 15వేలు ఇస్తామన్నారని, మహిళలు వారిని గెలిపించారని, కాంగ్రెస్ పార్టీ 15వేలు విస్మరించిందని, కనీసం 1500 కూడా ఇవ్వలేదన్నారు. ఈప్రాంతంలో తనను కలిసిన అనేకమంది రాయ్‌బరేలి ఒక కుటుంబానికి చెందిన స్థానమని, అయితే సోనియా గాంధీ, ఆమె కుటుంబం రాయ్‌బరేలికి ఎన్నిసార్లు వచ్చిందని ప్రశ్నించారు. సోనియా ఆరోగ్యం మందగించిందని, అంగీకరిస్తామని, రాహుల్‌బాబా ఆమెసోదరి ప్రియాంకలు ఎప్పుడు వచ్చారని ప్రశ్నించారు.

## ఖర్గే హెలికాప్టర్‌ను తనిఖీ-చేసిన ఎన్నికల అధికారులు

**న్యూఢిల్లీ, మే1 2:** ఎన్నికల పోలింగ్ జరుగుతున్న 24 గంటలకుముందు అధికారులు తమను లక్ష్యంగాచేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఆరోపించింది. ఎన్నికల ప్రచారంలోభాగంగా ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను ఎన్నికల అధికారులు తనిఖీలుచేయడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ఎన్నికల అధికారులుతమ పార్టీనేతలనులక్ష్యంగాచేసుకున్నారని ఆరోపించారు. ఎన్డీయే నేతృత్వంలోని బిజెపి నేతలు మాత్రం యధేచ్ఛగా హెలికాప్టర్లలో తిరుగుతు ప్రచారంచేసుకుంటున్నారని గుర్తుచేసింది. బీహార్‌లోని కాంగ్రెస్ పార్టీప్రతినిధి రాజేశ్‌రాథోడ్ మాట్లాడుతూ బిజెపి కావాలనే ఈకుట్రలుచేస్తోందన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే బీహార్‌లోని సమస్తిపూర్; ముజఫరాపూర్‌లలో ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రయాణించిన హెలికాప్టర్‌లో ఎన్నికల అదికారులు పోలీసులు తనిఖీలుచేసారు. అందుకు సంబంధించినవిడియోలను ఆయన ఎక్స్‌లో పోస్టుచేసారు. ఇదే విడియోను బీహార్ ఎన్నికల సంఘం సిఇఒకు కూడా పంపించారు. కేవలంకాంగ్రెస్ పార్టీనేతల హెలికాప్టర్లను మాత్రమే తనిఖీలుచేస్తారా, లేకుంటే ఎన్డీయేలోని అగ్రనేతలనుసైతం ఇదే తరహాలో తనిఖీలునిర్వహిస్తారా అనేది స్పష్టంచేయాలని బీహార్‌లోని ఇసి సిఇఒను కోరారు. అన్నిపార్టీల నేతలను తనిఖీచేసిన విడియోలు ప్రకటించాలని లేకుంటే ప్రతిపక్ష పార్టీలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నట్లుప్రజల్లో అపోహలువ్యక్తం అవుతాయని ఖర్గే అన్నారు. కేరళలో కాంగ్రెస్ అగ్రనేత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను కూడా అధికారులు తనిఖీలుచేసారు. ఈనేపథ్యంలోనే కాంగ్రెస్ ఘాటుగా స్పందించింది.

## మాతృదినోత్సవం రోజున ప్రధాని మోడీకి కానుకలు

**కోల్‌కత్తా, మే 12:** ప్రపంచ మాతృదినోత్సవం సందర్భంగా మాతృమూర్తులందరికీ ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. తన తల్లి దివంగత హీరాబెన్ పటేల్‌తో మోడీ ఉన్న రెండు చిత్తరువులను అభిమానులు ఈసందర్భంగా ఆయనకు అందచేసారు. ఐదో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీలో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ఈఫోటోలను అభిమానులు ప్రదర్శించడంతో మోడీ ఉద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఆచిత్తరువులను ఆయన అందుకున్నారు.

## ప్రజ్వల్ కోసం 'సిట్' విదేశాలకు వెళ్తుందా?



**బెంగళూరు, మే 12:** లోక్‌సభ ఎన్నికల మధ్యలో సంచలనం సృష్టించిన హాస్సన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల కేసులో కర్ణాటక హోంమంత్రి జి.పరమేశ్వర రాజకీయ పార్టీలు, నేతలకు ఆదివారం కీలక సూచనలు చేశారు. కేసు సున్నితత్వం దృష్ట్యా ఎవరూ ఎలాంటి బహిరంగ ప్రకటనలు కానీ, సమాచారం షేర్ చేయడం కానీ చేయవద్దని కోరారు. ప్రజ్వల్‌ను వెనక్కి రప్పించేందుకు దర్యాప్తు బృందం 'సిట్' విదేశాలకు వెళ్లడం లేదని చెప్పారు. అతనికి సంబంధించిన సమాచారాన్ని ఇంటర్‌పోల్ పంచుకుంటుందని తెలిపారు.

మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ పలువురు మహిళలపై లైంగిక వేధింపులు జరిపినట్టు ఇటీవల పలు వీడియోలు వెలుగు చూడటం కర్ణాటక రాజకీయాలను కుదిపేసింది. బిజెపి-జెడిఎస్ కూటమి అభ్యర్థిగా ప్రజ్వల్ పోటీ చేసిన హాస్సన్ లోక్‌సభ నియోజకవర్గంలో ఏప్రిల్ 26న పోలింగ్ జరుగగా, ఆ మరుసటి రోజే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. ఈ కేసుపై 'సిట్' దర్యాప్తు చేపట్టడం, ప్రజ్వల్‌కు నోటీసులు ఇవ్వడం, ఆయన గడువు కోరడంతో 'సిట్' లుకౌట్ నోటీసులు జారీ చేయడం వంటి పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. అనంతరం 'బ్లూ కార్నర్' నోటీసులను కూడా సిట్ జారీ చేసింది.

**ఇంటర్‌పోల్ సమాచారం ఇస్తుంది..**

కాగా, ప్రజ్వల్‌ను రప్పించేందుకు విదేశాలకు సిట్ వెళ్లడం లేదని, బ్లూ కార్నర్ నోటీసు ఇచ్చినందున ప్రజ్వల్ ఎక్కడ కనిపించినా సంబంధిత దేశాలు ఇంటర్‌పోల్‌కు సమాచారం ఇస్తాయని, అప్పుడు మన ఏజెన్సీలు, సిబిఐకి సమాచారం తెలుస్తుందని, వారి ద్వారా తమకు సమాచారం అందుతుందని హోంమంత్రి పరమేశ్వర తెలిపారు. అయితే, ఇంతవరకూ తమకు ఎలాంటి సమాచారం అందలేదని చెప్పారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, అది పూర్తయ్యేంత వరకూ ఎలాంటి సమాచారం బహిర్గతం చేయలేమని అన్నారు. సున్నితమైన కేసు అయినందున ప్రజలు, నేతలు సైతం బహిరంగ ప్రకటనలు ఇవ్వరాదని సూచించారు. అలా చేస్తే వారిని కూడా విచారణ ముందుకు రప్పించి వారి స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తామన్నారు. జెడిఎస్ నేత హెచ్‌డి కుమారస్వామికి కూడా నోటీసు ఇవ్వనున్నారా అని అడిగినప్పుడు, ఆయన మాజీ సిఎం అని, ఆయన సైతం ఈ కేసును సీరియస్‌గా తీసుకున్నట్టు తాను భావిస్తున్నానని అన్నారు. అయితే బహిరంగంగా స్టేట్‌మెంట్లు ఇచ్చేప్పుడు జాగ్రత్తంగా ఉండాలని, అది ఎవరికైనా వర్తిస్తుందని మంత్రి సమాధానమిచ్చారు.

## మోడీజీ అసలు మీకు ఒడిశా గుర్తుందా?: పట్నాయక్



**భువనేశ్వర్, మే 12:** ఒడిశాలోని జిల్లాలపేర్లు చూడకుండా చెప్పాలంటూ మోడీ చేసినసవాల్‌పై ఒడిశా సిఎం బిజు పట్నాయక్ తీవ్రంగా స్పందించారు. అసలు మీకు ఒడిశా గుర్తున్నదా అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఒడియా శాస్త్రీయభాష అయినప్పటికీ మోడీ విస్మరించారని, ఒడిస్సీ శాస్త్రీయ సంగీతంపై తానుచేసిన ప్రతిపాదనలను కూడా తిరస్కరించారని దుయ్యబట్టారు. తాను విడుదలచేసిన మూడు నిమిషాల విడియోలో మోడీపై కౌంటర్ ఎటాక్‌చేసారు. మోడీజీ నన్ను జిల్లాలపేర్లు అడుగుతున్న మీకు అసలు ఒడిశా గుర్తుందా. ఒడియా శాస్త్రీయభాష అయినా దానిగురించి మీరు పూర్తిగా మర్చిపోయారు. సంస్కృతానికి వెయ్యికోట్లు కేటాయించారు కానీ ఒడియాకు మాత్రం ఒక్కరూపాయి ఇవ్వలేదు అని నవీన్‌పట్నాయక్ ఆ విడియోలో విమర్శించారు. తాను క్లాసికల్ ఒడిశీ సంగీత గుర్తింపు విషయమూ రెండు సార్లుప్రతిపాదనలు పంపించానని కానీ వాటిని తిరస్కరించారని మండిపడ్డారు. ఒడిశాకు ఒడియాభాష, సంస్కృతిని అర్థంచేసుకునే ముఖ్యమంత్రి కావాలంటూ పునరుద్ఘాటించారు. ఇదే సమయంలో ఒడిశాలో సహజవనరులు ఎన్నో ఉన్నా రాష్ట్రప్రజలు పేదలుగా ఎందుకున్నారని ప్రధానిమోడీ సంధించిన ప్రశ్నపై నవీన్ స్పందిస్తూ ఒడిశా సహజ సంపద బొగ్గు అని కేంద్రం ఆ బొగ్గును తీసుకుంటున్నదని, కానీ గత పదేళ్లలో బొగ్గుపై రాయల్టీని పెంచడం మరిచిపోయిందని దుయ్యబట్టారు. కేవలం ఎన్నికలసమయంలో ఒడిశాను గుర్తుచేసుకుంటే ప్రయోజనం ఏముంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేసారు. చాలామందికి భారతరత్నలు ఇచ్చిన కేంద్రం ఒడిశా వీరకుమారులను ఎందుకు విస్మరించిందన్నారు. ఒడిశాకు 2014, 2019లో ప్రధానిచేసిన వాగ్దానాలుకూడా నవీన్ గుర్తుచేసారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని, రెండుకోట్ల ఉద్యోగాలిస్తామని, ఎల్పీజీ పెట్రోలు డీజిల్‌ధరలు తగ్గిస్తామని అందరికీ మొబైల్ కనెక్టివిటీ కల్పిస్తామని మోడీ హామీలు గుప్పించారని, కానీ అవేమీ పూర్తిచేయలేదని పేర్కొన్నారు. జూన్‌పదవ తేదీనే కాదు మరో పదేళ్లలోనూ ఏమీ జరగదని ఒడిశాప్రజల హృదయాలను బిజెపి గెలుచుకోలేదని నవీన్ పట్నాయక్ చెప్పుకొచ్చారు.

## ఇజ్రాయెల్‌కు ఇరాన్ 'అణు' బెదరింపులు

**టెహ్రాన్, మే 12:** అణుబాంబు తయారీ విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. సుప్రీం లీడర్ సలహాదారు కమాల్ ఖర్రాజీ మాట్లాడుతూ తమ దేశం అవసరమైతే అణువిధానం మార్చుకొనేందుకు ఏమాత్రం వెనకాడదని పేర్కొన్నారు. 'ఇప్పటి వరకు అణుబాంబు తయారీపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ, ఇరాన్ ఉనికి ప్రమాదంలో పడితే మాత్రం మా సైనిక విధానం మార్చుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ మా అణుస్థావరాలపై ఇజ్రాయెల్ దాడిచేస్తే మా ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుంది' అని హెచ్చరికలు జారీ చేశారు.

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ వాతావరణం ముదిరిన వేళ ఈ ప్రకటన రావడం గమనార్హం. ఇటీవల సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ బాంబింగ్ చేయడం దీనికి కారణంగా నిలిచింది. దీంతో వందల కొద్దీ డ్రోన్లు, క్షిపణులను టెల్‌అవీవ్‌పైకి టెహ్రాన్ ప్రయోగించింది.

# పోలీసును కొట్టి చంపిన పౌరులు..

## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో అసలేం జరుగుతోంది?

**జమ్మూకశ్మీర్, మే 12:** పాక్ ఆక్రమిత కశ్మీర్ హింసతో దద్దరిల్లిపోతోంది. తాజాగా ఆందోళనకారులు ఓ పోలీసుపై మూకదాడి చేసి హత్య చేశారు. అవామీ యాక్షన్ కమిటీ చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలో ఓ పోలీసు అధికారి ఆందోళనకారుల చేతికి దొరికి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు 90 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరోవైపు ఈ యాక్షన్ కమిటీకి చెందిన డజన్ల కొద్దీ నాయకులను అరెస్టు చేశారు. దీంతో ఆ ప్రాంతంలో వ్యాపారాలు పూర్తిగా మూతపడ్డాయి. ఆందోళనకారులను అదుపు చేయడానికి భద్రతా దళాలు ఒక దశలో ఎకె-47తో కాల్పులు జరపాల్సి వచ్చింది.

స్థానిక మంగ్లా డ్యామ్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను తమకు ఉచితంగా ఇవ్వాలని స్థానికులు బలంగా డిమాండ్ చేస్తున్నారు. అంతే కాదు.. గోధుమలపై రాయితీలు కల్పించాలని కోరుతున్నారు. ఈ ప్రాంతంలో ద్రవ్యోల్బణం అత్యంత తీవ్ర స్థాయికి చేరింది. ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో స్థానిక ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేశారు. వీటిని అడ్డుకునేందుకు ప్రభుత్వం 144 సెక్షన్ విధించింది. పిఒకె ఉద్యమకారుడు అంజాద్ అయుబ్ మిర్జా మాట్లాడుతూ.. నిరాయుధులైన ప్రజలపై బలగాలు కాల్పులు జరుపుతున్నాయని ఆరోపించారు. దీంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారన్నారు. పొరుగు దేశం జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. 'ఇక్కడి పరిస్థితి చేజారిపోయింది. భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. ఈ ప్రాంతానికి స్వాతంత్ర్యం కల్పించాలి' అని డిమాండ్ చేశారు.


**మంగ్లా డ్యామ్‌లో పాక్ దోపిడీ..**

1967లో జీలం నదిపై మంగ్లా ఆనకట్టను నిర్మించారు. ఇక్కడ భారీ హైడ్రోపవర్ ప్లాంట్ ఉంది. 1975 నాటికే డ్యామ్ నిర్మాణ ఖర్చులు వచ్చేశాయి. ఒక్క 2010లోనే ఇక్కడ 250 బిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. దీని ఆదాయం మొత్తం పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకుంటుంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని స్థానిక ప్రభుత్వానికి నయాపైసా కూడా ఇవ్వదు. మీర్పూర్ జిల్లాలలోని అత్యంత సారవంతమైన భూములను తీసుకొని ఈ ఆనకట్ట నిర్మించారు. ఈ భూముల్లో వాస్తవానికి స్థానికులు ఆహార ధాన్యాలు పండించుకొనేవారు. డ్యామ్‌లో మొత్తం 1400 మెగావాట్ల విద్యుత్ తయారవుతుండగా.. వీటిల్లో 300 మెగావాట్లను స్థానికంగా ఇస్తామని నాడు పాక్ ఇక్కడి ప్రభుత్వానికి హామీ ఇచ్చింది. కానీ, ఇక్కడి నుంచి పాక్ పంజాబ్‌లోకి విద్యుత్ తరలించడం మొదలు పెట్టింది. వాస్తవానికి అక్కడి పంజాబ్ వాసులతో పోలిస్తే స్థానిక ప్రజలు ప్రతి యూనిట్‌పై అధిక ధర చెల్లించడం ప్రజల్లో అసంతృప్తిని రేపింది.

పిఒకెలో యేటా 20 లక్షల వృక్షాలను నరికేసి పాకిస్థాన్ తరలించి విక్రయిస్తారని పరిశోధకుడు డాక్టర్ షబ్బీర్‌చౌద్రీ వెల్లడించారు. ఫలితంగా స్థానికంగా మట్టిపెళ్లలు విరిగిపడటం, వరదలు రావడం వంటివి పెరిగాయి. ఈ ప్రాంతంలో యేటా 300 కోట్ల పాకిస్థానీ రూపాయలకు సరిపడా పువ్వులు, వనమూలికలను పండిస్తారు. వీటిని పాక్ కార్పొరేషన్లు విక్రయించుకొని సొమ్ము చేసుకొంటున్నాయి.

స్థానిక ప్రభుత్వానికి ఇచ్చే నిధులపై ఎటువంటి రికార్డులు లేవు. ఇక నీలం లోయలో అమూల్యమైన రత్నాలు దొరుకుతాయి. ఇక్కడి నుంచి పాకిస్థాన్ దాదాపు 40 బిలియన్ డాలర్లకుపైగా విలువైన రత్నాలను వెలికితీసి విక్రయించుకొంది. ఈ ప్రాంతానికి ఈ స్థాయిలో దోచుకొన్న ఇస్లామాబాద్ స్థానికంగా మంచినీటి వ్యవస్థలను కూడా ఏర్పాటు చేయలేదు. మురికినీరు తాగి ఇక్కడ యేటా వేల మంది ఆస్పత్రి పాలవుతున్నారు. ఈ ఆగడాలతో విసిగిపోయిన స్థానికులు తరచు పాక్ పాలకులపై తిరుగుబాట్లు చేస్తున్నారు.

## 'కాంగ్రెస్ పార్టీయే నన్ను మోసంచేసింది'



**సూరత్, మే 12:** కాంగ్రెస్ పార్టీయే తనకు మోసం చేసిందని ఆపార్టీసూరత్ ఎంపి అభ్యర్థి నీలేశ్‌కుంభానీ అన్నారు. తాను పార్టీకి ధోఖా చేసినట్లు అంతా చెపుతున్నారని, కానీ పార్టీయే మొదట తనకు చెయ్యిచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేసారు. సూరత్‌లో ఏప్రిల్ 21న నామినేషన్ తిరస్కరణకు గురయిన తర్వాత కనిపించకుండాపోయిన ఆయన ఇపుడు ప్రత్యక్షమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామ్‌రాజ్ నియోజకవర్గం టికెట్ తనకు కేటాయించారని, చివరిక్షణంలో తనకు బదులు మరొకరిని బరిలో నిలిపారని ఆగ్రహించారు. ఈవిధంగా తొలుత కాంగ్రెస్ పార్టీయే తనను మోసంచేసిందన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కోట్ లోక్‌సభ అభ్యర్థి పరేశ్‌ధనానిపై గౌరవంతోనే తాను ఇన్నిరోజులు మౌనంగా ఉన్నానన్నారు. సూరత్‌లో ఐదుగురు స్వయంప్రకటిత నాయకులు పెత్తనం చేస్తున్నారని ఆరోపించారు. వారుపనిచేయరని, మరొకరు పనిచేయడానికి ఒప్పుకోరని విమర్శించారు. దీనితో తనమద్దతు దారులు, కార్యకర్తలు నిరాశ చెందారని వెల్లడించారు. కూటమి భాగస్వామి అయిన ఆప్‌నేతలతో కలిసి ప్రచారం నిర్వహించినా అడ్డుకునేవారనిచెప్పారు. కాగా నిలేశ్‌కుంభాని నామినేషన్ పత్రం తిరస్కరించడంతో లోక్‌సభ ఎన్నికల్లో పోటీలేని విజయాన్ని సాధించి బిజెపి బోణీచేసింది. ఇతరపార్టీ అభ్యర్థులు, స్వతంత్రులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో బిజెపి అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనితో గతనెల 21నుంచి ఆయన కనిపించకుండా పోయారు. అప్పటినుంచి ఆయన బిజెపిలోచేరతారనేప్రచారంజరిగింది. సుమారు 20 రోజుల తర్వాత ఆయన బాహ్యప్రపంచంలోకి వచ్చి కాంగ్రెస్ విమర్శలకు కౌంటర్ ఇచ్చారు.

# ప్రభాకర్, శ్రవణ్‌కు 'రెడ్'నోటీసుపై సిబిఐకి సిఫార్సు చేసిన సిఐడి

## ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్త మలుపు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా వుండి పోలీసుల విచారణకు రాకుండా అమెరికాలో తలదాచుకున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావులకు రెడ్ కార్నర్ నోటీసు జారీ ప్రక్రియలో మరో ముందడుగు పడింది. వీరిని భారత్‌కు రప్పించేందుకు పోలీసు శాఖ చేసిన ప్రయత్నాలు విఫలమవడంతో మొదట లుకవుట్ నోటీసులు జారీచేయడం తెలిసిందే. అయితే దీనికి ప్రభాకర్ రావుతో పాటు శ్రవణ్ రావులు స్పందించక పోవడంతో ఇద్దరిని భారత్‌కు రప్పించేందుకు ఇంటర్‌పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించేందుకు పోలీసు శాఖ నిర్ణయించడం విదితమే. ఇందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్‌లో వీరిద్దరు నేరగాళ్లుగా వున్న విషయాన్ని నిర్ధారిస్తూ ఎఫ్ఐఆర్‌లో ప్రభాకర్ రావును ఎ1గానూ శ్రవణ్ రావును ఎ6గా నూ చేర్చి దీనిపై నాంపల్లి కోర్టుకు సమాచారం ఇచ్చారు. దీని తరువాత వీరిపై రెడ్ కార్నర్ నోటీసు జారీలో భాగంగా మొదట అరెస్టు వారెంట్ ఇవ్వాలని పోలీసు శా ఖ కోర్టును కోరింది. సరిగ్గా ఇదే సమయంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు తమపై అరెస్టు వారెంట్ ఇవ్వవద్దని కోర్టును అభ్యర్థిస్తూ తమ న్యాయవాది ద్వారా పిటి షన్లు వేయడం సంచలనం రేపింది. వీరి పిటిషన్లపై పోలీసు శాఖ కూడా ఘాటుగానే స్పందించింది. ఫోన్ ట్యాపింగ్‌లో వీరి పాత్రను వివరించడంతో పాటు అరెస్టు వా రెంట్ ఇవ్వాలని కోరింది. ఇరువర్గాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు పోలీసులతో ఏకీభవిస్తూ ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టు వారెంట్ జారీ చేసింది. దీని త రువాత పరిణామాలు వేగంగా మారసాగాయి. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టుకు కోర్టు నుంచి వారెంట్ జారీ కావడంతో ఈ కేసును విచారిస్తున్న హైదరాబాద్ లోని పశ్చిమ మండల పోలీసులు దీనిపై సిఐడికి లేఖరాశారు. అనంతరం సిఐడి అధికారులు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు ఇంటర్‌పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసే విషయమై సిబిఐకి సిఫార్సు చేసింది. దీనిపై సిబిఐ అన్ని కోణాల్లో పరిశీలన చేసి, తగిన ఆధారాలు, సాక్షాలతో ఇంటర్‌పోల్‌కు అధికారికంగా లేఖ రాయ నుంది. సిబిఐ నుంచి లేఖ అందిన తరువాత ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై మోపిన అభియోగాలను క్షుణ్ణంగా పరిశీలించి, న్యాయ నిపుణుల సలహ తీసుకున్న త రువాత ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసుపై తుది నిర్ణయం తీసుకునే వీలుంది. ఒకసారి రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే అమెరికాలో తలదాచుకున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను అరెస్టు చేయడం పోలీసులకు మరింత సులభతరం అవుతుంది. అయితే రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యేలోపే వీరిద్దరు పోలీసుల ఎదుట లొంగిపో యేందుకు రెడీ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## హైదరాబాద్ పరిధిలో మద్యం అమ్మకాలపై మరో 12 గంటలు నిషేధం

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జంటనగరాల్లో శనివారం సాయంత్రం ఆరుగంటల నుంచి సోమవారం సాయంత్రం ఆరు గంటల వరకు మద్యం అమ్మకాలపై విధించిన నిషేధాన్ని మరో 12 గంటలు పొడిగించారు.

ఈ మేరకు సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు జంటనగరాల్లోని మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లతోపాటు కల్లు దుకాణాలు శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి మద్యం అమ్మకాలు నిలిచిపోగా సోమవారం సాయంత్రం ఆరు గంటల తరువాత వీటిని ప్రారంభించే అవకాశం వుంది. కానీ కొత్త ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం ఆరు గంటల నుంచి మంగళవారం ఉదయం ఆరు గంటల వరకు అంటే మరో 12 గంటలపాటు వీటిని మూసి వుంచుతారు.

గతంలో ఎన్నికల సమయంలో పోలింగ్ ముగిసిన తరువాత అంటే సాయంత్రం ఆరు లేదా ఏడు గంటల అనంతరం మద్యం దుకాణాలతోపాటు బార్లు, కల్లు దుకాణాలకు అనుమతి వుండేది. కానీ ఈసారి దీనికి భిన్నంగా శాంతిభద్రతల కోణంలో పోలింగ్ ముగిసిన తరువాత సోమవారం సాయంత్రం తరువాత కూడా మద్యం దుకాణాలతోపాటు బార్ అండ్ రెస్టారెంట్లు, కల్లు దుకాణాలను మూసివేయనున్నారు. మంగళవారం ఉదయం యధావిధిగా వీటిని తెరుచుకునేందుకు అనుమతిస్తారు. అయితే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో మద్యం అమ్మకాలపై నిషేధం పొడిగింపునకు సంబంధించి ఎలాంటి ఆదేశాలు రాకపోవడం గమనార్హం.

## ఎప్ సెట్ ఇంజినీరింగ్ ప్రాథమిక కీ విడుదల

### 14 వరకు అభ్యంతరాలు స్వీకరణ

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ పరీక్షల ప్రాథమిక కీని ఎప్ సెట్ అధికారులు విడుదల చేశారు. ఇంజనీరింగ్ పరీక్షలు ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించారు. ఎప్ సెట్-2024కి 3.54 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. మూడు రోజులపాటు కొనసాగిన పరీక్షల్లో దరఖాస్తు చేసుకున్న వారిలో రెండు రాష్ట్రాల్లో కలిపి 94 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌తోపాటు ప్రాథమిక కీని ఆదివారం నుంచే ఎప్ సెట్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు ఎప్ సెట్ కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ప్రాథమిక కీపై ఉన్న అభ్యంతరాలను ఈ నెల 14న ఉదయం 10 గంటల లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే ఈ నెల 7, 8 తేదిల్లో జరిగిన అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకి సంబంధించిన పరీక్షలు జరిగాయి. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. వారిలో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకి హాజరయ్యారు. వారి ప్రాథమకి కీని శనివారమే(మే 11) నుంచే అందుబాటులో ఉంచారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకి సంబంధించిన ప్రాథమిక కీపై అభ్యంతరాలు ఉంటే నేటి(సోమవారం) ఉదయం 11 గంటల వరకు అభ్యంతరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అభ్యంతరాలు వచ్చిన తరువాత ఎక్స్‌పర్ట్ కమిటీ అభ్యంతరాలను పరిశీలించి ఫైనల్ కీని ఇవ్వనుంది. అనంతరం ఫలితాలను విడుదల చేసే అవకాశం ఉంది.

## ఇంటర్ విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య

**ఘట్‌కేసర్, మే 12, ప్రభాతవార్త:** పరీక్షలో మార్కులు తక్కువగా వచ్చాయని మన స్తాపానికి గురై ఓ ఇంటర్ విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న స ంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.



స్వప్న (ఫైల్)

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మం డలం ఘణాపూర్‌లోని హ్యాపీ అనాథ ఆశ్ర మంలో ఉంటున్న కాసర్ల స్వప్న (20) ఇంటర్ మీడియట్ ఒకేషనల్ కోర్సులో ఎంపిహెచ్‌డబ్ల్యు చదువుతున్నది. గత నెలలో పరీక్ష పలితాలు రాగా 1000 మార్కులకు గాను 700 మార్కులు రావడంతో తక్కువగా వచ్చాయని తోటి విద్యార్థులతో చెబుతూ బాధపడుతుండేదని తెలిపారు. ఈక్రమంలో ఆదివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో తరగతి గదిలోకి వెళ్లి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. అనాథ ఆశ్రమం నిర్వహకులు గమనించి ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేయడంతో వారు చేరుకొని శవాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. మృతు రాలు స్వప్న చిన్నతనంలో తల్లిచనిపోవడంతో ఆమె తండ్రి సతీష్ 2009లో ఇక్కడి ఆర్ఫాన్ హోమ్‌లో చేర్పించాడని తెలిపారు.

## పిడుగుపాటుకు తాత, మనవడు మృతి

### వర్షం నుండి వరి ధాన్యాన్ని కాపాడుకునే క్రమంలో విషాదం

**పెద్దశంకరంపేట, మే 12, ప్రభాతవార్త:** పిగుడుపాటుకు తాత, మనుమడు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండల పరిధిలోని రామోజి పల్లిలో చోటుచేసుకుంది. ఆదివారం మధ్యాహ్నం ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షం ఒక్కసారిగా రావడంతో వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యంపై టాపర్లు కప్పడానికి వెళ్లిన వరుసకు తాత, మనుమళ్లు అయిన ఇద్దరు వ్యక్తులు పిడిగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందారు. రామోజిపల్లి గ్రామానికి చెందిన పాల్వంచ శ్రీరాములు (45), మనుమడు శివరాజ్ (13)లు రామోజిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పండించిన ధాన్యాన్ని ఆరబోశారు. ఒక్కసారిగా ఈదురు గాలులతో భారీ వర్షం రావడంతో ధాన్యాన్ని కాపాడుకోవడానికి ఇద్దరు వెళ్లి దాన్యం సంచులపై టాపర్లు కప్పుతున్న సమయంలో పిడుగు పడటంతో ఒక్కసారిగా ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. పాల్వంచ శ్రీరాములు తనకున్న రెండు ఎకరాల పంట పొలంలో వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శ్రీరాములు అన్న బిడ్డ కుమారుడు శివరాజ్ పెద్దశంకరంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఒక్కసారిగా పిడిగుపాటుకు వరుసకు తాత, మనుమళ్లు అయిన శ్రీరాములు, శివరాజ్‌లు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబంలో ఇద్దరు ఒకేసారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు అందరినీ కలిచి వేసింది. విషయం తెలుసున్న వెంటనే ఆర్ఐ శరణప్ప సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమిని గెలిపించండి

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం పిలుపు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సోమవారం జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం ఓటర్లకు పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించాలని బీజేపీ ప్రయత్నిస్తున్నదీ, తాము మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామనీ, మైనార్టీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇండియా కూటమి నేతలు దేశంలోని అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడతారని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఎన్నికలనీ, అందువల్ల ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతివ్వాలని ఈ సందర్భంగా కోదండరాం పిలుపునిచ్చారు.

## కారులో రహస్యంగా గంజాయి తరలింపు

### అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :** రాష్ట్రం నుంచి గంజాయిని తరిమికొట్టాలనే పట్టుదలతో గత కొన్ని నెలలుగా స్టేట్ టాస్క్ ఫోర్స్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ దాడులను తీవ్రతరం చేసింది. ఆ శాఖ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి నేతృత్వంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం, ముప్పేట దాడులు, తీవ్రమైన నిఘాతో ఎప్పటికప్పుడు అక్రమార్కుల ఆటలు కట్టిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా, ఆదివారం ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయిని కారులో అక్రమంగా తరలిస్తున్న ముఠాను పక్కా సమాచారంతో స్టేట్ టాస్క్‌ఫోర్స్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఘట్కేసర్ అధికారులు అరెస్టు చేసి 20 కిలోలకుపైగా గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. మహారాష్ట్రలోని ముంబై నగరానికి చెందిన వినోద్ దేవ్కర్ అనే వ్యక్తి హైదరాబాద్‌కు చెందిన డ్రైవర్‌గా పనిచేస్తున్న వెంకట్‌తో కలసి గంజాయి అక్రమ రవాణాకు తెరలేపారు. నిందితులు నాలుగురోజుల క్రితం హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు ఏజెన్సీ నుంచి ఎర్టిగా కారును అద్దెకు తీసుకుని ఒడిశాకు వెళ్లారు. పక్కా సమాచారం మేరకు స్టేట్ టాస్క్ ఫోర్స్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు అప్పటి నుంచి నిందితులపై నిఘా ఉంచి వారి కదలికలను గమనిస్తూ వివిధమార్గాల్లో తనిఖీలను ముమ్మరం చేశారు. ఆదివారం ఉదయం 7 గంటలకు నిందితులు ఎర్టిగా కారులో గంజాయి తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఘట్‌కేసర్ వద్ద అధికారుల బృందం కారులో తనిఖీలు నిర్వహించి కారుడోర్ ఫైబర్ ప్లేట్స్‌లో గంజాయి ప్యాకెట్లను గమనించారు. గంజాయి విలువ రూ.6.50 లక్షలుగా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ దాడిలో అడిషనల్ ఎస్పీ భాస్కర్, మల్కాజ్‌గిరి ఈఎస్ నవీన్‌కుమార్, డీఎస్పీ శ్రీనివాసరావు, ఇన్స్‌పెక్టర్లు వెంకటేశ్వర్లు, రవి, సబ్ ఇన్స్‌పెక్టర్లు శివకృష్ణ, నందిని తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో భారీగా నగదు పట్టివేత

### రూ. 88.43 లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**వెల్దుర్తి, మే 12, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులు, పోలీసులు జరిపిన విస్తృత తనిఖీల్లో భాగంగా మెదక్ జిల్లా మాసాయిపేట మండలం పోతిన్‌పల్లి చౌరస్తా వద్ద భారీగా నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం అర్ధ రాత్రి పోలీసులు వాహనాల తనిఖీలు చేయగా మెదక్ జిల్లా మాసాయిపేట మండలం పెద్దశివనూర్ గ్రామ శివారులోని ఓ గెస్ట్‌హౌజ్ నుంచి బయటకు వచ్చిన కారును పోలీసులు తనిఖీ చేశారు. అందులో 88 లక్షల 43 వేల రూపాయలను తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. వివిధ గ్రామాల్లో బూత్‌ల వారీగా పంపిణీకి సిద్ధం చేసిన 27 పాలిథీన్ ప్యాకెట్లలో మొత్తం 88 లక్షల 43 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు రామాయంపేట సీఐ వెంకటేష్ తెలిపారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, డబ్బులు ఉన్న కారుతోపాటు మరో కారును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. చేగుంట మండలానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు అన్నం రవి, పుల్లబోయిన రవి అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు తెలిపారు. బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి చెందిన డబ్బులని అనుమానిస్తున్నామని అన్నారు. విచారణ అనంతరం వివరాలను వెల్లడిస్తామని సిఐ వెంకటేష్ తెలిపారు. వీరితోపాటు చేగుంట పోలీసులు ఉన్నారు.



డబ్బులను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

## అగ్రి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** అగ్రి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పథకాల నిమిత్తం రాష్ట్ర వాటాగా వచ్చే నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని నిర్ణయించింది. ప్రధానంగా కేంద్రం సౌజన్యంతో ఉద్యాన శాఖలో అమలువుతున్న పథకాలైన ఆర్‌కేవీవై, ఆయిల్ పామ్ ఏరియా ఎక్స్‌పెన్షన్ ప్రోగ్రామ్, నేషనల్ బాంబూ మిషన్, సబ్ మిషన్ ఆన్ ఆగ్రో ఫారెస్టీ లంటి పథకాలను ఇక నుండి పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి ప్రణాళికను సిద్ధం చేసే పనిలో అధికారులు ఉన్నారు. అలాగే నేషనల్ హార్టీకల్చర్ బోర్డ్ ద్వారా అమలవుతున్న హైటెక్ కమర్షియల్ హార్టికల్చర్ కోసం ఉత్పత్తి క్లస్టర్లు, హబ్‌లు, పంట కోత అనంతరం కోల్డ్ చైన్ మౌలిక సదుపాయల అభివృద్ధి, కొత్త సాంకేతికలను ప్రోత్సహించడం వంటి పనులు చేపట్టనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

## రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధికి యాక్షన్ ప్లాన్

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధికి తెలంగాణ సర్కార్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. ఇటీవల ప్రవేశపెట్టిన 2024-25 ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో 1,500 కోట్ల రూపాయల మేర నిధులు కేటాయించగా, జూన్‌లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో మరిన్ని నిధులు కేటాయించనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారవర్గాల సమాచారం. అలాగే ఎస్సీల అభివృద్ధి కోసం జిల్లా నుండి ప్రతిపాదనలు తీసుకోవాలని నిర్ణయించింది. గతంలో ఎస్సీ కార్పొరేషన్ ఒకటే ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం మాల, మాదిగలకు వేర్వేరుగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. వీటితోపాటు ఎస్సీ ఉప కులాలకు సైతం ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేయనుంది.

## జలచరాల రక్షణ కోసం సిసిఎంబి సరికొత్త విధానం

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** జలచరాలు, జలావరణాన్ని పరిరక్షించేందుకు హైదరాబాద్ లోని సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) సరికొత్త ఎన్విరాన్‌మెంట్ డీఎన్‌ఏ (ఈడీఎన్‌ఏ) విధానాన్ని రూపొందించింది. దీన్ని తొలిసారి తూర్పు కనుమల్లో వినియోగించి అక్కడి జలవనరుల్లో చొరబడిన నిషేధిత క్యాట్‌ఫిష్ సంతతిని సమర్థవంతంగా గుర్తించింది. మత్స్య సంపదకు తీవ్ర నష్టం కలిగించే క్యాట్‌ఫిష్‌ను సంప్రదాయ పద్ధతుల్లో గుర్తించడం కష్టం. అందుకే ఈడీఎన్‌ఏ విధానాన్ని సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయోటజీ అభివృద్ధి చేసింది. ఇందులో భాగంగా నీటిలోని నమూనాలను సేకరించి, అందులో ఉండే ఈడీఎన్‌ఏను ప్రత్యేక పద్ధతిలో వేరు చేస్తారు. అనంతరం క్యూపీసీఆర్ అంప్లికేషన్ పద్ధతిలో డీఎన్‌ఏను విశ్లేషించి క్యాట్‌ఫిష్ సంతతి ఏ స్థాయిలో ఉందో తెలుసుకుంటున్నారు. క్యాట్‌ఫిష్‌ను వేగంగా గుర్తించేందుకు ఈ విధానం ఎంతో దోహదపడుతుందని హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

## దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది

### బిఆర్‌ఎస్ ట్వీట్‌కు కాంగ్రెస్ ఘాటుజవాబు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** పదేళ్ల బిఆర్‌ఎస్ పాలన కాలంలో ఉద్యమకారులను గౌరవించని మీరు ఉద్యమకారుల పేరు లేవనెత్తడం దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉందని కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది. ఉద్యమకారుకలు 250 చదరపు గజాల సల్లం ఏదీ రేవంత్ అని బిఆర్‌ఎస్ పార్టీ చేసిన ట్వీట్‌కు కాంగ్రెస్ జవాబు ఇచ్చింది. తెలంగాణ ప్రజల నినాదం నిన్ను నమ్మం రేవంత్ అని గ్యారెంటీలు ఏదీ అంటూ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెబుతామని బిఆర్‌ఎస్ ఎక్స్‌వేదికగా చేసిన ట్వీట్‌కు కాంగ్రెస్ స్పందించి ఉద్యమకారులను గౌరవించాలని మీ అధ్యక్షుడికి తెలిస్తే కదా అని నిందించారు. ఉద్యమకారుల కుటుంబాలను గాలికి వదిలేసి కెసిఆర్ ఒక్కడే పోరాటం చేసే తెలంగాణ వచ్చినట్టు చరిత్రను వక్రీకరించి ఈ రోజు మీరు దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. అసలు బడ్జెట్ ప్రవేశపెట్టలేదు తొందర ఎందుకు పదేళ్ల అధికారంలో ఉండి ఇంత ఇంగితజ్ఞానంలేదా అని కాంగ్రెస్ ప్రశ్నించినది.

## కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నీచరాజకీయాలు

### సోషల్ మీడియాలో తప్పడు పోస్టుపై డిఎస్పీకి నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి భరత్‌ప్రసాద్ ఫిర్యాదు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 12, ప్రభాతవార్త** :కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నేతలు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ఆరోపించారు. రూ. 250 కోట్లతో కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవితో డీల్ కుదిరిందని సోషల్ మీడియాలో వైరల్ కావడంపై ఆయన స్పందించారు. ఈ మేరకు పోస్టుకు కారణమైన బిఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణకుమార్‌పై డీఎస్పీకి భరత్ ప్రసాద్ నాగర్‌కర్నూల్‌లో ఫిర్యాదు చేశారు. స్వేరోస్ పేరుతో తన ప్రతిష్టను దెబ్బతీయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇప్పటికే రూ. 50 కోట్లు ముట్టినట్లు శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద వెయ్యి గజాల జాగా అందినట్లు సోషల్ మీడియాలో పోస్టు వైరల్ కావడంపై ఆయన ఫిర్యాదు చేశారు. తనకు వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్, బిఆర్‌ఎస్ అభ్యర్థులు ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడడం సరికాదని పేర్కొన్నారు.

## పీఎం కిసాన్‌లో 90 లక్షల మంది కొత్త రైతులు చేరిక

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో కొత్తగా మరో 90 లక్షల మంది రైతులైన లబ్దిదారులు చేరారు. ఈ మేరకు వీటి వివరాలను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గత మూడున్నర నెలల్లో 90 లక్షల మంది లబ్దిదారులు కొత్తగా పీఎం కిసాన్ పథకంలో చేరారని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు గత ఏడాది నవంబరు 15వ తేదీ నుండి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను కేంద్రం ప్రారంభించింది.

ఇందులో భాగంగానే 2.60 లక్షల గ్రామ పంచాయితీల పరిధిలో 90 లక్షల మంది రైతులు చేరారని వెల్లడించింది. పీఎం కిసాన్ సమ్మాన్ పథకాన్ని 2019 ఫిబవరి 2వ తేదీన కేంద్రం అమల్లోకి తీసుకొచ్చింది. ఏటా అర్హులైన ఒక్కో రైతుకు 6 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా ఈ మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. 16వ విడత నిధులను తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల క్రితం విడుదల చేశారు. మొత్తంగా 11 కోట్ల మందికి పైగా రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నగదును జమ చేశారు. ఈ పథకం కింద ఇప్పటి వరకూ 3 లక్షల కోట్ల రూపాయలను పంపిణీ చేసింది.

## ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేసినందుకు ఉపాధ్యాయుడి సస్పెన్షన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 12, ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరెళ్లపల్లిలో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు రాము తనకు కేటాయించిన పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా తనకు కేటాయించిన ఎఫ్‌ఎస్‌టి విధులను నిర్లక్ష్యం చేసినట్లు అడిషనల్ కలెక్టర్ రిపోర్టు ప్రకారంగా జిల్లా కలెక్టర్ రవి గుగులోత్ అతనిని ఉద్యోగం నుంచి సస్పెన్షన్ చేశారు. ఎన్నికల ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ ఆకస్మిక తనిఖీలో తన విధులను రాము అనే వ్యాయామ ఉపాధ్యాయుడు నిర్లక్ష్యం చేసినట్లు అడిషనల్ కలెక్టర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు నివేదిక ప్రకారం సస్పెన్షన్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పరిశ్రమల్లోని అన్ని షిఫ్ట్‌ల కార్మికులకు వేతనంతో కూడిన సెలవు వర్తింపచేయాలి

### సిఇఒకు సిపిఎం రాష్ట్ర కమిటీ లేఖ

### మెమోను ఉపసంహరించుకున్న ప్రభుత్వం

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** తెలంగాణలో నేడు(సోమవారం) జరగనున్న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. పరిశ్రమల్లోని అన్ని షిప్టులకు చెందిన కార్మికులకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవును అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) వికాస్ రాజ్‌ను.. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు ఆదివారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన సీఈవో తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు సీపీఎం నేతలు తెలిపారు. నేడు జరగనున్న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో .. రాష్ట్రంలోని పరిశ్రమల్లో పనిచేస్తున్న అన్ని షిప్టుల్లో పనిచేసే కార్మికులకు వేత నంతో కూడిన సెలవును వర్తింప చేయాలని జీవో నంబర్ 222ను విడుదల చేసిందని వారు గుర్తు చేశారు. ఈ జీవో ప్రకారం మే 13న పరిశ్రమల్లోని అన్ని షిప్టుల్లో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవును అమలయ్యేట్టు తగు చర్యలు తీసుకోవాలని సీపీఎం నేతలు సీఈవోని కోరారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా.. కార్మికులకు వేతనంతో కూడి సెలవును మంజూరు చేసినప్పటికీ నేషనల్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్(నాస్కామ్), యాజమాన్య సంఘాలు రెండు షిప్టులకే సెలవును పరిమితం చేయాలని కోరాయని.. దీనికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఎన్నికల కమిషన్ ఆదేశాన్ని సైతం పరిగణనలోకి తీసుకోకుండా మొదటి రెండు షిప్టులకే సెలవును పరిమితం చేస్తూ, నైట్ షిఫ్టు వారికి సెలవును రద్దు చేస్తూ లేబర్ డిపార్ట్‌మెంట్ ద్వారా మెమోనంబర్ 136ను ఈ నెల 2న విడుదల చేసిందని.. ఇది సరైంది కాదని.. హైదరాబాద్‌తోపాటు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమల్లో పనిచేసేవారు పని ప్రదేశంలో కాకుండా వారి స్వంత గ్రామాలోలన ఓటు హక్కును కలిగి ఉన్నారని.. ఈ మెమో ఆధారంగా నైట్‌షిఫ్టు రద్దయితే నైట్ షిఫ్టు డ్యూటీకి హాజరయ్యే వారు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉండదని లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. తక్షణమే స్పందించి అసెంబ్లీ ఎన్నఇకల పోలింగ్ రోజు ఇచ్చినట్టే.. పోలింగ్ జరిగే మే 13న అన్ని పరిశ్రమల్లోని అన్ని షిఫ్టుల్లోని కార్మికులకు వేతనంతో కూడిన పూర్తి సెలవు అమలయ్యేట్టు చర్యలు తీసుకోవాలని కోరారు.

**గతంలో జారీ చేసిన మెమోను ఉపసంహరించిన కార్మిక శాఖ**

సిపిఎం నేతలు పరిశ్రమల్లో పనిచేస్తున్న అన్నిషిఫ్టుల్లోని కార్మికులకు వేతనంతో కూడిన సెలవును అమలు చేయాలని ఆదివారం ఉదయం సీఈవోకి విజ్ఞప్తి చేయగా.. సాయంత్రం మే 2న ప్రభుత్వం జారీ చేసిన మెమో నంబర్ 136ను ఉపసంహారించినట్టు కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని ఉత్తర్వులు జారీ చేశారు.

## మద్యం విక్రేతలపై కేసు.. లిక్కర్ స్వాధీనం

**ఘట్‌కేసర్, మే 12, ప్రభాతవార్త:** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి లిక్కర్ స్వాధీనం చేసుకున్నామని ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో మద్యం అమ్ముతున్నారన్న సమాచారంతో పోలీసులు వెళ్లి తనిఖీ చేశారు. ఇడబ్ల్యుఎస్‌కాలనీలో చింతకింది సత్యనారాయణ (47) స్థానిక మద్యం దుకాణంలో లిక్కర్ కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ఇక్కడ విక్రయిస్తున్నాడని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లఘించి అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని అతని పై కేసు నమోదు చేశారు. అతని వద్ద నుంచి ఇంపియల్ బ్లూ(375 ఎంఎల్) 20 సీసాలు, కేకే విస్కి (180 ఎంఎల్) సీసాలు 25లను సీజ్ చేశామని మొత్తం మద్యం విలువ రూ.13,200 ఉంటుందని సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

కొండాపూర్‌లో మద్యం అమ్మకంపై సమాచారం రావడంతో తనిఖీ చేయగా ఆవుల అంజమ్మ (38) కిరాణం దుకాణంలో మద్యం సీసాలు ఉన్నాయని తెలిపారు. అక్రమంగా మద్యం అమ్ముతూ ప్రభుత్వ ఆదేశాలను ఉల్లఘించారని ఆమెపై కేసు నమోదు చేశారు. రాయల్ స్టాగ్ (180ఎంఎల్) 57 సీసాలు, ఇంపిరియల్‌బ్లూ (180ఎంఎల్) 47 సీసాలు, ఆఫీసర్‌చాయిస్ (180 ఎంఎల్) 40 సీసాలు, కింగ్ ఫిషర్ బీర్స్ 30 సీసాలను సీజ్ చేశామని మద్యం విలువ రూ.33,380 ఉ ంటుందని ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతునా ్నమని ఎస్ఐ రాము తెలిపారు.



ఆదివారం ఇరికందీవికి పడవలపై ఇవిఎంలతో పయనమైన ఎన్నికల అధికారులు

# పడవలపై ఎన్నికల సామాగ్రి తరలింపు

## తిరుపతి జిల్లా ఇరకందీవికి ప్రత్యేక బోట్లలో వెళ్లిన సిబ్బంది

**తడ, మే 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా తడ మండలం ఇరకం దీవికి ఆదివారం ఎన్నికల అధికారులు, భద్రతా దళాలు పడవలపై బయలుదేరారు. భీములవారిపాలెం పడవల రేవు నుంచి ప్రత్యేక బోట్లలో వీరు 12 కిలోమీటర్లు నీళ్లలో ప్రయాణం చేసి ఇరకం దీవిని చేరుకున్నారు. మిగతా గ్రామాల్లో కన్నా ముం దుగానే వీరిని పోలింగ్ స్టేషన్లకు పం పిం చాల్సి రావడంతో జిల్లా అధికారులు ముం దస్తు ఏర్పాట్లు చేశారు. సూళ్లూరుపేటలోని ఇవిఎంల పంపిణీ కేంద్రం నుంచి బస్సులలో బయలుదేరిన వీరు అనంతరం భీములవారి పాలెం నుంచి పడవలపై వెళ్లారు. ఇరకం దీవిలో ట్రాక్టర్ల ద్వారా సిబ్బంది అక్కడి రెండు పోలింగ్ స్టేషన్లకు పయనమయ్యారు. సూళ్లూ రుపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఇరకం దీవిలో రెండు పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయి. ఇప్పటికే అక్కడ పలుమార్లు అధికా రులు పర్యటించి సమస్యాత్మక గ్రామం కావ డంతో ఎప్పటికప్పుడు స్థానిక అధికారులతో మాట్లాడుతున్నారు. 291, 292 నంబర్ల ఈ పోలింగ్‌స్టేషన్‌లలో ఒకచోట 420మంది ఓట ర్లు, మరోచోట 724మంది ఓటర్లు ఉన్నారు. అందులో ఒకటి పూర్తిగా పులికాట్ జాలర్ల కుప్పానికి చెందిన పోలింగ్ స్టేషన్. ఇక్కడ సోమవారం సార్వత్రిక ఎన్ని కలు ప్రశాంతంగా జరపడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారులు తెలి పారు. ముందురోజే దీవికి వెళ్లి అక్కడి పోలింగ్ స్టేషన్ల వద్ద సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

# గుడ్డు కూర.. టమాటా పప్పు

## పోలింగ్ సిబ్బందికి పౌష్టికాహార భోజనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 12:** సార్వత్రిక ఎన్నికల విధులకు ఎంపికైన ఉద్యోగులకు రెండు రోజుల పాటు పౌష్టికాహరంతో కూడిన భోజనాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. అందుకు అనుగుణంగా మెనూ రూపొందించింది. ఎన్నికల సిబ్బందికి వేళకు అహారం అందించే బాధ్యతను పర్యవేక్షించాలని పంచాయతీలు, మున్సి పాలిటీలను ఆదేశించింది. ఆదివారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రితో సిబ్బంది చేరుకోగానే 4 గంటలకు సమోసా,మజ్జిగ, 5 గంటలకు మజ్జిగ లేదా నిమ్మరసం, రాత్రి 7 గంటలకు నుంచి 8గంటల మధ్య భోజనం,ఇందులో అన్నం,కూర,చపాతీ,టమాటా పప్పు,పెరుగు,చట్నీ వడ్డిస్తారు. సోమవారం పోలింగ్ రోజు ఉదయం 6 గంటలకు టీ,రెండు అరటి పండ్లు,ఉదయం 8 నుంచి 9మధ్య క్యారట్,టమాటాతో కూడిన ఉప్మా,పల్లీల చట్నీ, ఉదయం 11,12 గంటల సమయంలో మజ్జిగ, మధ్యాహ్నం ఒంటి గంటకు భోజనం,ఇందులో కోడిగుడ్డు కూర,ఓ కూరగాయ, చట్నీ, సాంబారు, పెరుగు అందిస్తారు. మధ్యాహ్నం 3,4 గంటల సమయాల్లో మజ్జిగ లేదా నిమ్మరసం, సాయంత్రం 5.30 గంటలకు టీ,బిస్కెట్లు ఇస్తారు.

# నాలుగో విడతకు సిద్ధం



**10 రాష్ట్రాల్లో నేడు పోలింగ్**

**96 సీట్లలో 1,717 మంది అభ్యర్థులు**

**ఒడిశా 28, ఎపి 175 సీట్లకు అసెంబ్లీ ఎన్నికలు**

**న్యూఢిల్లీ, మే 12:** నాలుగో విడత లోక్‌సభ స్థానాల ఎన్నికలకు సర్వం సిద్ధంచేసారు. పదిరాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలపరిధిలోని 96 పార్లమెంటరీ స్థానాలు, ఆంధ్రప్రదేశ్‌లోని 175 స్థానాలు, ఒడిశాలోని 28 అసెంబ్లీ స్థానాలకు ఏకకాలంలో ఎన్నికలు జరుగుతున్నాయి. కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలోఅంటే 17 పార్లమెంటు నియోజక వర్గాల్లోని కొన్ని సెగ్మెంట్లలో పోలింగ్ గడువును ఉదయం ఏడునుంచి ఆరుగంటలవరకూ పొడిగించారు. ఈసౌలభ్యం కేవలం తెలంగాణలో మాత్రమేనని ఎన్నికల సంఘం ప్రకటించింది. నాలుగో విడత పోలింగ్‌కు వర్షం అడ్డంకిఅయినా ఏర్పాట్లు కట్టుదిట్టంగాచేసారు. అయితే అంతగా వర్షం రాకపోవచ్చని ఉష్ణోగ్రతలు కూడా సాధారణస్థాయికంటే తక్కువగానే ఉంటాయని వెల్లడించింది. అయితే ప్లస్ మైనస్2 డిగ్రీలకు అటూ ఇటూగా ఉంటుంది. పోలింగ్ కేంద్రాలవద్ద మంచి నీరు, షామియానా, ఫ్యాన్లు కూడా ఏర్పాటు చేసారు. మూడో విడతపోలింగ్ సజావుగా శాంతియుతంగా సాగింది. మొత్తం 20 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఇప్పటి వరకూ 283 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పోలింగ్ పూర్తిచేసారు. నాలుగో విడతలో సాధారణ 64, ఎస్టీ 12, ఎస్సీ 20 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ఇక అంధ్రప్రదేవ్‌లోని 139 జనరల్‌స్థానాలు, ఏడు ఎస్టీ, 29 ఎ స్సీ స్థానాలకు సైతం ఎన్నికలు జరుగుతాయి. ఒడిశా అసెంబ్లీలోని 28 స్థానాల్లో 11 జనరల్, ఎస్టీ14, ఎస్‌సి3 స్థానాలకు కూడా ఎన్నికలు జరుగుతున్నాయి.

మొత్తం 1717 మంది లోక్‌సభ ఎన్నికలపరిధిలో ఉన్నారు. పార్లమెంటుస్థానంలో సగటున 18 మంది పోటీలో ఉన్నారు. మొత్తం 19 లక్షలమంది పోలింగ్ షిబ్బంది 17.7 కోట్లమంది ఓటు హక్కు వినియోగించుకునే విధం గా విధుల్లో నియమితులయ్యారు. మొత్తం 1.92 లక్షల పోలింగ్‌కేంద్రాల్లో వీరు విధుల్లోకి వసానతరు. మొత్తం 17.70 కోట్లమంది ఓటర్లలో 8.97 కోట్లమంది పురు షులు 8.73 కోట్లమంది మహిళలు న్నారు. మొత్తం 12.49 లక్షలమంది 85 ఏళ్లకుపైబడినారున్నారు. 19.99 లక్షలమంది వైకల్యం ఉన్న ఓటర్లు ఉన్నారు. వారికి ఇంటినుంచే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశాలున్నాయి. మొత్తం 364 మంది పరిశీలకులు 126 మంది జనరల్; 709 మంది పోలీస్, 168 మంది వ్యయపరిశ్శలకులు విధుల్లో ఉన్నారు. మొత్తం 4661 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 4438 స్టాటిక్ నిఘా టీమ్‌లు, 1710 విడియో నిఘా బృందాలు, 934 విడియో సమీక్షా టీమ్‌లు పనిచేస్తున్నాయి. మొత్తం 1016 ఇంటర్‌స్టేట్, 121 అంతర్జాతీయ సరిహద్దు చెక్‌పోస్టుల్లో కఠినమైన నిఘాను ఉంచారు. అక్రమమద్యం, డ్రగ్స్, నగదు, ఉచితాలు వంటివాటిపై అన్ని రూట్లలోను నిఘా పెంచారు.పోలింగ్ తీరుకు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు అందిస్తామని, మూడోదశనుంచి ఓటర్ టర్నౌట్ యాప్‌ను అప్‌డేట్‌చేసామని ప్రతిదశలోను సగటు పోలింగ్ వివరాలను అందిస్తామని వెల్లడించింది.

దశలవారీగాను, రాష్ట్రాలవారీగాను, అసెంబ్లీ సెగ్మెంట్, పార్లమెంటు నియోజకవర్గం వారీగా ఓటింగ్ సరళి యాప్‌లో అందుబాటులో ఉంటుందని కమిషన్‌ప్రకటించింది. ప్రతి రెండు గంటలకు ఒకపర్యాయం రాత్రి ఏడు గంటలవరకూ ఈ వివరాలు అందుతాయని కమిషన్ వివరించింది. లోక్‌సభ నియోజకవర్గాలపరంగా ఆంధ్రప్రదేశ్‌లో 25, తెలంగాణలో 17, బీహార్‌లో ఐదు, జార్ఖండ్‌లో నాలుగు, మధ్యప్రదేశ్‌లో ఎనిమిది, మహారాష్ట్రలో 11, ఒడిశాలో నాలుగు,యుపిలో 13, పశ్చిమ బెంగాల్‌లోఎనిమిది, జమ్ముకాశ్మీర్‌లో శ్రీనగర్ సీటుకు పోలింగ్ జరుగుతుంది. యుపినుంచి కన్నౌజ్ స్థానంలో యుపి మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్‌పోటీచేస్తుండే జార్ఖండ్‌లోని కుంతి నియోజకవర్గంనుంచి కేంద్ర మంత్రి అర్జున్‌ముండా, బెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి బాలివుడ్ నటుడు శత్రుఘ్నసిన్హా, బెర్హంపూర్‌నుంచి ఆధిర్‌రంజన్‌చౌదరి, యూసఫ్‌పఠాన్, రాజంపేటనుంచి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, హైదరాబాద్‌నుంచి మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీలు పోటీలో ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాల ఎన్నికల బరిలో ప్రముఖులు వీరే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 12:**తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ పోరుకు వేళ అయింది. సోమవారం జరిగే ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామగ్రితో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోగా... ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎక్కడిక్కడి నుంచో ప్రజలు పెద్ద ఎత్తున తమ స్వస్థలాలకు బయల్దేరి వెళ్తున్నారు. ఏపీలో 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతుండగా, తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలు,సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక జరగనుంది. కాగా, తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు బరిలో నిలిచారు. ఏపీలో అసెంబ్లీ బరిలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు(కుప్పం), వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల),జనసేన అధినేత పవన్ కల్యాణ్(పిఠాపురం),నారా లోకేశ్ (మంగళగిరి), బాలకృష్ణ(హిందూపురం), జైభారత్ పార్టీ చీఫ్ వీవీ లక్ష్మీనారాయణ(విశాఖ నార్త్), జనసేన నేత నాదెండ్ల మనోహర్(తెనాలి), సుజనా చౌదరి(విజయవాడ పశ్చిమ), నారాయణ(నెల్లూరు పట్టణం), రఘు రామకృష్ణరాజు (ఉండి), కన్నా లక్ష్మీనారాయణ(సత్తెనపల్లి) పోటీ చేస్తుండగా... లోక్‌సభ బరిలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల(కడప), బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి(రాజమహేంద్రవరం),మాజీ సిఎం ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి(రాజంపేట), బిజెపి నేత సిఎం రమేశ్(అనకాపల్లి), ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఏ పాల్(విశాఖ) బరిలో ఉన్నారు. తెలంగాణలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి(సికింద్రాబాద్), బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ (కరీంనగర్),మాజీ మంత్రి ఈటల రాజేందర్ (మల్కాజ్‌గిరి),మాజీ మంత్రి కాంగ్రెస్ నేత దానం నాగేందర్(సికింద్రాబాద్),ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ(హైదరాబాద్), బిజెపి నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి (చేవెళ్ల), మాజీ ఐపిఎస్ అధికారి,బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్(నాగర్‌కర్నూల్), బిఆర్ఎస్ నేత నామా నాగేశ్వరర్‌రావు(ఖమ్మం) నుంచి పోటీ చేస్తున్నారు.

## ఎపికి వెళ్లే ఓటర్ల కోసం

# విజయవాడ రూట్‌లో మరో 140 ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగించుకు నేందుకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఏపీకి ఇప్పటికే 590 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేయగా, తాజాగా హైదరాబాద్ విజయవాడ రూట్‌లో మరో 140 సర్వీసులను ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ కోసం పెట్టడం జరిగింది. ఆయా బస్సుల్లో దాదాపు 3 వేలకు పైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. విజయవాడ రూట్ వైపునకు వెళ్లే ప్రయాణికులు ఈ ప్రత్యేక సర్వీస్‌లను వినియోగించుకోవాలని సంస్థ కోరుతోంది. టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం టీఎస్‌ఆర్‌టిసి.ఇన్ వెబ్‌సైట్‌ని సంప్రదించాలని కోరింది. అలాగే, హైదరాబాద్ నుంచి జిల్లాలకు 1500 ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ఈ బస్సులను తిప్పుతోంది. ప్రయాణికుల రద్దీని బట్టి ఎప్పటికప్పుడు బస్సులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని క్షేత్రస్థాయి అధికారులను యాజమాన్యం అదేశించింది. ఈ ప్రత్యేక బస్సుల్లో సురక్షితంగా సొంతూళ్లకు వెళ్లి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరింది.

# పోలింగ్ డే.. కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

## పోలింగ్ సిబ్బంది, ఉద్యోగులకు 14న ఆన్‌డ్యూటీగా పరిగణింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 12:**సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం(13వ తేదీ) కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోలింగ్ సిబ్బంది, ఉద్యోగులకు మంగళవారం(14వ తేదీ) ఆన్ డ్యూటీగా పరిగణించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధా నాధి కారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 14వ తేదీ(మంగళవారం) ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసి వేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు మినహా మిగతా అన్ని చోట్లా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది.

# ఐదో విజయం సాధించిన ఆర్సీబి

## 47 పరుగుల తేడాతో పోరాడి ఓడిన ఢిల్లీ కేపిటల్స్



**బెంగళూరు, మే 12:** ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారుతున్నవేళ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా ఐదో విజయం సాధించింది. కీలకమైన రెండుపాయింట్ల కోసం జరిగిన పోరులో ఢిల్లీకేపిటల్స్ చిత్తుగా ఓడింది. తొలుత రజత్‌పాటిదార్ 52, విల్‌జాక్స్ 41 విధ్వంసంలో ఆర్సీబీ భారీ స్కోరుచేయగా ఛేదనలో ఢిల్లీ ఆదినుంచి తడబడింది. బెంగళూరు బౌలర్లు ఫీల్డర్లజోరుతో వరుసగా వికెట్లు కోల్పోయి 140కే కుప్పకూలింది.దీనితో 47 పరుగుల తేడాతో ఆర్సీబీ విక్టరీ నమోదు చేసింది. కెప్టెన్ రిషబ్‌పంత్‌గైర్హాజరీలో పగ్గాలు అందుకున్న అక్షర్‌పటేల్ 57, అర్ధశతకంతో చెలరేగినా ఢిల్లీని గెలిపించలేకపోయాడు. వరుసగా ఐదో విజయంనమోదుచేసిన డుప్లెసిస్ సేన 12 పాయింట్లు రాబట్టి ఐదోస్థానానికిచేరింది. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ 186 పరుగులుచేసింది. అనంతరం ఛేదనకు దిగిన ఢిల్లీ ఇన్నింగ్స్ తబడడింది. తొలి ఓవర్‌లోనే ఇంపాక్ట్‌ప్లేయర్ డేవిడ్ వార్నర్ ఒకే ఒక్కపరుగుకు ఔట్ అయ్యాడు. ఆతడితోమొదలువచ్చినవాళ్లు వచ్చినట్లు డగౌట్‌కు బారులుతీరి మరీ వెళ్లారు. యశ్‌దయాళ్ ఓవర్లో నాన్‌స్ట్రైకర్ జేక్‌ఫ్రేజర్ మెక్‌గుర్క్ 21 పరుగులుచేసి దురదృష్టంకొద్దీ రనౌట్‌గా వెళ్లాడు. అంతకుముందు బంఇకి అభిషేక్‌పోరెల్ ఏడు పరుగులకేక్యాచౌట్ అయ్యాడుఏ. తర్వాత సిరాజ్ బౌలింగ్‌లో కుమార కుషాగ్రా రెండు పరుగులుచేసి ఎల్బీగా చిక్కాడు. దాంతో 30 పరుగులకే ఢిల్లీ నాలుగు వికెట్లునష్టపోయింది. ఈతరుణంలో ఢిల్లీని గట్టునపడేసేందుకు షాహోప్ 27 పరుగులుచేసాడు. కెప్టెన్ అక్షర్‌పటేల్‌లు 57 పరుగులతో ఐదో వికెట్‌కు 56 పరుగులు జోడించారు. ప్రమాదకరంగా మారుతున్న ఈజోడీని విడదీసిన ఫెర్గూసన్ ఢిల్లీని ఓటమి అంచుల్లోకి నెట్టాడు. గ్రీన్ ఓవర్‌లో లేని పరుగుకు యత్నించిన ట్రిస్టన్ స్టబ్స్ మూడుపరుగులకే రనౌట్ అయ్యాడు. దీనితో 90 పరుగులవద్ద ఢిల్లీ ఆరో వికెట్ నష్టపోయింది. అక్షర్‌పటేల్ పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడి ఢిల్లీస్కోరును 120 దాటించాడు. అయితే బంతి అందుకున్న దయాల్ ఆతడిని వెనక్కిపంపి ఆర్సీబీని గెలుపు ముందు నిలిపాడు. చివరి ఓవర్‌లో తొలిబంతికే దయాల్‌కుల్దీప్‌యాదవ్‌ను ఆరుపరుగులకే బౌల్డ్‌చేయడంతో ఢిల్లీ 140 పరుగులకు ఆలౌట్ అయింది. దీనితో ఆర్సీబీ 47 పరుగుల తేడాతో గెలుపొంది ప్లేఆఫ్స్ బరిలోకి వచ్చేసింది. ప్లే ఆఫ్స్ ఆశలు క్షీణించిన వేళ ఆర్సీబీ బెంగళూరు బ్యాటర్లు చితక్కొట్టారు. చిన్నస్వామి స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను ఉతికేస్తూ ఆర్సీబీ రజత్‌పాటిదార్ 52 విధ్వంసం చేసాడు. 36 పరుగులకే ఫాఫ్‌డుప్లెసిస్ ఆరు, విరాట్‌కోహ్లీ 27 పరుగులతో వెనుదిరగడంతో ఒత్తిడిలోపడిన ఆర్సీబీని ఆదుకున్నాడు. అర్ధసెంచరీతో చెలరేగిన పాటిదార్ డేంజరస్‌విల్‌జాక్స్ 41పరుగులతో 88 పరుగులుజోడించాడు. చివరిలో కామెరూన్‌గ్రీన్ 30 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆర్సీబీ ప్రత్యర్థిముందు 188 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఢిల్లీ బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2/31, రసిక్ సలాం 2/23 వికెట్లుతీసి రాణించారు.

# ఎన్నికల విధులకు గైర్హాజరు.. 48 మంది ఉద్యోగులపై కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 12:** నల్లగొండ జిల్లా దేవరకొండలో 48 మంది ఉద్యోగులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో... ఎన్నికల విధులకు గైర్హాజరైన ఉద్యోగులపై దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గైర్హాజరైన ఉద్యోగులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం పోలింగ్ జరగనున్న తరుణంలో దేవరకొండకు అదనపు పోలీసులు,కేంద్ర బలగాలు పంపాలంటూ ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ లేఖ రాసింది. కాంగ్రెస్ ఇక్కడ అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని తగినచర్యలు తీసుకోవాలని కోరింది.

# భగ్గుమన్న బుల్లెట్ పెట్రోల్ టాంకర్

## కానిస్టేబుల్ సహా 9 మందికి తీవ్రగాయాలు

### ముగ్గురి పరిస్థితి ఆందోళనకరం

**హైదరాబాద్ (చార్మినార్), మే 12, ప్రభాతవార్త :** పాతబస్తీలోని ఓ రహదారిలో ఆకస్మాత్తుగా బుల్లెట్ వాహనం పెట్రోల్ ట్యాంక్ పేలటంతో పది మందికి మంటలు అంటుకుని తీవ్రగాయాలు పాలైన సంఘటన ఆదివారం భవానీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.గాయపడిన పది మందిలో ముగ్గురు పరిస్థితి ఆందోళనగా ఉంది.హైదరాబాద్ పాతబస్తీ వాసులను ఈ ఘటన కలచి వేచింది.భవానీనగర్ పోలీసుల కథనం ప్రకారం....పాతబస్తీ మొగల్‌పుర అస్లాం ఫంక్షన్‌హాల్ రహదారి మీదుగా ఆదివారం సాయంత్రం జహంగీర్‌నగర్‌కు చెందిన సాలెహ్ సిద్ బుల్లెట్ వాహనంపై వెళుతున్నాడు.అదే సమయంలో బుల్లెట్ వాహనంపై వెళుతున్న సమయంలో ఆకస్మాత్తుగా మంటలు లేచాయి.మంటలను పెట్లాబూర్జు సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌కు చెందిన ఎఆర్ ఓ కానిస్టేబుల్ సందీప్‌తో పాటు మరో కొంత మంది కలిసి మంటలను ఆర్పుతున్నారు.మంటలపై వాటర్ పైపుతో నీరును చల్లి ఆర్పుతున్న సమయంలో ఆకస్మాత్తుగా బుల్లెట్ వాహనానికి చెందిన పెట్రోల్ ట్యాంకర్ పేలింది.ఈ సంఘటనలో మంటలు ఆర్పుతున్న వారిలో పది మందికి మంటలు అంటుకున్నాయి.ఈ ప్రమాదంలో హైదరాబాద్ పాతబస్తీకి చెందిన షౌకత్ అలీ (35),నదీం (35),అబ్దుల్ రహీం (27)లకు 99 శాతం వరకు గాయలు అయ్యాయి.చార్మినార్ సమీపంలోని అస్రా ఆసుపత్రి చికిత్స పొందుతున్నవీరి ముగ్గరు పరిస్థితి ఆంధోళన కరంగా ఉంది.పెట్లాబూర్జు సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌కు చెందిన ఎఆర్ ఓ కానిస్టేబుల్ సందీప్,పాతనగరానికి చెందిన హుస్సేన్ ఖాలీద్ (18),షేక్ ఖాదర్ (25)లకు 50 శాతం వరకు గాయాల పాలయ్యారు.సైదా షేక్,ఖాజా పాషా,షేక్ అబేద్,అజీజ్ ఖాన్‌లకు స్వల్ప గాయాలు అయ్యాయని భవానీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. పాతబస్తీ చార్మినార్ సమీపంలోని అస్రా ఆసుపత్రిలో వీరంతా చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే జాఫర్ మెహరాజ్ పరామర్శించారు.బుల్లెట్ పెట్రోల్ ట్యాంకర్ పేలిన సంఘటనలో పలు వాహనాలు కాలి పోయాయి.ఈ కేసును భవానీనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



బుల్లెట్ పెట్రోల్ ట్యాంకర్ పేలిన ఘటనలో వాహనాలు కాలిపోతున్న దృశ్యం

# యాసంగి నూకలు ఎట్లా?.. బాయిల్డ్ రైస్‌తోనే అసలు తంటా

**క్వింటాలుకు రూ.500 నష్టం**

**మిల్లింగ్‌లో నూకల శాతం ఎక్కువ**

**ఏంచేయాలనే దానిపై అధికారుల మల్లగుల్లాలు**



**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** యాసంగి నూకలపై తెలంగాణ సర్కార్ మల్లగుల్లాలు పడుతోంది. ఈ యాసంగి సీజనులో వరి ధాన్యం మిల్లింగ్‌లో ఎక్కువ శాతం నూకలు రావడంతో వాటిని ఏం చేయాలనేదానిపై తర్జనభర్జన పడుతోంది. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యంలో నూకల శాతం ఎక్కువ కావడంతో క్వింటాలుకు దాదాపు 500 రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వస్తోంది. సాధారణంగా క్వింటాలు ధాన్యం మిల్లింగ్ చేస్తే 50 కిలోల బియ్యం, 17 కిలోల నూకలు వస్తాయి. అదే యాసంగి పంట అయితే క్వింటాల్ వరి ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే 34 కిలోల నూకలు వస్తాయి. దీంతో 34 నుండి 36 కిలోల వరకూ మాత్రమే బియ్యం వస్తాయి. బియ్యాన్ని ఎఫ్‌సిఐకు లెవీగా ఇవ్వనుండగా, నూకలను ఏం చేయాలనే దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ యాసంగి సీజనులో 75.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా యాసంగిలో 66.06 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. తద్వారా 1 కోటి 20 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో మిల్లర్లు, ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయగా పోను, మరి కొంత తమ అవసరాల కోసం రైతులు ఉంచుకోగా, మిగిలిన సగం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తాయని అందనా.

ఇందులో కేంద్రం తీసుకునే ధాన్యానికి (బియ్యం) అయ్యే మొత్తాన్ని రాష్ట్ర సర్కార్‌కు రీయింబర్స్‌మెంట్ చేస్తుంది. ఇది పోను మిగిలిన దాదాపు 60 లక్షల టన్నులను రాష్ట్రం భరించాల్సి ఉంటుంది. గత యాసంగి మార్కెటింగ్ సీజనులో రాష్ట్రం మొత్తం మీద ప్రభుత్వం 68.84 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. కాగా యాసంగి ధాన్యం సేకరణకు సంబంధించి మద్దతు ధర కింద గ్రేడ్ ఎ ధాన్యానికి క్వింటాలుకు 2,203 రూపాయలు, సాధారణ ధాన్యానికి 2,183 రూపాయలకు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కాగా 2021-22 యాసంగి సీజనులో తెలంగాణ నుండి బాయిల్డ్ బియ్యం సేకరణను కేంద్రం నిలిపివేసింది. కేవలం ముడి బియ్యాన్ని మాత్రమే సేకరిస్తోంది. అయితే ప్రస్తుత యాసంగి, వచ్చే వానాకాలం సీజన్లకు గాను తెలంగాణ నుండి 30 లక్షల టన్నుల బాయిల్డ్ రైస్ ను సేకరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో సాగైన పంటలో 75.40 లక్షల టన్నుల ధాన్యం సేకరణ చేపట్టేందుకు అనుమతించిన విషయం తెలిసిందే. అయితే గత రెండు సీజన్లల్లో 30 లక్షల టన్నుల వరక బాయిల్డ్ రైస్, మిగిలినవి రా రైస్ తీసుకునేందుకు కేంద్రం ముందు వచ్చింది. మరోపక్క ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి వాటిని రైస్ మిల్లులకు మిల్లింగ్ నిమిత్తం పంపుతుంది. మిల్లింగ్ తర్వాత బియ్యం స్టాక్‌ను భారత ఆహార సంస్థకు అప్పగిస్తుంది. ఇందుకుగాను భారత ఆహార సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి కనీస మద్దతు ధరల ప్రకారం అందుకయ్యే మొత్తాన్ని రీయింబర్స్ చేస్తుంది. దీంతో ముడి బియ్యం ఉత్పత్తి అయినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ క్వింటాల్ వరిపై 60 కిలోల వరకూ మాత్రమే రీయింబర్స్‌మెంట్ పొందుతుంది. కేంద్రానికి రా రైస్ సరఫరా చేసిన తర్వాత ధాన్య సేకరణ, మిల్లింగ్, వ్యాట్, మార్కెట్ ఫీజులు, నిర్వహణ ఖర్చులు, గన్నీ బ్యాగ్స్, హమాలీల చార్జీలు, మండి లేబర్ చార్జీలు, ఆర్‌డీ సెస్, బియ్యం సబ్సిడీ తదితర వాటికయ్యే మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చెల్లిస్తుంది. అయితే అసలు సమస్య నూకలతోనే రాష్ట్ర సర్కార్‌కు పెద్ద భారంగా తయారైంది.

# పిల్లలు డీహైడ్రేషన్‌కి గురి కాకుండా..



ఎండాకాలంలో చిన్నారులు ఆటల్లో పడి ఎండ తీవ్రత తమపై పడుతుందన్న విషయాన్ని పట్టించుకోరు. ఫలితంగా డీహైడ్రేషన్‌కి గురవుతారు. అలాగని చిన్నారుల మానసిక వికాసానికి తోడ్పడే ఆటల నుంచి వారిని దూరం చేయలేం కదా.. అందుకే ఎండ ప్రభావం వారిపై పడకుండా.. వారు డీహైడ్రేషన్‌కి గురికాకుండా..కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

**ఇవీ డీహైడ్రేషన్ లక్షణాలు..**

అధిక ఉష్ణోగ్రతల్లోనూ శరీరం చల్లగా ఉండేందుకు చర్మం అధిక మొత్తంలో చెమట ఉత్పత్తి చేస్తుంది. అయితే ఇలా చెమట ద్వారా శరీరంలోని నీరు, లవణాలు అధికమొత్తంలో బయటకు వెళ్లిపోతే డీ హైడ్రేషన్‌కి గురవుతాం. వేసవిలో చిన్నారులు డీహైడ్రేషన్‌కి గురవుతున్నారనే విషయాన్ని మనం ముందుగానే గుర్తించవచ్చు. నీరసంగా కనిపించడం, నోరు పొడిగా తయారవడం, మూత్రవిసర్జన తక్కువగా ఉండడం, వాంతులు చేసుకోవడంతో పాటు చిరాగ్గా ఉన్నట్టు కనిపిస్తే.. వారు డీహైడ్రేషన్‌కి గురవుతున్నట్లుగా గుర్తించాలి. ఈ సమయంలో వారిని ఆటలకు కాస్త బ్రేక్ ఇవ్వమని చెప్పి నీరు, మజ్జిగ, పండ్లు వంటివి వారికి అందించాలి. అవసరమైతే వైద్యున్ని సంప్రదించాల్సి ఉంటుంది.

**15 నుంచి 20 నిమిషాలకోసారి...**

శరీరం నుంచి చెమట ద్వారా బయటకు వెళ్లిపోయిన నీటి లోటును ఎప్పటికప్పుడు భర్తీ చేయాల్సి ఉంటుంది. లేదంటే డీ హైడ్రేషన్ సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే చిన్నారులను దాహం వేస్తున్నా వేయకపోయినా.. ప్రతి పావుగంట నుంచి ఇరవై నిమిషాలకోసారి గ్లాసు నీటిని తాగమని వారికి అందించాలి. ఎప్పుడూ నీటిని తాగడానికి చిన్నారులు అంత ఆసక్తి చూపించకపోవచ్చు. అందుకోసం మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, కీరా-పండ్ల ముక్కల్ని నీటిలో వేసి అందించడం వంటివి కూడా అవసరం. అలాగే నీటిశాతం ఎక్కువగా ఉన్న పుచ్చ, తర్బూజా లాంటి పండ్లను కూడా వారికి అందించాలి. వేసవిలో కూల్‌డ్రింక్‌లను చిన్నారులకు అందించకపోవడమే మంచిది. ఎందుకంటే వీటిలో ఉండే కెఫీన్ సహా ఇతర పదార్థాలు చిన్నారుల్లో డీహైడ్రేషన్‌కు కారణమవుతాయి.

**.. ఇవి కూడా ...** ★. వేసవిలో ఎక్కువ సమయం ఆటల్లోనే గడిపే చిన్నారుల వస్త్రధారణ



విషయంలో కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వీలైనంత వరకు వారికి లేత రంగుల్లో ఉన్న నూలు వస్త్రాలనే తొడగాలి. అవికూడా వదులుగా ఉండేలా చూసుకోవాలి. అప్పుడే అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వారిపై పడకుండా ఉంటుంది.

★ నాలుగు నుంచి ఐదు గంటలపాటు ఏమీ తినకుండా, తాగకుండా ఇన్నారులు ఉన్నట్లైతే వారు డీ హైడ్రేషన్‌కి గురయ్యే అవకాశం ఉంది.కాబట్టి వారికి సరైన సమయానికి ఆహారం, నీరు అందించాలి.

# ముచ్చటగా మూడోసారి అంతరిక్షంలోకి..

భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ గురించి తెలియని వారుండరు. కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో ఇండో-అమెరికన్ మహిళగా ఖ్యాతి గడించారామె. ఇప్పటికే రెండుసార్లు అంతరిక్ష యానం చేసొచ్చిన సునీత.. మళ్లీ రోదసీ యాత్రకు సిద్ధమవుతున్నారు. నాసా రూపొందించిన స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ముచ్చటగా మూడోసారి అంతరిక్షంలోకి దూసుకెళ్లనున్న ఈ మహిళా వ్యోమగామి గురించి కొన్ని ఆసక్తికర విశేషలు తెలుసుకుందాం..

**మూడోసారి...** నాసా తన కమర్షియల్ ప్రోగ్రామ్‌లో భాగంగా తొలి మానవ సహిత స్పేస్‌క్రాఫ్ట్‌ను అంతరిక్షంలోని పంపేందుకు సిద్ధమంది. ఇందులో సునీతా మిలియమ్స్‌తో పాటు మరో వ్యోమగామి బచ్ విల్‌మోర్ అంతరిక్ష యానం చేయనున్నారు. ఈ స్పేస్‌క్రాఫ్ట్ ఫ్లోరిడాలోని స్పేస్ లాంచ్ కాంప్లెక్స్-41 నుంచి రోదసీలోకి దూసుకెళ్లనుంది. ఈ రాకెట్‌లో వీరిద్దరూ ప్రయాణించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రా (ఐఎస్ఎస్)నికి చేరుకొని.. అక్కడ వారం రోజుల పాటు ఉండనున్నారు. ఇలా ఈ ప్రయోగం ద్వారా స్పేస్‌క్రాఫ్ట్ శక్తి సామర్థ్యాల్ని నాసా పరిశీలించనుంది. ఈ పర్యటన విజయవంతమైతే.. అంతరిక్ష కేంద్రానికి సిబ్బందితో కూడిన మిషన్ల కోసం స్టార్‌లైనర్‌ను సర్టిఫై చేసే ప్రక్రియను నాసా ప్రారంభిస్తుంది. ఇలా ఈ పర్యటనతో ముచ్చటగా మూడోసారి అంతరిక్ష యాత్ర చేయనున్నారు సునీత. ప్రస్తుతం ఇందుకోసం శిక్షణ తీసుకుంటున్నారామె.

**వాళ్లే నా స్ఫూర్తి ! ...** అమెరికాలోని బహాయో పట్టణంలో 1965లో జన్మించారు. సునీత. ఆమె తండ్రి గుజరాతీ. తల్లి స్లోవేనియన్. మసాచుసెట్స్‌లోని నీధమ్ హైస్కూల్‌లో స్కూలింగ్ పూర్తిచేసిన ఆమె. యూఎస్‌లోని నావల్ అకాడమీలో ఫిజిక్స్‌లో డిగ్రీ పూర్తిచేశారు. ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ పూర్తిచేసిన సునీత. తొలుత అమెరికన్ నావికా దళంలో ఉద్యోగానికి ఎంపికయ్యారు. డైవింగ్ ఆఫీసర్‌గా కొన్నాళ్ల పాటు పనిచేసిన ఆమె.. అంతరిక్షంపై మక్కువతో 1998లో రోదసీ యానానికి సంబంధించిన శిక్షణ తీసుకున్నారు. అయితే వ్యోమగామి కావాలన్న తన కలకు తన తల్లిదండ్రులే స్ఫూర్తి అంటూ ఓ సందర్భంలో పంచుకున్నారు సునీత. అమ్మానాన్నలు యూఎస్‌ఎకి వలస వచ్చాక ఇక్కడ స్థిరపడడానికి చాలా కష్టపడ్డారు. వాళ్ల కష్టాన్ని కళ్లారా చూసిన నేను.. చదువుపై మరింత దృష్టి పెట్టాను. వాళ్ల స్ఫూర్తి, ప్రోత్సాహమే నేను అంతరిక్ష రంగంలోకి అడుగుపెట్టేందుకు దోహదం చేసింది. మన జీవితం ఎప్పుడూ మనం అనుకున్నట్లు ముందుకు సాగదని కొంతమంది నాతో అనేవారు. కానీ వ్యోమగామిగా స్థిరపడాలనుకున్న ఆలోచన పుట్టాక.. నాకు నచ్చేలా నా జీవితాన్ని మలచుకోవాలని సంకల్పించుకున్నా. ఈ పట్టుదలే నా కల నెరవేర్చింది.. అంటారామె.



**భగవద్గీత వెంట తీసుకెళ్లా .. !** నాసా వ్యోమగామిగా ఇప్పటికే రెండుసార్లు అంతరిక్ష యాత్ర చేశారు సునీత. తన తొలి పర్యటనలో భాగంగా 2006 డిసెంబరు నుంచి 2007 జూన్ వరకు.. సుమారు ఏడు నెలల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో గడిపారామె. ఈ సమయంలోనే 29 గంటల 17 నిమిషాల పాటు ఐఎస్ఎస్ వెలుపల నాలుగుసార్లు స్పేస్‌వాక్ చేశారు. ఇది అప్పట్లో రికార్డుగా నిలిచింది. ఇక 2012లో రెండోసారి అంతరిక్ష యాత్రకు వెళ్లారు సునీత. ఈ క్రమంలో నాలుగు నెలల పాటు ఐఎస్ఎస్‌లోనే గడిపిన ఆమె.. అక్కడి ఆర్బిటింగ్ ల్యాబొరేటరీపై పరిశోధనలు చేశారు. ఈ సమయంలోనూ అంతరిక్షంలో నడిచిన ఆమె.. మొత్తంగా 50 గంటలు 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ చేసి.. ఎక్కువ సమయం స్పేస్‌వాక్ చేసిన రెండో మహిళా వ్యోమగామిగా చరిత్రకెక్కారు ఇలా రెండు స్పేస్‌ట్రిప్స్‌తో కలిపి మొత్తంగా 322 రోజులు అంతరిక్షంలో గడిపారు సునీత. అయితే తన మొదటి అంతరిక్షయాత్రలో భాగంగా తన వెంట మినీ భగవద్గీత పుస్తకం తీసుకెళ్లానని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారామె.



**వ్యాయామం మానలేదు ..** రెండు స్పేస్‌టూర్లలో భాగంగా తాను అంతరిక్షంలో గడిపిన 322 రోజుల్లో ఒక్క రోజు కూడా వ్యాయామం మానలేదని చెబుతున్నారు సునీత. అంతరిక్షంలో పగలు, రాత్రులు ఒకేలా ఉంటాయి. అందుకే గ్రీన్‌విచ్ కాలమానాన్ని అనుసరిస్తూ మా పనుల్ని షెడ్యూల్ చేసుకునేవాళ్లం. ఇక వినోదం కోసం నేను వంటల ప్రోగ్రామ్స్ ఎక్కువగా చూసేదాన్ని. అలాగే డైరీ రాసుకోవడం, ఫొటోగ్రఫీ. ఇలా నా అభిరుచులపై ఎక్కువ దృష్టి పెట్టేదాన్ని. అంతేకాదు. . అంతరిక్షం నుంచి తరచూ మా కుటుంబ సభ్యులతోనూ మాట్లాడేదాన్ని. ఇక స్పేస్‌లో రోజువారీ వ్యాయామాలు తప్పనిసరి. ఇవే మన ఆరోగ్యానికి, ఎముకల దృఢత్వానికి మేలు చేస్తాయి. అందుకే అంతరిక్షలనూ వ్యాయామ రోటీన్‌ని కొనసాగించా. ఎక్కువగా కారిడయో వ్యాయామల్ని సాధన చేసేదాన్ని. అంటూ మరో సందర్భంలో పంచుకున్నారీ లేడీ ఆస్ట్రోనాట్.

**సేవకు సత్కారాలు...** ఇలా అంతరిక్ష రంగంలో సునీత చేసిన సేవలకు గుర్తింపుగా పలు అవార్డులు, రివార్డులు, మెడల్స్ అందుకున్నారామె. నేవీ కమెండేషన్ మెడల్, నాసా స్పేస్‌ఫ్లైట్ మెడల్, స్లోవేనియా ప్రభుత్వం నుంచి గోల్డెన్ ఆర్డర్ ఫర్ మెరిట్స్, గుజరాత్ లాజికల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న ఆమెను. భారత ప్రభుత్వం పద్మభూషణ్, పురస్కారం సత్కరించింది. నావల్ అకాడమీలో చదువుకొనే సమయంలోనే మైఖేల్ విలియమ్స్‌తో సునీతకు ఏరనపడిన పిరచయం.. వీరిదనదరి పెళ్లికి దారితీసింది. సునీతా మిలియమ్స్‌ని ఆమె ఆత్మీయులు, స్నేహితులు 'సుని' అని ముద్దుగా పిలుచుకుంటారట.

# మనసు స్థిరంగా..



మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్. చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తున్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి వీటన్నింటినీ జయించాలంటే మనసు స్థిరంగా ఉంచుకోవాల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగా ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగి, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం.

# ముఖంపై గీతలు..



మేకప్ సరిగా వేసుకోకపోతే ముఖంపై గీతలు కని పిస్తాయి. మేకప్ త్వరగానూ పోతుంది. అలాకాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు.

★ ముందు నిర్జీవంగా మారిన చర్మానికి తగిన తేమ అందించి మేకప్‌కి అనువుగా మార్చుకోవాలి. ఇందుకోసం పావుకప్పు పెసరపిండిలో కాసిని పాలు పోసి ఈ మిశ్రమంతో ముఖాన్ని స్క్రబ్ చేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటి నీళ్లతో ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాస్తే సరి. మృతకణాలు తొలగి చర్మం తాజాగా, ఆరోగ్యంగా కనిసిస్తుంది. మేకప్ వేస్తే నిండుగా ఉంటుంది.

★ ముఖంపై ప్యాచులూ, గీతలూ, మచ్చలూ కనిపించకూడదంటే పౌడర్ ఆధారిత కీన్సలర్లు, మ్యాటిఫైయింగ్ సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండండి. బదులుగా ద్రవరూపంలో ఉన్నవాటిని మాత్రమే వాడండి. కన్సీలర్, ప్రైమర్‌లని వాడేందుకు తడి స్పాంజిని వినియోగించడం వల్ల సరిగ్గా పరచుకుంటాయి.

★ నీటి ఆధారిత మస్కారా, కాజల్ వంటివి వాడటం వల్ల అవి ఎక్కువ సేపు పాడవకుండా ఉంటాయి. ఐషాడో కోసం వీడియం కలర్స్‌నే వాడండి. అవి మీకు కొత్త లుక్‌ని తెచ్చిపెడతాయి.

★. ఈ కాలంలో పెదాలు పొడిబారి పగులుతుంటాయి. ఆ ఇబ్బంది లేకుండా తరచూ లిప్‌బామ్ రాసుకోవాలి. పంచదార, తేనె కలిపి రుద్దితే మృతచర్మం పోతుంది. ఆపై వేసేలిప్‌స్టిక్. మీ అందాన్ని రెట్టింపు చేస్తుంది.

# కుంచె వాడని చిత్రాలు






అందమైన ఈ చిత్తరువులు.. కళ్లను కట్టిపడేస్తున్నాయి కదూ! అయితే ఇవికుంచె నుంచి జాలు వారిన చిత్రాలు కావు.పాక శాస్త్రంలో పట్టున్న వంటగాళ్ల చేతుల మీదుగా జరిగిన అద్భుత సృష్టి. పండ్లూ, కూరగాయలూ, ఆకుకూరలను ఒడుపుగా కత్తిరించి ఆకట్టుకునే దృష్యాలెన్నింటినో ఆవిష్కరించారు. భలే ఉన్నాయి కదూ!








# కైలాసంలో సమాధానం ..



పార్వతీదేవి సమేతమై ఉన్న పరమేశ్వరుడికి నమస్కరించి వెనువెంటనే జరిగిన ఘోరం గురించి తెలిపారు. కుంభీపాక నరకం ఉన్నట్లుండి స్వర్గధామంగా మారి పోయిందని, దానికి కారణమేమిటో తెలియడం లేదని, పాపులంతా అలా స్వర్ణసుఖాలను అనుభవించటం ధర్మవిరుద్ధం కదా అని తెలిపారు. శివుడు వారి మాటలను విని..చిరునవ్వు నవ్వి.. దీనిలో వింత ఏమీ లేదు. నరకకూపం దగ్గరకు దూర్వాసుడు వెళ్లి లోనికి తొంగి చూసిన సమయంలో ముని నుదటి మీద ఉన్న మూడు విభూతి రేఖల్లోని కొన్ని అణువులు కెళ్లి ఆ కూపంలో పడ్డాయి. ఆ పవిత్ర అనువుల ప్రభావమే ఇది అని చెప్పారు. ఆ సమయంలోనే కుంభీపాక కూపంలో పడి ఉన్న ప్రాణి కోటి అంతా ద్వి విమానం అధిరోహించి కైలాసం చేరుకున్నారు. భరదగణాలు అనే పేరుతో ఇప్పటికీ వారక్కడే ఉంటున్నారు. పరమేశ్వరుడు ఆ కుంభీపాక కూపాన్ని పితృదేవతలకు పనికి వచ్చే ఉత్తమ తీర్థంగా మార్చారు. ఆ తీర్థం పక్కనే శివపర్వాతుల మూర్తులను ప్రతిష్ఠించమని చెప్పి ఆ మూర్తులు పూజలందుకుంటారని, ఆ ప్రాంతం పితృతీర్థంగా మారిపోతుందని



చెప్పాడు. యముడు చేసేదిలేక పితృలోకానికి చాలా దూరంగా మళ్లీ ఒక కొత్త కుంభీపాక నరక కూపాన్ని నిర్మించి పరిసరాలకు విభూతి ధరించిన శివభక్తులెవరూ రాకుండా కట్టడి చేశాడు. విభూతిలోని కొన్ని కణాలకే అంతటి మహత్తర శక్తి ఉందని ఈ కథ తెలుపుతోంది. అందుకే విభూతిని ధరించటం మనతో పాటు ఇతరులకు శుభాన్ని అందిస్తుంది.

ఆధ్యాత్మికం

# వారిని ప్రోత్సహించండి..

**పిల్లలు పుట్టినప్పటి** నుంచీ పదాలు పలకడం దగ్గర్నుంచి ఎన్నెన్నో నేర్పిస్తుంటాం కదా! ఆ జాబితాలో వీటికీ చోటుందేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు.



ఎందుకంటే.. పరిచయం.. హాయ్ చెప్పు నాన్న.. నీ పేరడుగుతున్నారు చెప్పు ఇలా ఎన్నిసార్లో కదిలిస్తేనో కానీ.. ఫోన్‌లోంచి తలెత్తడం లేదు ఈ తరం గడుగ్గాయులు. మరి ఒకప్పుడు? చక్కగా నమస్తే అని వాళ్లే పలకరించేలా చేసేవారు పెద్దవాళ్లు. ఈ తరహాలో పరిచయం చేసుకునేలా తర్ఫీదు ఇవ్వండి. చిరునవ్వుతో, ముఖం లోకి చూస్తూ మాట్లాడ˘తారు కదా.. ఎదుటివారి హావభావాలను అంచనా వేయడం, కలిసిపోవడం వంటి లక్షణాలు అలవడతాయి.

**ప్రశ్నించనీయండి...** అబ్బబ్బా కాసేపు నోరు మూస్తా' ప్రశ్నల వర్షం కురిపించడం ప్రారంభించగానే మన నోట్లోంచి ఈ మాట వచ్చేస్తుంది. నిజానాకి ఇవి ప్రశ్నలు కాదు. నేర్చుకోవడంలో భాగం. వాళ్లు ఏమీ అడగకుండా ఉంటేనే కంగారుపడాలి. ప్రశ్నిస్తేనే.. వినడమూ తెలుస్తుంది. కాబట్టి కసురుకోవద్దు ప్రోత్సహించండి.

**ముగింపు కాదు..** పిల్లలతో ఏదైనా నచ్చునిది చేయించండి. మొక్కుబడిగా చేసేస్తారు. మనమై ఏదో ఒకటిలే. .చేశారుగా అని ఊరుకుంటాం కానీ అది మంచిది కాదు. సరిగ్గా, పొందికగా పూర్తిచేయడం అలవాటు చేయండి. మంచి వ్యక్తిత్వం అలవడేది ఇక్కడే. లేదంటే తప్పించుకునే మార్గాల వైపే ముగ్గు చూపుతారు.

పడేయొద్దు.. పిల్లలు ఏదైనా పాడు చేస్తే ముందు మనకే విసుగొస్తుంది. వెంటనే దానినన పక్కన పడేస్తాం.మరి మన చిన్నప్పుడు దాన్ని బాగు చేసుకొనేలా వాడు కున్నాం. అదే నేర్పించండి. అడిగారనో, స్థోమత ఉందనో కొత్తవి తెచ్చిపెడుతూ వెళ్లొద్దు. వాటినే బాగు చేసుకొని వాడటం నేర్పండి వస్తువుల విలువ అర్థమవుతుంది.

# సగ్గుబియ్యం హల్వా చలువ

తాపాన్ని తగ్గిస్తుంది. దహీ.. కేసర్..కోవాతోపాటు పొటాటో తోనూ కలసిపోతుంది. ఈవెనింగ్ స్నాక్ అవుతుంది. లంచ్‌లో మెయిన్ కోర్స్ అవుతుంది. భోజనం తర్వాత డెజర్ట్‌గానూ సర్దుకుపోతుంది. అలాంటి సగ్గుబియ్యంతో సాబుదానా హల్వా తయారీకి చేద్దామిలా !

**కావాల్సిన పదార్థాలు :** సగ్గుబియ్యం-కప్పు, చక్కెర-కప్పు, నెయ్యి-3 టేబుల్ స్పూన్‌లుఫుడ్ కలర్-చిటికెడు, ఏలకుల పొడి-అర టీస్పూన్, జీడిపప్పు-2 టేబుల్ స్పూన్, పాలకొవా-టేబుల్ స్పూన్‌లు లేదా చిక్కటిపాలు కప్పు, నీరు-2 కప్పులు.

**తయారీ విధానం :** సగ్గు బియ్యాన్ని కడిగి నీరు పోసి ప్రెషర్ కుక్కర్‌లో రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. బాణలిలో నెయ్యి వేడి చేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించాలి. వేగిన జీడిపప్పు, కిస్‌మిస్‌ను తీసి పక్కన పెట్టి అదే బాణలిలో ఉడికిన సగ్గుబియనయం, చక్కెర, ఫుడ్ కలర్ వేసి, కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం దగ్గరయ్యేటప్పుడు పాల కోవా వేసి కలపాలి. కోవా లేకపోతే పాలు పోసి, ఏలకుల పొడి వేసి దగ్గరయ్యే వరకు కలుపుతూ ఉడికించాలి. చివరగా వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేసి కలిపితే సాబుదానా హల్వారెడీ.






# అద్దంకిలో రసవత్తర పోరు

(ప్రభాతవార్త / అద్దంకి)

బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గంలోని సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో ప్రచార హోరు తారస్థాయికి చేరింది. మరో నాలుగు రోజులలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అటు తెలుగుదేశం, ఇటు వైసిపిల మధ్య పోటీ రసవత్తరంగా వుంది. అధికారం పక్షమైన వైసిపి కొత్త వ్యక్తిని పోటీలో దింపగా, టిడిపి నుండి స్థానిక శాసనసభ్యుడు పోటీలో వున్నారు. వీరిద్దరు మధ్య తాను పోటీలో వున్నానన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్ధిని పోటీలో దింపింది. అయితే వైసిపి, తెలుగుదేశం అభ్యర్థులు ఇప్పటికే నియోజకవర్గాన్ని ప్రచార పర్వంలో చుట్టి వచ్చారు. ఇంటింటి ప్రచారానికి ఇరు పార్టీలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా ఇరుపార్టీలు సర్వశక్తులను కూడకట్టుకుని, ప్రచారంలో ప్రత్యర్ధికిఎటువంటిఅవకాశం ఇవ్వకుండా, తమకు తామే వ్యూహా ప్రతి వ్యూహాలలో ముందుకు సాగుతున్నారు. ఎవరికి వారు తమ అంగ బలంను కూడ కట్టుకొని, ఎన్నికల కథన రంగంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఇప్పటికీ అద్దంకి నియోజకవర్గంలో 14 పర్యాయాలు జరిగిన ఎన్నికలలో కృషికార్ లోక్‌పార్టీ, కమ్యూనిస్టులు, కాంగ్రెస్, టిడిపి, వైఎస్ఆర్ సిపిలు ఆయా ఎన్నికలలో విజయ బావుటా ఎగురువేశాయి. అద్దంకి నియోజకవర్గంలో అత్యధిక సార్లు ఎమ్మెల్యే గెలిచినవారిలో డాక్టర్ బాచిన చెంచు గరటయ్య నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ముందు వరుసలో వున్నారు. గొట్టిపాటి రవికుమార్ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. దాసరి ప్రకాశం రెండు పర్యాయాలు, కరణం బలరామకృష్ణమూర్తి రెండు పర్యాయాలు అద్దంకి నుండి శాసనసభ్యునిగా ఎన్నికైన వారిలో వున్నారు. ఇది ఇలా వుండగా 1955 లో అద్దంకి నియోజకవర్గం అద్దంకి, కొరిశపాడు, జె.పంగులూరు, తాళ్ళూరు మండలాలతోపాటు ఐదు, ఆరు మండలాల పరిధిలోని సుమారు 10 గ్రామాలను కలుపుకొని, నియోజకవర్గం ఏర్పడగా, మొదటిసారిగా కృషి కార్ లోక్‌పార్టీ నుండి నాగినేని వెంకయ్య, 1962లో పాటిబండ్ల రంగనాయకులు కమ్యూనిస్టు, 1967,1972లో దాసరి ప్రకాశం, కాంగ్రెస్‌పార్టీ 1978 కరణం బలరామ కృష్ణమూర్తి, కాంగ్రెస్‌పార్టీ, 1983,85లో తెలుగుదేశం అవిర్భాంతో డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, 1989లో జాగర్లమూడి రాఘవరావు, కాంగ్రెస్, 1994, 1999లో డాక్టర్ బాచిన చెంచు గరటయ్య తెలుగుదేశం, 2004లో కరణం బలరామకృష్ణమూర్తి (తెలుగుదేశం) శాసనసభ్యులుగా ఎన్నికైయ్యారు. 2009లో నియోజకవర్గాల పున్వర్‌విభజన తరువాత అద్దంకి నియోజకవర్గం అద్దంకి, కొరిశపాడు, జె.పంగులూరు, బల్లికురవ, సంతమాగులూరు మండలాలతో ఏర్పడింది. ఆ తరువాత జరిగిన ఎన్నికలలో వరుసగా 2009 కాంగ్రెస్, 2014 వైసిపి, 2019 తెలుగుదేశం పార్టీల నుండి గొట్టిపాటి రవికుమార్ శాసనసభ్యులుగా మూడు పర్యాయాలు ఎన్నికైయ్యారు. అద్దంకి నియోజకవర్గం ఆయా ఎన్నికలలో అన్నీ పార్టీల వారిని ఆదరించిన చరిత్ర వుంది. అయితే ప్రాతినిధ్యం వహించిన వారిలో నాగినేని వెంకయ్య, జాగర్లమూడి రాఘవరావులు మాత్రమే అద్దంకి నియోజకవర్గానికి సంబంధించి స్థానికులు. మిగతా వారంతా స్థానికేతరులు అయినప్పటికీ అద్దంకి ప్రజలు వారిని ఆదరించారు. ప్రస్తుతం 2024 ఎన్నికలు సంబంధించి తలపడుతున్న ప్రధాన పార్టీల ప్రత్యుర్ధులు ఇరువురు స్థానికేతరులు కావడం విశేషం. ఇదిలా వుండగా అద్దంకి నియోజకవర్గంలో తెలుగు దేశం అవిర్భావం తరువాత అటు కాంగ్రెస్ కానీ, వైసిపికానీ తెలుగు దేశం పార్టీ కాని,



శాసనసభ ఎన్నికలలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్ధులను ఎంపిక చేసి, పోటీలోకి దించడం అనవాయితీగా వుంది. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ప్రయోగత్మకంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పానెం చిన్న హనిమిరెడ్డిని ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి తెచ్చి అద్దంకిలో పోటీకి దింపారు. ఇక తెలుగుదేశం పార్టీ నుండి మాత్రం అద్దంకి నియోజకవర్గంనుండి వరుసగా మూడు పర్యాయాలు విజయం సాధించిన గొట్టిపాటి రవికుమార్‌నే ఈఎన్నికలలో కూడా పోటీకి దింపింది. వీరి ఇరువురు ప్రచారానికి సంబంధించి ఎవరి పార్టీలకు సంబంధించిన వారి వారి మేనిఫెస్టోని వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. వైసిపి అభ్యర్ధి పానెం చిన్న హనిమిరెడ్డి స్థానికేతురుడు అయినప్పటికీ ముఖ్యమంత్రిప్రవేశపెట్టి అమలు చేసిన నవరత్న సంక్షేమ పథకాలను ప్రచార సమయంలో ఓటర్లకు వివరిస్తూ ఈ పథకాలు కొనసాగింపుకై వైసిపికి ఓటు వేసి, తనను గెలిపించి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి చేసేందుకు తనను గెలిపించాలని, నియోజకవర్గాన్ని చుట్టివస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నుండి గొట్టిపాటి రవికుమార్ శాసనసభ్యుడుగా గత రెండు పర్యాయాల కాలంలో చేసిన అభివృద్ధి పనులను, ఒకవైపు వివరిస్తూ తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టి సూపర్ సిక్స్ పథకాలు, మ్యానిఫెస్టోలోని ముఖ్య అంశాలను వివరిస్తూ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఎమ్మెల్యే రవికుమార్‌తోపాటు వారి కుటుంబసభ్యులు ఆయన గెలుపు కోసం, నియోజకవర్గంలోని గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసిపి అభ్యర్థి పానెం హనిమిరెడ్డి కుటుంబసభ్యులు కూడా నియోజక వర్గంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని హనిమిరెడ్డి గెలుపు ఆకాంక్షిస్తూ నిర్వహిస్తున్నారు. అయితే అద్దంకి నియోజకవర్గంలో వైసిపి ప్రయోగాత్మకంగా పోటీకి దింపిన అభ్యర్థి భవిత్యం, అద్దంకి నుండి 4వ సారి గెలుపు కోసం పోటీలో వున్న గొట్టిపాటి రవికుమార్‌ల భవితవ్యాన్ని నియోజకవర్గంలోని 2,44,057 ఓటర్ల లో 1,24,475 మంది స్త్రీలు, 1,19,570 మంది పురుషులు మే 13న జరిగే ఎన్నికలలో ఓటర్ల నిర్ణయించును న్నారు.

# రాప్తాడులో ఢీ అంటే ఢీ

(ప్రభాతవార్త బ్యూరో / అనంతపురం)

శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు శాసనసభ స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో టిడిపిఅభ్యర్థిగా మాజీమంత్రి పరిటాల సునీత, వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పోటీ పడుతునా న్నరు. వీరిద్దరు నువ్వా.. నేనా.. అన్న రీతిలో పోటీ పడుతుండటంతో రాప్తాడు ఎన్నిక రాష్ట్ర స్థాయిలోనే రసవత్తరంగా మారింది. ఒకవైపు పరిటాల కుటుంబంఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అదే సమయంలో వైసీపీ క్యాడర్ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుని సిట్టింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని గెలిపించుకోవాలని సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇటు పరిటాల కుటుంబీకులు, అటు తోపుదుర్తి కుటుంబీకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇద్దరు అభ్యర్థులు వలసలను జోరుగా ప్రోత్సహిస్తున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత విజయమే ధ్యేయంగా వైసీపీలో అసంతృప్తితో ఉన్న పార్టీ కార్యకర్తలను ఎక్కువ మందిని చేర్చుకునేందుకు టిడిపి వర్గీయులు గట్టి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి పోటీగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరులు కూడా టిడిపిలోని అసంతృప్తుల వారిని వల వేసి పట్టుకుని వైసీపీలో చేర్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాప్తాడులో పోలింగ్ రోజు ఏం జరుగుతుందో ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారో అన్నది చర్చనీయాంశంగా మారింది. రాప్తాడు శాసనసభ స్థానంలో అనంతపురం రూరల్, రాప్తాడు, కనగానపల్లి, ఆత్మకూరు, సికెపల్లి, రామగిరి మండలాలు ఉన్నాయి. రాప్తాడు శాసనసభ స్థానం నుంచి మాజీ మంత్రి పరిటాల సునీత (టిడిపి) 2009లో 1680 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై గెలుపొందింది. 2014లో కూడా వైసీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత 7,600 మెజార్టీతో గెలుపొంది, అప్పటి టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర మహిళా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేసింది. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన పరిటాల శ్రీరామ్‌పై వైసీపీ అభ్యర్థి ప్రకాష్‌రెడ్డి 25,600 మెజార్టీతో గెలుపొంది సంచలనం సృష్టించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత పోటీ చేస్తోంది. ఇద్దరు తమదే గెలుపు అంటూ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తూ సవాళ్లు విసురుకుంటున్నారు. ఇటు టిడిపి, అటు వైకాపా అభ్యర్థులు రోడ్ షోలు రాత్రి పొద్దుపోయే వరకు నిర్వహిస్తూ తమ పార్టీ మేనిఫెస్టోలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇరు పార్టీల అభ్యర్థులు ఎవరి ధీమాతో వారు ఉన్నారు. ఎవరి లెక్కలు వారికి ఉన్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే తమకు శ్రీరామ రక్ష అని ఆ పథకాలే తమను గెలిపిస్తాయన్న ధీమాతో ఉన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఎవరు రోడ్డు ప్రమాదాలు జరిగినా, లేదంటే ఇతర శుభకార్యాలు జరిగినా ఆయా కుటుంబాలను తానే పరామర్శిస్తున్నానని కొన్ని సందర్భాల్లో ఆర్థిక సాయం చేస్తున్నానని, పరిటాల కుటుంబం ఆవిధంగా చేయడం లేదని చెబుతున్నారు. టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన మాజీ మంత్రి పరిటాల సునీత కూడా తనదైన శైలిలో ఎ్నకల ప్రచారం నిర్వహిస్తూ సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కుటుంబీకులు అవినీతిఅక్రమాలకు పాల్పడ్డారని వైసీపీ కార్యకర్తలు, నాయకులను పట్టించుకోలేదని తీవ్ర విమర్శలు చేస్తున్నారు. వైసీపీలో ఉండాలో, టిడిపిలో ఉండాలో.. తేల్చుకోవాలని వైసీపీ క్యాడర్‌కు మాజీ మంత్రి పరిటాల సునీత విజ్ఞప్తి చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని, అన్ని వర్గాలకు అండగా నిలబడుతామని, ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని పరిటాలసునీత ప్రచారం చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి పరిటాల సునీతకు మద్దతుగా కుమారులు పరిటాలశ్రీరామ్, పరిటాల సిద్దార్థలతోపాటు మాజీ మంత్రి పరిటాల సునీత సోదరులు బాలాజీ మురళీ తదితర నాయకులు ఎన్నికల ప్రచారంలో కీలకంగా పాల్గొంటున్నారు. వైసీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజయం కోసం మద్దతుగా ప్రకాష్‌రెడ్డి సోదరులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి (చందు) తదితర వైసీపీ నాయకులు కీలకంగా పని చేస్తూ వ్యూహాలు, ప్రతివ్యూహాలు అమలు చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి పరిటాల సునీత ఎక్కువగా తమ స్వగ్రామమైన రామగిరిమండలం వెంకటాపురంలో ఉంటూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది. వైసీపీఅభ్యర్థి తోపుదుర్తిప్రకాష్ రెడ్డి కూడా సెంటిమెంట్‌తో తన స్వగ్రామమైన ఆత్మకూరుమండలంతో పుదుర్తి గ్రామంలోనేఉంటూ గ్రామం నుంచేఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలో 2,50,445మందిఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళా ఓటర్లు 1,25,457 మంది, పురుష ఓటర్లు 1,24,976మంది ఉన్నారు. ఇతరులు 12మంది ఉన్నారు. కనగానపల్లి, రామగిరి, సికెపల్లి తదితర మండలాల్లో సమస్యాత్మక గ్రామాలు ఎక్కువగా ఉండటంతో పోలీస్ యంత్రాంగం గట్టి చర్యలు తీసుకుంటోంది.







# పి.గన్న'వరం' ఎవరికో..

(ప్రభాతవార్త / అంబాజీపేట)

డాక్టర్ బి.ఆర్.అంబే ద్కర్ కోనసీమజిల్లాలో సెంటిమెంట్ నియోజకవర్గమైన పి.గన్నవరంలో ఈసారి ముఖాముఖి పోటీనెలకొనే పరిస్థితులు కనబడుతున్నాయి. టిడిపి, జనసేన, బీజేపీల ఎన్డీఏకూటమి, వైఎస్సార్‌సీపీల మధ్యే పోటీ నెలకొంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన కారణంగా ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ తరుపున వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పోటీలో ఉన్నారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన పార్టీ నుండి గిడ్డి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీనుండి విప్పర్తి వేణుగోపాలరావులు ముఖాముఖి తలపడుతున్నారు. వీరితో పాటు బీఎస్పీ నుండి కొల్లాబత్తుల సత్యనారాయణ, పిరమిడ్ పార్టీ నుండి ఖండవిల్లి సురేంద్ర, జై భీంరావ్ భారత్ పార్టీ నుండి దుక్కిపాటి విజయచంద్ర, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుండి నక్కా శేఖర్, జై భారత్ నేషనల్ పార్టీనుండి బాల కృష్ణ కోట, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుండి సత్య నారాయణగిడ్డి, స్వతంత్రులు ఆనంద రావు కొల్లాబత్తుల, గన్నవరపు చంద్రఆనంద్, నాగాబత్తుల హేమంత్ కుమార్, మాకే దేవీ ప్రసాద్‌లు రంగంలోఉన్నారు. అయితే ముఖ్యంగా ఎన్డీఏ కూటమి, వైసీపీల మధ్యే ద్విముఖపోటీ ఉంటుందని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు. 2019 ఎన్నికలను పోలిస్తే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొండేటి చిట్టిబాబు, టీడీపీ తరుపున నేలపూడి స్టాలిన్ బాబు, జనసేన పార్టీ నుండి పాముల రాజేశ్వరీ దేవి, కాంగ్రెస్ పార్టీ నుండి ములపర్తి మోహన్ రావు, ఇతర అభ్యర్థులు పోటీ చేయాగా టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీల మధ్యే ప్రధాన పోరు జరిగింది. ఈ త్రిముఖ పోటీలో వైసీపీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు 22,207 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సారి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ఏర్పడడంతో పాటు జనసేనాని పవన్‌కల్యాణ్ పేర్కొన్నట్లు 2019 మాదిరిగా ఓట్లు చీలకుండా కూటమి అభ్యర్థికి అధిక శాతం ఓట్లు లభిస్తాయని కూటమి శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక అభ్యర్థుల విషయానికొస్తే కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ,వైసీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావులు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేయడం ఇద్దరికీ మొదటిసారే. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు పి.గన్నవరం మండలం నుండి వైసీపీ తరుపున జెడ్పీటీసీగా గెలుపొంది ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జనసేన పార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ప్రత్యక్ష రాజకీయాలకు కొత్తే.ఈసారి ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబును కాదని వైసీపీ జెడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావుకు టికెట్ కేటాయించడంతో,సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు వైసీపీకి రాజీనామాచేసి కాంగ్రెస్ పార్టీలో చేరి, ఆపార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్నారు.ఈ ముగ్గురిలో వైసీపీ అభ్యర్థి వేణుగోపాలరావుది అంబాజీపేట మండలం నందంపూడి,కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణది పి.గన్నవరం మండలం ఊడిమూడిలంక, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబుది మామిడికుదురు మండలం నగరంనకు చెందినవారు కావడంతో ముగ్గురు స్థానికుల మధ్య రసవత్తరమైన పోటీ ఉంటుందనుకుంటున్నారు.కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణకు టీడీపీ,జనసేన,బీజేపీ శ్రేణుల సహాయ సహకారాలతో పాటు, బంధువర్గం, ఇతర వర్గాల నుండి, ముఖ్యంగా వైసీపీ వ్యతిరేక ఓట్లు గంపగుత్తగా లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక వైసీపీ అభ్యర్థి విప్పర్తి వేణు గోపాలరావు వైసీపీ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిదారులు మరో సారి వైసీపీని ఆదరిస్తారని నమ్మకంతో ఉన్నారు. ఇదిలా ఉంటే గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబుకు 67,373 ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థి నేలపూడి స్టాలిన్‌బాబుకు 45,166 ఓట్లు,జనసేన అభ్యర్థి పాముల రాజేశ్వరీదేవికి 36,259 ఓట్లు లభించాయి.ఈ ఓట్లు టీడీపీ నుండి చీలిపోవడం వలనే వైసీపీ అభ్యర్థి గెలుపొందారు. ఈసారి టీడీపీ, జనసేన,బీజేపీలు కూటమిగా పోటీచేయడంతో అధికశాతంఓట్లు కూటమికే పడతాయని లెక్కలువేస్తున్నారు.కాగా వైసీపీకితిరుగుబాటు అభ్యర్థిగా కాంగ్రెస్‌పార్టీ నుండి పోటీచేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుకు లభించే అధికశాతం ఓట్లు వైసీపీకి చెందినవే అవుతాయి.చిట్టిబాబు ఎన్నిఓట్లుచీలిస్తే అంత వైసీపీకి నష్టమే జరుగుతుందని చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చిట్టిబాబుతో పాటు ఇతర పార్టీ అభ్యర్థులు, స్వతంత్రులకు పడే ఓట్లతో వైసీపీకి నష్టంకలిగిస్తాయని భావిస్తున్నారు.






# బద్వేల్‌లో పట్టుకోసం 'దేశం' యత్నం

(ప్రభాతవార్త / బద్వేల్)

కడప జిల్లా బద్వేలు నియోజకవర్గంలో ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి. పూర్వవైభవం తెచ్చుకునేందుకు తెలుగు దేశం పార్టీ గత రెండు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈసారి ఖచ్చితంగా విజయం సాధించి తమ సత్తా చాటాలని టీడీపీ చేస్తున్న ప్రయత్నాలకు అడుగడుగునా ఆటంకాలు కలుగుతున్నాయి. మొదటగా బద్వేలు నియోజకవర్గ అసెంబ్లీ స్థానాన్ని టీడీపీకి వస్తుందని అనుకున్నప్పటికీ అనూహ్యంగా అది బీజేపీకి దక్కింది. దీంతో ఒక్కసారి డీలా పడ్డ టీడీపీ కొద్దిరోజులు పునరాలోచనలో పడినా మరలా వేగాన్ని పుంజుకుని 2024 ఎన్నికలలో తమ సత్తా చాటాలని టీడీపీ తీవ్రంగా పోరాటం చేస్తోంది. ఇదిలా ఉంటే వైసీపీ మాత్రం పట్టు నిలుపుకునేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తోంది. రెండు దఫాలుగా వైసీపీ విజయకేతనం ఎగురవేయడం, ఉప ఎన్నికలలో భారీ మెజార్టీ వైసీపీకి దక్కడంతో కడప జిల్లాలోనే బద్వేలు ప్రత్యేక స్థానం దక్కించుకుంది. ఈ సారి పోటీ తీవ్రంగా మారడంతో గెలుపు కష్టతరమైనప్పటికీ మెజార్టీపెంచుకునే ప్రయత్నాన్ని చేసి పట్టు నిలుపుకునేందుకు వైసీపీ ఆరాట పడుతుంది. బద్వేలు నియోజకవర్గంలో 7 మండలాలలో 275 పోలింగ్‌బూత్‌లలో 2,18,650 ఓట్లు ఉండగా, ప్రతిసారి 75 శాతం మాత్రమే పోలింగ్ నమోదు అవుతోంది.గతంలో బిజివేముల వీరారెడ్డి, శివరామక్రిష్ణయ్యల మధ్య హోరా హోరీపోరుజరిగేది. స్వతంత్ర్య అభ్యర్థిగా 1952లో వడ్డమాను చిదానందం పోటీచేసి గెలుపొందారు. తర్వాత 1967లో బిజివేముల వీరారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రంగంలోకి దిగి గెలుపొందారు. అలా వీరారెడ్డి 1972లో కాంగ్రెస్ తరపున పోటీచేశారు. తర్వాతవడ్డమాను చిదానందం తర్వాత రాజకీయాలలోకి 1975లో వడ్డమాను శివరామ క్రిష్ణారావు, జనతాదల్ పార్టీ తరపున పోటీ చేశారు. దాదాపు 30 సంవత్సరాల పాటు వీరారెడ్డి, శివరామ క్రిష్ణయ్య మధ్య హోరాహోరీ సాగింది. తర్వాత బిజివేముల వీరారెడ్డి మంత్రి అయ్యాక ఆయనకున్న తెలివితేటలతో రాష్ట్ర రాజకీయాలను కడపజిల్లా వైపు చూసేలా చేశారు.వరుసగా వీరారెడ్డి గెలుపు , శివరామక్రిష్ణయ్య ఓటమితో కాంగ్రెస్ డీలాపడి టీడీపీ పుంజుకునే ప్రయత్నం సాగింది. అప్పటి నుంచి 2001 వరకు కొనసాగి ఆయన మరణాంతరం వారి కుమార్తె విజయమ్మ రంగ ప్రవేశం చేయడం గెలవడం జరిగింది. తర్వాత గోవిందరెడ్డి 2004 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందాక,2009లో ఎస్సీ నియోజకవర్గం కావడంతో వరుసగాకాంగ్రెస్ , వైసీపీ తన గెలుపును చాటుకుంటూ వచ్చింది. నేడు అదే పూర్వవైభవం తెచ్చేందుకు చేస్తున్న యత్నాలలోభాగంగా విజయమ్మ, వారి కుమారుడు రితేష్‌లు తీవ్రంగా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తూ గెలుపువైపు ప్రయత్నాలుసాగిస్తున్నారు. గత నాలుగు దఫాలుగా 20 సంవత్సరాలుగా బద్వేలు నియోజకవర్గాన్ని వైసీపీ తన ఖాతాలో వేసుకున్నప్పటికీ నేడు జరిగే ఎన్నికలు మాత్రం ప్రతిష్టాత్మకంగా సాగుతాయని పోటీ బలంగా ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ తరపున విజయజ్యోతిలు పోటీచేస్తున్నారు. బద్వేలులో త్రిముఖ పోటీ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పవచ్చు2014లో టీడీపీ తరపున పోటీచేసి వైసీపీకి ముచ్చెమటలు పుట్టించిన విజయజ్యోతి నేడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేయడంతో త్రిముఖ పోటీ ఏర్పడింది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభావం పెద్దగా లేకపోయినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి విజయజ్యోతి సుపరిచితురాలు కావడంతో త్రిముఖ పోటీ ఏర్పడే అవకాశం ఉంది. అయితే గత ఉప ఎన్నికలలో భారీ మెజార్టీతో వైసీపీఅభ్యర్థి గెలుపొందిన నేపథ్యంలో టీడీపీ అంచనాలు మార్చుకుని ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళుతోంది. దీనికితోడుజనసేన ప్రత్యేక గుర్తింపు తెచుకునేందుకు కాపు నాయకులంతా ఒక తాటికి రావాలని పిలుపు నివ్వడంతో కొన్నిగ్రామాలలోకాపు ఓట్లపై కూటమి అభ్యర్థికి బలం చేకూర్చే అవకాశంలేకపోలేదు. బీజేపీ, టీడీపీ, జనసేన మూడు పార్టీలు తీవ్రంగా గెలుపుకోసం ప్రయత్నాలు సాగిస్తుండగా వైసీపీ కూడా అదేరీతిలో తేలికగా తీసుకోకుండా మెజార్టీని తెచ్చే ప్రయత్నంలో నిమగమయ్యారు.







# పాడేరు ఎమ్మెల్యే పీఠంపై నువ్వా..నేనా!

(పాడేరు/ ప్రభాతవార్త)

పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ సారి ఎన్నికల్లో ఎమ్మెల్యే పీఠం కైవశం చేసుకొని తమ సత్తాచాటాలని ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.ఆదిశగా పాడేరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి ఈశ్వరి, ఇటీవల వైసిపి పార్టీకి రాజీనామా చేసిన కాంగ్రెస్ పార్టీలోకిచేరి పాడేరుకాంగ్రెస్ ఎమ్మెల్యే టిక్కెట్ సాధించిన సతక బుల్లిబాబు, కాంగ్రెస్ టిక్కెట్ ఆశించి భంగపడిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంతల సుబ్బారావు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారు. పాడేరు అసెంబ్లీ నుంచి 16 మంది అభ్యర్థులు ఎన్నికలబరిలో ఉన్నా ఆ నలుగురు అభ్యర్థుల మధ్యే తీవ్ర పోటీ నెలకొని ఉంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సతక బుల్లిబాబు అర్భాటాలకు పోకుండా నియోజకవర్గ గ్రామాల్లో పర్యటిస్తూ తన సామాజిక వర్గాన్ని ఇతరవర్గాలను సమీకరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉన్నారు. వైసిపిలో సుదీర్ఘంగాఉన్న సతక బుల్లిబాబు పార్టీ నుంచి బయటకు రావడంతో పార్టీలో ఉన్న కొన్ని వర్గాల ప్రజలను తనకు మద్దతు ఇవ్వాలని తనకు ఓటు వేసి గెలిపించాలంటూ ప్రచారం నిర్వహిస్తూ ఉన్నారు.అలాగే కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలో ఉన్న వంతల సుబ్బారావు కాంగ్రెస్ తనకు టిక్కెట్ ఇవ్వకుండా అన్యాయం చేసిందంటూ తనకు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కేడర్ మద్దతు ఇవ్వాలని తన సమాజిక వర్గ ఓటర్లను విజ్ఞాప్తి చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ముందుకు వెళుతున్నారు.అయితే ప్రధానంగా ఈ ఎన్నికలను వైసిపి-తెలుగుదేశం పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని విస్తృతంగా నియోజకవర్గాంలో ఉన్న అన్ని మండలాల్లో రోడ్ షోలు, బహిరంగ సమావేశాలు,సమావేశాలు ఇంటింటి ప్రచారాలు చేస్తూ అభ్యర్థులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు విస్తృతంగా ప్రచారం చేస్తూ వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,నవరత్నాలు ఇంటి ముంగడకే పథకాలు అందజేయడం కొత్త మేనిఫెస్టోపై విస్తృతంగా ప్రచారం చేస్తూ ఉన్నారు.ఎన్డీయే కూటమి అభ్యర్థి గిడ్డి ఈశ్వరి కూటమి పార్టీలు జనసేన, బిజెపి మద్దతుతో ఎన్నికల ప్రచారం చేస్తూ రోడ్ షోలు, బహిరంగ సభలు, సమావేశాలు, గ్రామాల్లో ప్రచారాలుచేస్తూ అలాగే కూటమి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళుతున్నారు.ఈ ఎన్నికలను వైసిపి,టిడిపిలకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. వైసిపి అవిర్భావం నుంచి పాడేరుఅసెంబ్లీ పీఠం వైసిపి కైవసం చేసుకుంటూ వస్తు ఉంది.అయితే రాష్ట్ర విభజన అనంతరం 2014,2019 ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులుగా గిడ్డి ఈశ్వరి,కొట్టగుల్లి భాగ్యలక్ష్మి విజయం సాధించారు.అయితే ప్రస్తుతం కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న గిడ్డి ఈశ్వరి 2014లో వైసిపి తరపునపోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందగా 2019లో వైసిపి నుంచి టిడిపిలోకి చేరి పాడేరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి వైసిపి అభ్యర్థి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చేతిలో ఓటమి పాలయ్యారు.

### రెండు సార్లు కూడా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ముఖ చిత్రం

చింతపల్లి, పాడేరు నియోజకవర్గాలుగా ఉండేవి. చింతపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు, గొలుగొండ మండలాలు ఉండేవి. పాడేరు నియోజకవర్గ పరిధిలో పాడేరు, జి.మాడుగుల, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలు ఉండేవి. 1967 సంవత్సరంలో పాడేరు, చింతపల్లి నియోజకవర్గాలు పూర్వంనుంచి ఉండేవి. 2009లో రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజనలో చింతపల్లి నియోజకవర్గం రద్దయింది. దీంతో పునర్విభజనలో భాగంగా పాడేరు, అరకు అసెంబ్లీ కొత్త నియోజకవర్గాలుగా ఏర్పాడ్డాయి. దీంతో పాడేరు నియోజకవర్గ పరిధిలో పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జీకే వీధి, కొయూ ్యరు మండలాలతో పాడేరు నియోజకవర్గం ఏర్పడింది. అరకునియోజకవర్గపరిధిలో అరకు, దుంబ్రిగుడ, అనంతగిరి, హుకుం పేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలు కలిసి అరకు నియోజకవర్గంగా ఏర్పడింది.

### పాడేరు శాసన సభ్యుల వివరాలు

1967 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాడేరు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీకి చెందిన తమర్భ చిట్టినాయుడు 1972 సంవత్సరంలో జరిగిన ఎన్నికలకు పాడేరు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన తమర్భ చిట్టినాయుడు మళ్లీ ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలుపొందారు. 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనతాపార్టీ తరపున పోటీ చేసిన గిడ్డి అప్పలనాయుడు పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌పార్టీ తరపున తమర్భ చిట్టినాయుడు బరిలోకిదిగి మూడో సారి పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందారు. పాడేరు నియోజకవర్గ చరిత్రలో తమర్భ చిట్టినాయుడు 3 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికల బరిలో దిగి పాడేరు ఎమ్మెల్యేగా గెలిచారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున మత్స్యరాస బాల రాజు కాం గ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి పాడేరు ఎమ్మెల్ యేగా గెలుపొందారు. అలాగే చింతపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి పసుపులేటిబాలరాజు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994 ఎన్నికల్లో టీడీపీ నుంచి కొట్టగుల్లి చిట్టినాయుడు పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు.





# దేశవాళీ క్రికెట్‌లో ప్రక్షాళన

## ఇక రెండు దశలుగా రంజీ ట్రోఫీ

## సీకే నాయుడు ట్రోఫీలో టాస్ పద్ధతి రద్దు

## ప్రతిపాదనలు చేసిన వర్కింగ్ గ్రూప్

**ఢిల్లీ:** ఈ ఏడాది నుండి దేశవాళీ క్రికెట్‌లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్టాత్మక రంజీ సీజన్‌ను ఇక ఉండి రెండు దశలుగా నిర్వహించనుంది. ఇందులో భాగంగా సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్, జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) అధిపతి వీవీఎస్ లక్ష్మణ్, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు జీఎం అభయ్ కురువిల్లా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ తమ ప్రతిపాదనలను బీసీసీఐకు సమర్పించింది.

ఈ మేరకు దేశవాళీ క్రికెట్ క్యాలెండర్‌ను పునర్వ్యవస్థీకరించడం కోసం ముసాయిదా ప్రతిపాదనలను బోర్డు అపెక్స్ కౌన్సిల్‌కు పంపించారు. ఈ వర్కింగ్ గ్రూప్ ప్రతిపాదించిన సిఫారసుల మేరకు 2024-25 సీజనుకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా విడుదలకానప్పటికీ రంజీ ట్రోఫీని ఒకే సారి కాకుండా రెండు దశల్లో జరపాలని క్రికెట్ నియంత్రణ బోర్డు ప్రతిపాదించింది. అక్టోబరు రెండో వారం నుండి ముందుగా ఐదు లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. అంతేకాకుండా మ్యాచ్‌ల మధ్య నాలుగు రోజుల పాటు విరామం ఉంటుంది. గత సీజనులో మ్యాచ్ మధ్య మూడు రోజుల విరామం మాత్రమే ఉండటంతో ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి లభించలేదు. ఈ పరిస్థితుల్లో మ్యాచ్‌ల మధ్య విరామం పెంచితే ప్లేయర్లు కోలుకోవడానికి, సీజన్ ఆసాంతం అత్యుత్తమ ప్రదర్శనను కొనసాగించడానికి ఆటగాళ్లకు ఇది ఉపయోగపడుతుందని భావిస్తోంది. దులీప్ ట్రోఫీతో సీజన్ మొదలవుతుందని తెలిపింది. ఆ తర్వాత ఇరానీ కప్ జరగనుంది. అనంతరం రంజీ ట్రోఫీలో భాగంగా ప్రతి జట్టు తమ తొలి ఐదు లీగ్ గేములను ఆడతాయి. అవి ముగిశాక సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే టోర్నీ ఉంటుంది. చివర్లో మళ్లీ రంజీ రెండో దశను నిర్వహించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో నవంబరు మధ్య నుండి జనవరి ఆరంభం వరకూ సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజరే ట్రోఫీ పరిమితి ఓవర్ల మ్యాచ్‌లు జరుగుతాయి. ఇవి ముగిసిన తదుపరి రంజీ ట్రోఫీ చివరి రెండు లీగ్ రౌండ్లతో పాటు, నాకౌట్ మ్యాచ్‌లు కూడా మార్చి తొలి వారం వరకూ జరుగుతాయి. ఉత్తర భారతదేశంలో శీతాకాలంలో ప్రతికూల వాతావరణం వల్ల ఇబ్బందులు ఎదురవుతుండటం ఈ మార్పులకు ప్రధాన కారణం. ఇది ఇలా ఉండగా, సీకే నాయుడు ట్రోఫీలో ప్రయోగాత్మకంగా టాస్ పద్ధతిని ఎత్తివేయనున్నారు. దీంతో పర్యాటక జట్టుకు తమ ఇష్ట ప్రకారం బ్యాటింగ్ లేదా బౌలింగ్ తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది విజయవంతం అయితే రంజీల్లోనూ ఈ విధానాన్ని అమలు చేస్తారు. ఈ సందర్భంగా బోర్డు కార్యదర్శి జై షా ఒక ప్రకటనలో ఈ ప్రతిపాదనలకు భారత్ క్రికెట్ బోర్డు అపెక్స్ కౌన్సిల్ ఆమోద ముద్ర వేయాల్సి ఉందన్నారు. సీకే నాయుడు ట్రోఫీలో టాస్‌ను ఉపయోగించకుండా పర్యాటక జట్టు అభీష్టం మేరకు మ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు ప్రతిపాదించడం జరిగిందని వెల్లడించారు.



ఆట

# ఒలింపిక్స్ క్వాలిఫయర్స్‌లో సత్తా చాటిన భారత్

**ఢిల్లీ:** వరల్డ్ ఒలింపిక్స్ గేమ్స్ క్వాలిఫయర్స్ టోర్నమెంట్‌లో భారత్ తన సత్తా చాటింది. టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా భారత్ యువ మహిళా రెజ్లర్ నిషా దహియా 68 కిలోల విభాగంలో తన ప్రతిభను చాటింది. ఈ విభాగంలో ఫైనల్స్‌కు దూసుకెళ్లి భారత్‌కు పారిస్ ఒలింపిక్స్‌లో బెర్త్ అందించింది. సెమీ ఫైనల్లో నిషా 8-4తో రొమేనియాకు చెందిన అలెగ్జాండ్రా ఏంజెల్‌ను చిత్తు చేసింది. అంతకు ముందు క్వార్టర్స్‌లో నిషా 7-4తో చెక్‌కు చెందిన అడెలా హాన్‌జికోవాపై గెలిచింది. మహిళల రెజ్లింగ్‌లో భారత్‌కు ఇది ఐదో ఒలింపిక్ కోటా కావడం విశేషం. ఇప్పటికే 50 కిలోల విభాగంలో వినేశ్ ఫోగట్, 53 కిలోల విభాగంలో అంతిమ్ పంగల్, 57 కిలోల విభాగంలో అన్షు మాలిక్, 76 కిలోల విభాగంలో రితికా హుడా పారిస్ విశ్వ క్రీడలకు బెర్త్ సాధించారు. మరోపక్క వరల్డ్ క్వాలిఫయింగ్ టోర్నీకి భారత్ తరపున తొలి పురుష రెజ్లర్‌కు అవకాశం దక్కింది. వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో భాగంగా ఇస్తాంబుల్‌లో జరుగుతున్న ఫ్రీ స్టయిల్ విభాగంలో భారత్ యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ అదగొట్టాడు. ఈ టోర్నీలో అమన్ 57 కిలోల విభాగం సెమీస్‌లో 12-2 తేడాతో ఉత్తర కొరియాకు చెందిన చోంగ్‌సంగ్ హ్యాన్‌ను ఓడంచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. దీంతో ఒలింపిక్స్ రెజ్లింగ్ పురుషుల కేటగిరిలో భారత్‌కు తొలి బెర్తు ఖాయమైంది. 65 కిలోల విభాగంలో సుజీత్ కల్కల్ సెమీస్‌లో 16తో మంగోలియాకు చెందిన ఒచిర్ చేతిలో ఓడాడు. దీపక్ పునియా 86 కేజీల విభాగంలోను, సమిత్ మాలిక్ 125 కేజీల విభాగంలో తొలి రౌండ్‌లోనే ఓడిపోయి ఇంటిముఖం పట్టారు. ఇక జైదీప్ అహ్లావత్ 74 కిలోల విభాగంలో క్వార్టర్స్‌లో పరాభవం పాలయ్యాడు.

# రాజస్థాన్‌పై చెన్నై కింగ్స్ ఘన విజయం

## స్వల్ప లక్ష్యాన్ని 18.2 ఓవర్లలో ఛేదించిన కింగ్స్



**ఢిల్లీ:** ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే గెలవక తప్పని పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ పంజా విసిరింది. లో స్కోర్ మ్యాచ్‌లో టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తుగా ఓడించింది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 141 పరుగుల లక్ష్యాన్ని 5 వికెట్ల తేడాతో 18.2 ఓవర్లలో 145 పరుగులు చేసి విజయం సాధించింది. ఓవైపు వికెట్లు పడుతున్నా రుతురాజ్ గైక్వాడ్ 41 బంతుల్లో 42 పరుగులు, ఒక ఫోరు, 2 సిక్స్‌లతో నాటౌట్‌గా కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. కీలక ఆటగాళ్లు విఫలమైనా డారిల్ మిచెల్ 13 బంతుల్లో 22 పరుగులు, 4 ఫోర్లు, రచిన్ రవీంద్ర 18 బంతుల్లో 27 పరుగులు, ఒక ఫోర్లు, 2 సిక్స్‌ల మెరుపులతో చెన్నై 5 వికెట్ల తేడాతో గెలిచి 14 పాయింట్లు సాధించింది. ఇక శివం దూబే 11 బంతుల్లో 18 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, రవీంద్ర జడేజా 6 బంతుల్లో 5 పరుగులు, సమీర్ రిజ్వీ 8 బంతుల్లో 15 పరుగులు, 3 ఫోర్లు, మోయిన్ అలీ 13 బంతుల్లో 10 పరుగులతో తలా ఓ చేయి వేసి జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఇక బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న రాజస్థాన్ రాయల్స్‌ను ఓ అన్ క్యాప్‌డ్ ప్లేయర్ వణికించాడు. ఢిల్లీ పేసర్ సిమర్‌జిత్ సింగ్ తన సత్తా ఏంటో చూపెట్టాడు. యశస్వి, బట్లర్, శాంసన్ ఇలా ముగ్గురు టాపార్డర్ బ్యాటర్లను ఔట్ చేసి రాజస్థాన్ రాయల్స్‌ను చావు దెబ్బ కొట్టాడు దీంతో రాజస్థాన్ రాయల్స్ 141 పరుగుల తక్కువ స్కోరుకే పరిమితమైంది. రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లలో పరాగ్ 47 పరుగలతో నాటౌట్‌గా ఒక్కడే పర్వాలేదనిపించాడు. చెన్నై చెపాక్ వేదికగా ఆదివారం టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సంజు 19 బంతుల్లో 15 పరుగులతో స్కోరు బోర్డును నడిపించాడు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ 21 బంతుల్లో 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టగా, జోస్ బట్లర్ 25 బంతుల్లో 21 పరుగులు, రెండు ఫోర్లతో ఇన్నింగ్స్‌ను నెమ్మదిగా ఆరంభించారు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లు కట్టుదిట్టగా బౌలింగ్ చేయడంతో వేగంగా పరుగులు రాబట్టలేకపోయారు. పవర్ ప్లేలో రాజస్థాన్ రాయల్స్ 42 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం బాల్ చేతికందుకున్న సిమర్‌జిత్ వరుస ఓవర్లలో యశస్వి జైస్వాల్, జోస్ బట్లర్‌ను పెవిలియన్ చేర్చాడు. దీంతో 100 లోపే మూడు వికెట్లు కోల్పోయింది. అనంతరం క్రీజులోకి వచ్చిన రియన్ పరాగ్ 35 బంతుల్లోన 47 పరుగులు, ఒక ఫోరు, 3 సిక్స్‌లతో నాటౌట్‌గా ఉండగా, ధ్రువ్ జురెల్ 18 బంతుల్లో 28 పరుగులు, ఒక ఫోరు, రెండు సిక్స్‌లతో అద్భుతంగా పోరాడారు. దాంతో నిర్ణీ ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 141 పరుగులు కొట్టిన సంజూ సేన చెన్నై సూపర్ కింగ్స్‌కు ఒక మోస్తరు లక్ష్యాన్ని నిర్దేశించింది.

## మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసు:

# బ్రిజ్‌భూషణ్‌కు ఎదురుదెబ్బ!




**ఢిల్లీ:** మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసులో భారత్ రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్‌కు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. అతడిపై మహిళా రెజ్లర్ల లైకింగ్ వేధింపులకు సంబంధించి నేరాభియోగాలు నమోదు చేయాలని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు పోలీసులను ఆదేశించింది. అందుకు తగినన్ని సాక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. సెక్షన్ 354 (మహిళల నిరాడంబరతకు భంగం కలిగించడం), సెక్షన్ 354 ఎ (లైంగిక వేధింపులు), సెక్షన్ 506 (నేరపూరిత బెదిరింపు) కింద అభియోగాలను నమోదు చేయాలని కోర్టు సూచించింది. అలాగే భారత్ రెజ్లింగ్ సమాఖ్య మాజీ సహాయ కార్యదర్శి వినోద్ టోమర్‌పైనా అభియోగాలు నమోదు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది. కాగా రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాల నేపథ్యంలో మాజీ ఎంపి కూడా అయిన బ్రిజ్ భూషణ్‌పై త్వరలో విచారణ ప్రారంభం కానుంది. బ్రిజ్ భూషణ్ వేధింపులకు వ్యతిరేకంగా స్టార్ రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, బజ్‌రంగ్ పూనియాతో సహా పలువురు ఏడాది పాటు ఢిల్లీలో ఆందోళనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలపై సాక్షి మాలిక్, బజ్‌రంగ్ స్పందిస్తూ ఇది మహిళా రెజ్లర్ల విజయమన్నారు. ఈ దేశ కుమార్తెలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కోర్టు నిర్ణయం వారికి ఊరట నిస్తుందని అభివర్ణించారు. మహిళా రెజ్లర్లను ట్రోల్ చేసినందుకు సిద్ధపడాలని, సత్యమేవ జయతే అని వ్యాఖ్యానించారు.

# ఆర్థిక లోపాలకూ ట్రీట్‌మెంట్ ఉంది..

## ఒకేసారి మీ క్రెడిట్ స్కోర్ పెరిగే ఏకైక మార్గం..

**న్యూఢిల్లీ, మే 12:** వ్యాపారంలో రాణించడానికి స్థిరాస్తిని కొనుగోలు చేయడానికి మనం సాధారణంగా రుణాలపై ఆధారపడతాం. ఆ రుణాలను పెట్టుబడిగా మార్చి జీవితంలో ముందుకు సాగుతాం. ముఖ్యంగా వివిధ బ్యాంకులను సంప్రదించి, వాటి వడ్డీరేట్లను పరిశీలించి రుణాలు తీసుకుంటాం. మీ దగ్గర ఉన్న అన్ని పత్రాలతో పాటు సిబిల్ స్కోర్ కూడా ఉండాలి. ఇది మీ ఆర్థిక క్రమశిక్షణను సూచిస్తుంది. మీరు రుణాన్ని తిరిగి సక్రమంగా చెల్లించగలిగే స్థాయిని తెలియ చేస్తుంది. గతంలో తీసుకున్న రుణాలను, ఇతర ఆర్థిక సంబంధ వ్యవహారాలను చక్కగా చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ బాగుంటుంది. లేకపోతే తక్కువగా ఉంటుంది.




స్కోర్ తక్కువగా ఉంటే మీకు రుణాలు మంజూరు కావు. కాబట్టి దానిని పెంచుకునేందుకు ప్రయత్నించాలి. కొందరికి ఆర్థిక చెల్లింపుల విషయాలపై సరైన అవగాహన ఉండదు. సిబిల్ స్కోర్‌ను పెంచుకోవడానికి చాలా ఇబ్బందిపడతారు. అలాంటి వారికి క్రెడిట్ కౌన్సిలింగ్ చాలా ఉపయోగంగా ఉంటుంది. క్రెడిట్ కౌన్సెలింగ్ అనేక సెషన్ల లో ఉంటుంది. దీని ద్వారా మీరు ఆర్థిక నిర్వహణ, బడ్జెట్‌ను రూపొందించడం, రుణాన్ని తిరిగి చెల్లించడం తదితర వాటికి సంబంధించి సలహాలు పొందుతారు. వాటిని ఆచరణలో పెడితే ఆర్థిక క్రమశిక్షణ ఏర్పడి, మీ క్రెడిట్ స్కోర్ కూడా పెరిగే అవకాశం ఉంటుంది. ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచుకోవడానికి ఆసక్తి ఉన్న రుణగ్రహీతలకు క్రెడిట్ కౌన్సెలింగ్ చాలా ఉపయోగపడుతుంది. అందుకు ఉత్తమమైన క్రెడిట్ కౌన్సెలింగ్ ఏజెన్సీని ఎంచుకోవడంతోపాటు వారు ఇచ్చేసలహాలు, సూచనలు జాగ్రత్తగా పాటిం చడం చాలా ముఖ్యం. క్రెడిట్ కౌన్సెలింగ్ ఏజెన్సీ మిమ్మల్ని డెట్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లో నమోదు కావాలని కోరే అవకాశం ఉంటుంది. దాని ప్రకారం మీరు క్రెడిట్ కౌన్సెలింగ్ ఏజెన్సీకి నెలవారీ చెల్లింపులు చేస్తారు. అంగీకరించిన ప్లాన్ ప్రకారం ఏజెన్సీ మీ రుణదాతలకు నిధులను పంపిణీ చేస్తుంది. డీఎంపిలో నమోదవ్వడం వల్ల మీ క్రెడిట్ స్కోర్‌పై కొద్దిగా ప్రతికూల ప్రభావం చూపవచ్చు. కానీ డీఎంపి ద్వారా స్థిరమైన చెల్లింపులు జరిగి తే మీ క్రెడిట్ స్కోర్ క్రమంగా మెరుగుపడుతుంది. క్రెడిట్ కౌన్సెలింగ్ వివిధ సెషన్ల లో ఉంటుంది. మీకు ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ రూపొందించడం,రుణాన్ని తిరిగి చెల్లించడం తదితర వాటిపై సూచనలు అందిస్తారు. మీరు బడ్జెట్ ఎలా ప్లాన్ చేసుకోవాలో, సకాలంలో చెల్లింపులను ఎలా చేయాలో నేర్చుకుంటే, అది మీ క్రెడిట్‌యోగ్యతను మంచిగా ప్రభావితం చేస్తుంది. మీరు క్రెడిట్ కౌన్సెలింగ్‌కు వెళ్లినప్పుడు ఏజెన్సీ మీ క్రెడిట్ నివేదికను సమీక్షించవచ్చు. దీనినే సాఫ్ట్ ఎంక్వైరీ అని కూడా పిలుస్తారు. సాధారణంగా మీ క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేయదు. అయితే మీరు రుణ నిర్వహణ ప్రణాళిక, క్రెడిట్ కౌన్సెలర్ సిఫార్సు చేసిన ఇతర ఆర్థిక ఉత్పత్తుల కోసం దరఖాస్తు చేస్తే కొంచెం హార్డ్ ఎంక్వైరీలకు దారి తీయవచ్చు. అప్పుడు మీ క్రెడిట్ స్కోర్‌పై స్వల్ప, తాత్కాలిక ప్రభావం పడుతుంది. మీ క్రెడిట్ రిపోర్ట్‌లో ఆలస్యమైనచెల్లింపులు, సేకరణఖాతాల వంటి ప్రతికూల అంశాలను పరిష్కరించడంలో కౌన్సెలింగ్ మీకు సహాయపడుతుంది. ప్రతికూల సమాచారాన్ని తీసివేయడానికి, రుణదాతలతో వివాదాస్పద లోపాలు,చర్చలు చేయడానికి దారి చూపుతుంది.

# ఇన్విట్ లాట్ సైజ్‌ను తగ్గించేందుకు సిద్ధమైన సెబి!

**ముంబై, మే 12:** రిట్, ఇన్విట్ వంటి ఎంపికలలో పెట్టుబడి అవకాశాల కోసం చూస్తున్న పెట్టుబడిదారులు త్వరలో కొన్ని శుభవార్తలను అందుకోవచ్చు. ఈ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లలో పెట్టుబడిని సులభతరం చేయడానికి, లిక్విడిటీని ప్రోత్సహించడానికి నిబంధనలలో కొన్ని మార్పులు తీసుకురావడానికి సెబి సిద్ధమైంది. సెబి ముఖ్యమైన ప్రతిపాదన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ అంటే ఇన్విట్. ప్రైవేట్‌గా ఉంచిన ఇన్విట్ లాట్ పరిమాణాన్ని రూ.25 లక్షలకు తగ్గించాలని రెగ్యులేటర్ ప్రతిపాదించింది. ప్రస్తుతం అటువంటి ఇన్విట్ మెరుగైన రిస్క్ మేనేజ్‌మెంట్‌లో సహాయపడే అవకాశం ఉంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ అంటే ఇన్విట్, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ అంటే రిట్ స్టాక్స్ లాంటివి. వారి ఇష్యూని తీసుకురావడం ద్వారా పబ్లిక్ ఇన్వెస్టర్ల నుంచి డబ్బుసేకరిస్తారు. వారి యూనిట్లు స్టాక్స్ లాగా వర్తకం అవుతాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంబంధిత ప్రాజెక్ట్‌లలో పెట్టుబడి పెట్టే ట్రస్టులను ఇన్విట్‌లు అంటారు. అయితే రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టే ట్రస్టులను రిట్స్ అంటారు. ఈ ఎంపికలలో పెట్టుబడిని సులభతరం చేయడానికి అనేక మార్పులను ప్రతిపాదిస్తూ సెబి ఒక కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేసింది. దీనిపై ప్రజలు మే 30, 2024 వరకు ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలను తెలియ చేయవచ్చు. పరిమాణాన్ని తగ్గించడం ద్వారా కనీస అవసరమైన పెట్టుబడి పరిమాణం రూ.కోటిగా ఉంది. లాట్ పరిమాణం తగ్గినట్లయితే ప్రైవేట్ ఇన్విట్‌లో పెట్టుబడిదారుల పరిధి పెరుగుతుంది. ఇది చివరికి లిక్విడిటీనిపెంచడంలో సహాయ కరంగా ఉంటుంది. లాట్ పరిమాణాన్ని తగ్గించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని సెబి అభిప్రాయపడింది. దీంతో ఎక్కువ మంది పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడానికి అవకాశం పొందుతారు. ఇది పెట్టుబడిదారులకు మొత్తం తగ్గుతుంది. ఇది కొత్త పెట్టుబడిదారులకు అవకాశాలను మెరుగు పరుస్తుందని సెబి అభిప్రాయపడింది.



## వాణిజ్యం

# 50% రిటైల్ సంస్థలు ఫ్రెషర్స్‌పై ఫోకస్

**ముంబై, మే 12:** దేశంలో 50శాతానికి పైగా రిటైల్ సంస్థలు ఈ యేడాది గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఫ్రెషర్లను నియమించుకోవడానికి ఆసక్తి కలిగి ఉన్నాయని ఒక నివేదిక వెల్లడించింది. అలాగే ప్రతి ఐదుగురిలో ఇద్దరు అనుభవజ్ఞులైన నిపుణులను రిక్రూట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాయని పేర్కొంది. 2023లో రిటైల్ పరిశ్రమ కొత్త ఉద్యోగ దరఖాస్తులో 8శాతం గణనీయమైన పెరుగుదలను చవిచూసింది. డిమాండ్ దాదాపు 18శాతం పెరిగింది. ఈ రంగంలో ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉండడం వల్ల దరఖాస్తులు క్రమంగా పెరుగుతున్నాయని నివేదిక తెలిపింది. ముఖ్యంగా 86.86 శాతం మంది దరఖాస్తుదారులు 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. రిటైల్‌లో కెరీర్‌ల పట్ల యువతలో బలమైన ఆసక్తి ఉందని ఈ లెక్కలను చూస్తే అర్థం అవుతుందని నివేదిక పేర్కొంది. దేశంలోని టైర్-1నగరాలు ఉద్యోగార్థులకు కేంద్రాలుగా ఉద్భవించాయి. మొత్తందరఖాస్తుదారుల్లో ఈ నగరాల వాటా 58.49శాతంగా ఉంది. తర్వాత టైర్-2, టైర్-3 పట్టణాలున్నాయి. రిటైల్‌లో ఎక్కువ ఉద్యోగాలు ఫ్రంట్‌లైన్ సేల్స్ లేదా కస్టమర్ సపోర్ట్ విభాగాల్లో ఉన్నాయి. ఈ ఉద్యోగాల్లో చేరడం ద్వారా తర్వాత సాధారణ వ్యాపార కార్యకలాపాల పర్యవేక్షణ వంటి పెద్ద స్థాయి వైపు వెళ్లడానికి అవకాశం ఉంటుందని కూడా ఆ నివేదిక అభిప్రాయపడింది. రిటైల్, ఇ-కామర్స్ రంగాలలో వృద్ధి, సామర్థ్యాన్ని పెంచడంలో టెక్ అడాప్షన్ కీలకమైన అంశంగా ఉద్భవించింది. అధికవృద్ధితో ఉన్న వ్యాపారాలు అధిక స్థాయి సాంకేతికత



ను స్వీకరిస్తున్నాయని, ఖర్చులను తగ్గించడంలో, జాబితాను నిర్వహించడంలో, వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడంలో కొత్త సాంకేతికతను రిటైల్ సంస్థలు అందిపుచ్చుకున్నాయని నివేదిక పేర్కొంది.

# దేశీయ బొమ్మల ఎగుమతుల్లో మందగమనం

**న్యూఢిల్లీ, మే 12:** దేశీయ బొమ్మల పరిశ్రమ ఒకప్పుడు చైనా బొమ్మలతో నిండిపోయేవి. అయితే స్థానిక బొమ్మల తయారీ ప్రోత్సాహానికి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో పరిశ్రమ క్రమంగా వృద్ధి చెందుతోంది. అయితే తాజా నివేదిక ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత బొమ్మల ఎగుమతులు స్వల్పంగా తగ్గాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో 153.89 మిలియన్ డాలర్లనుంచి 2023-24లో 152.34 మిలియన్ డాలర్లకు స్వల్పంగా తగ్గాయి. పరిశ్రమలో తప్పనిసరి నాణ్యతా నియంత్రణ ఉత్తర్వులు అమల్లోకి వచ్చినప్పటికీ భారత బొమ్మల పరిశ్రమ పెద్దగా ప్రయోజనం పొందలేదని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) అభిప్రాయపడింది. ప్రధానంగా స్థానిక పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు, భద్రతను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ దేశీయ ఎగుమతులు భారీ స్థాయిలో పెంచలేకపోయాయని పేర్కొంది. ఇదే సమయంలో దిగుమతులు 2022-23లో 62.37 మిలియన్ డాలర్ల నుంచి 2023-24లో 64.92 మిలియన్ డాలర్లకు పెరిగాయి. భారత్ చైనా నుంచి వచ్చే నాసిరకం దిగుమతులను నియంత్రించగలిగినప్పటికీ దేశం నుంచి ఎక్కువ ఎగుమతులను సాధించలేకపోయిందని వ్యవస్థాపకుడు తెలిపారు. ముఖ్యంగా చైనా నుంచి వచ్చే నాసిరకం బొమ్మల దిగుమతులను అరికట్టేందుకు, దేశీయ పరిశ్రమ బలోపేతానికి ప్రభుత్వం 2020లో కీలక చర్యలు తీసుకుంది. అయితే పరిశ్రమ అభివృద్ధికి మరింత సమగ్రమైన విధానం అమలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు.



# ఐటి పోర్టల్‌లో కొత్త ఇ-ప్రొసీడింగ్స్..

**న్యూఢిల్లీ, మే 12:** ఆదాయ పన్నువిభాగం నుంచి పన్ను చెల్లింపుదారులకు అప్పుడప్పుడు నోటీసులు అందుతుంటాయి. ఐటి పత్రాల్లో సమస్య ఉందనో, బకాయిలు చెల్లించాలనో నోటీసులు అందుతుంటాయి. కొన్నిసార్లు ఇలాంటి నోటీసులకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. కొన్నిసార్లు ఐటి శాఖ నుంచి సమాచారం కూడా అందుతుంటుంది. తాజాగా ఈ నోటీసులకు సంబంధించి ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో ఆదాయపు పన్ను శాఖ కొత్త సదుపాయం తీసుకొచ్చింది. ఆ శాఖ పంపే నోటీసులు, లెటర్లు, ఇంటిమేషన్లు అన్నింటినీ ఒకేచోట చూసుకునేలా, ఇ-ప్రొసీడింగ్స్ అనే ట్యాబ్‌ను తీసుకొచ్చింది. ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో రిజిస్టరయిన యూజర్లు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఆదాయపు పన్ను శాఖ అధికారులు కానీ, అసెసింగ్ ఆఫీసర్లు గానీ పంపించిన నోటీసులు, సమాచారం ఇందులో కనిపిస్తుంది. సాధారణంగా ఐటి రిటర్నుల్లో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు గుర్తిస్తే సెక్షన్ 139 (9) సెక్షన్ కింద నోటీసు జారీ చేస్తారు. క్రితం యేడాది పన్ను చెల్లింపు డిమాండ్‌లు ఏమైనా బకాయి ఉంటే సెక్షన్ 245 కింద నోటీసులు ఇస్తారు. వీటితో పాటు సెక్షన్ 143(1), సెక్షన్ 154 కింద ఏవైనా నోటీసులు అందినా ఇ-ప్రొసీడింగ్స్ ట్యాబ్‌లో కనిపిస్తాయి. ఈ నోటీసులను చూడాలంటే తొలుత ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో లాగిన్ అవ్వాలి. డ్యాష్‌బోర్డులో పెండింగ్ సెక్షన్‌లోకి వెళ్లి అందులో ఇ-ప్రొసీడింగ్స్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి. ఒకవేళ ఎలాంటి ఇ-ప్రొసీడింగ్స్ లేకపోతే పేజీ ఖాళీగా కనిపిస్తుంది. ఒకవేళ ఏమైనా ఉంటే పెండింగ్ ఉంటే లిస్ట్‌లో కనిపిస్తుంది. అందులో మీరు దేనికి రెస్పాండ్ కావాలో దాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.



# 1.2 ఎకరాలు కొనుగోలు చేసిన దమానీ!

**ముంబై, మే 12:** దేశంలోని ప్రముఖ రిటైల్ చైన్ స్టోర్లను దమానీ కంపెనీ అవెన్యూ సూపర్ మార్ట్స్ లిమిటెడ్ డీమార్ట్ పేరుతో నిర్వహిస్తున్న విషయం విదితమే. అయితే ఈ కంపెనీ తాజాగా దేశ ఆర్థిక రాజధాని ముంబై యూనిట్‌ను కొనుగోలు చేసింది. సుమారు 1.2ఎకరాల విస్తీర్ణంలోని ఈప్లాట్ ముంబైలోని చండీవాలిలోఉంది. ఇండస్ట్రియల్‌ఏరియా కింద వచ్చే దీనికి దమానీ ఏకంగా రూ.117కోట్లు వెచ్చించి కొనుగోలు చేశారు. రానున్న కాలంలో ఇక్కడ రిటైల్ షాపింగ్ సెంటర్ లేదా కమర్షియల్ బిల్డింగ్ నిర్మించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రియల్ ఎస్టేట్ డేటా విశ్లేషణ ప్లాట్‌ఫామ్ నివేదికప్రకారం అవెన్యూసూపర్ మార్ట్స్ లిమిటెడ్ కంపెనీ దీనికోసం మే 6న ఒప్పందంపై సంతకం చేసిందని వెల్లడైంది. ఈ డీల్ కోసం దమానీ స్టాంప్‌డ్యూటీ రూపంలో రూ.7.03 కోట్లు చెల్లించారు. అయితే దీనిపై ఇప్పటి వరటు అటు కంపెనీ నుంచి కాగా ఇటు బిలియనీర్ వ్యాపారవేత్త, ఇన్వెస్టర్ రాధాకిషన్ దమానీ నుంచి కానీ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.